10 . 10. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 132 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ రాజకీయ డ్రామా

- హైకోర్టు స్టే తో సర్కారు కుటిల నీతి బయటపడింది
- 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదు
- న్యాయబద్ధమైన వాటా కోసం బిజెపి పోరాటం
- బిజెపి శాసనసభ పక్ష ఉపనేత పాయల్ శంకర్

## స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ



అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ వెళుతున్నాం

నామినేషన్లకు పూర్తి సమయం కేటాయించాలి

న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీభవన్‌లో కమిటీ

పిసిసి చీఫ్ తదితరులతో సిఎం రేవంత్

**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):** స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీ నేతలతో నిర్వహించిన భేటీలో ఆయన మాట్లాడారు. ఇన్‌ఛార్జి మంత్రులు.. ముఖ్య నేతలతో చర్చించి అభ్యర్థులను ఖరారు చేయాలి. నామినేషన్ల ప్రక్రియకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించాలి. నామినేషన్ల దరఖాస్తు నమూనా పత్రం క్షేత్రస్థాయికి పంపాలి. రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఖరారు

## అమెరికా, భారత్ మధ్య సంబంధాలను మరింత పెంపొందించేలా ఉండాలి

- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ అక్టోబర్ 09 వెలుతురు:** అమెరికా నిర్ణయాలు, అనుసరించే విధానాలన్నీ సానుకూల దృక్పథంతో.. అమెరికా, భారత్ మధ్య సంబంధాలను మరింత పెంపొందించేలా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఇటీవల అమెరికా పెంచిన సుంకాలు, హెచ్ 1 బీ వీసాలపై విధించిన కఠిన నిబంధనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థను ప్రభావం





చేయటంతో పాటు అస్థిరతకు, అపార్థానికి దారి తీస్తాయన్నారు. రెండు దేశాల మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే విధానాలు అనుసరిస్తే ప్రపంచానికి ఆదర్శవంతంగా ఉంటుందన్నారు. తెలంగాణకు వచ్చిన అమెరికా ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తన అభిప్రాయాలను పంచుకున్నారు. అమెరికా నుంచి వచ్చిన ప్రతినిధులు గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమావేశమయ్యారు. ఐటీ పరిశ్రమల

## 42శాతం రిజర్వేషన్ల కోసం గట్టిగా యత్నించాం

- హైకోర్టు తీర్పు పరిశీలించాక తదుపరి కార్యాచరణ
- బిఆర్ఎస్, బిజెపిలవి రాజకీయ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):**



బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న వేళ, హైకోర్టు స్టేపై డిప్యూటీ సీఎం భట్టి

## బిఆర్ఎస్, బిజెపిల ద్రోహం

- చట్టం చేకుండా అడ్డుకున్న రెండు పార్టీలు
- మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):**



రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9తో పాటు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌పై

## స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్



### బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే

### నోటిఫికేషన్ పైనా స్టే విధిస్తూ ఆదేశాలు

- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు
- నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఎజి




**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం

## రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం

దశలవారీగా పనులు వేగవంతం చేయాలన్న భట్టి

మొదటి దశలో రూ.10,986 కోట్లతో నిర్మాణం

ఫేజ్ ల వారిగా హ్యామ్ రోడ్లు నిర్మాణం

మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్ అక్టోబర్ 09 వెలుతురు:** హ్యామ్ విధానంలో చేపట్టబోయే రాష్ట్ర ఆర్ అండ్ బి రోడ్లకు మహర్ధశ పట్టనుంది. అందుకు సంబంధించి గురువారం డా. బి. ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో హ్యామ్ రోడ్ల నిర్మాణం పై ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో..డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో

## ఇజ్జత్ కా సవాల్



మీరుండే గ్రామాల్లో బీజేపీని గెలిపించుకుంటేనే పతారా ఉన్నట్లు

టిక్కెట్లు ప్రకటించేది రాష్ట్ర నాయకత్వమే

ఈ విషయంలో నేను ఫైనల్ కాదు

నాకు గ్రూపల్లేవ్... నాది బీజేపీ వర్గమే

పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్లే

బీజేపీని గెలిపిస్తేనే గ్రామాలకు నిధులు

ఎమ్మెల్యేకు ఫండ్స్ లేవు... పల్లెలకు రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా ఇయ్యడం లేదు

పంచాయతీలకు బీఆర్ఎస్ చేసిన మోసం అంతా ఇంతా కాదు

అట్లాంటప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు ఓటేసి ఏం లాభం?

ఇంటింటికీ వెళ్లి ఈ విషయాన్ని చెప్పండి

ప్రతి ఇంటికీ 3 సార్లు వెళ్లి ప్రచారం చేయండి

*బీజేపీ శ్రేణులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్*

## హైకోర్టులో స్టే రావడం బాధాకరం

ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం

ఉత్తర్వు కాపీలు అందాక తదుపరి కార్యాచరణ: పొన్నం



**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం బాధాకరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కాపీ అందిన తరువాత చట్టపరంగా, న్యాయపరంగా భవిష్యత్ కార్యాచరణ

## రాజకీయ ప్రయోజనాలకోసం పాకులాట

రేవంత్ సర్కార్ చేతకానితనం వెల్లడైంది

బిసి రిజర్వేషన్లపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,అక్టోబర్9( వెలుతురు):** కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా వాడుకుంటోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ లేదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై



## నోటికాడ ముద్ద లాగేసుకున్నారు

నోటిఫికేషన్ ఇచ్చాక స్టే ఎలా ఇస్తారు

సుప్రీం తీర్పును పట్టించుకోని హైకోర్టు

రిజర్వేషన్లపై సిఎం రేవంత్ స్పష్టం చేయాలి

లేకుంటే తెలంగాణ బంద్‌తో సత్తా చాటుతాం

బిజెపి ఎంపి, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య

**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):** తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించడంపై

## సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

- బస్‌ఛార్జీల పెంపుతో కుటుంబాలపై భారం
- మహిళలకు ఉచితబస్సు..మగాళ్లపై ఛార్జీల భారం
- బస్ భవన్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కెటిఆర్



**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):** రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ

## రసాయన ఎరువుల వినియోగం తగ్గించండి

సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి

క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి

రైతు సేవా కేంద్రాలను బలోపేతం చేయాలి

వ్యవసయారంగంపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**అమరావతి, అక్టోబర్9(వెలుతురు):** రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ సాగు వైపు రైతులను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణ



## ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తాం

- రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్
- సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై 14న సమావేశం
- వ్యర్థాలు కలిసే చోటు పరిశీలించి నిర్ణయం తీసుకుందాం
- సమస్యలు పరిష్కరించకుండా దాటవేసే మనిషిని కాదు
- అలాంటి పరిస్థితి వస్తే రాజకీయాలు మానేసి వెళతా
- ఉప్పాడ మత్స్యకారులకు పవన్ కళ్యాణ్ హామీ

**కాకినాడ,అక్టోబర్9( వెలుతురు):** ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాట ఇచ్చారు. ఇప్పటికే ఉప్పాడ- కొణపాక మధ్య తీర రక్షణ పనులు ప్రారంభించినట్లు చెప్పారు. రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉప్పాడలో నిర్వహించిన మత్స్యకారుల



## స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ

చేయాలి. వారికి బీ ఫారం ఇవ్వాలి.. నో డ్యూ పత్రాలు ఇప్పించాలి. న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీ భవన్‌లో సమన్వయ కమిటీ ఉండాలి. టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా చూడాలి. ఎంపీపీలు, జడ్పీ ఛైర్మన్ పదవుల ఎంపికను పీసీసీ నిర్ణయిస్తుంది. పీసీసీ నిర్ణయించే వరకు రాజకీయ ప్రకటనలు చేయవద్దు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసుపై పీసీసీ చీఫ్ పర్యవేక్షించాలి. ఉన్నత న్యాయస్థానం తీర్పు తర్వాత తదుపరి కార్యాచరణపై రాత్రి మరో భేటీ నిర్వహిస్తాం. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎన్నికల పక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలతో పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ పక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశర చేసిన పీసీసీ ఛీఫ్. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత నామినేషన్ల పక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఫైనల్ చేయాలని సూచించారు. పూర్తిస్థాయిలో సమయం కేటాయించి నామినేషన్ల పక్రియకు సమయం కేటాయించాలన్నారు. పీసీసీ లీగల్ టీమ్ నుంచి నామినేషన్ అప్లికేషన్‌కు సంబంధించి మోడల్ ఫార్మాట్ క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు. గాంధీ భవన్‌లో లీగల్ అంశాలను నివృత్తి చేసేందుకు కో- ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని నేతలకు తెలిపారు. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీపీలు, జెడ్పీ ఛైర్మన్ పదవుల ఎంపికపై పీసీసీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని.. అప్పటివరకు వాటిపై రాజకీయంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని సీఎం ఆదేశించారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగే వాదనలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసుపై పీసీసీ అధ్యక్షుడు పర్యవేక్షణ చేయాలని సీఎం తెలిపారు. కోర్ట్ తీర్పు తరవాత తదుపరి కార్యాచరణ కోసం రాత్రికి మరో సమావేశం ఉంటుందన్నారు. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

### బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ రాజకీయ డ్రామా

**ఆదిలాబాద్ వెలుతురు అక్టోబర్ 09:**

కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పట్ల చిత్తశుద్ధి లేదని, దీనికి కోర్టు తీర్పు నిదర్శనమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జీఓ 9 పై హైకోర్టు స్టే విధించడంపై స్పందించిన ఎమ్మెల్యే గురువారం మీడియాతో మాట్లాడారు.... 42% బీసీ రిజర్వేషన్లపై ఆనాడే తాను అసెంబ్లీలో చర్చించడం జరిగిందని, రిజర్వేషన్ అమలులో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే ప్రభుత్వానికి సూచించడం జరిగిందని గుర్తు చేశారు. బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తోందని అసెంబ్లీలో చెప్పానని అయిన పట్టించుకోకుండా ప్రభుత్వం ఈ విషయాని పెడచెవిన పెట్టిందని ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్ల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని, ఇలాంటి సమస్యలే మహారాష్ట్రలో, కర్ణాటకలో వచ్చిన ఉదాహరణలు సైతం తాను అసెంబ్లీ లో జరిగిందన్నారు. 42 శాతం పేరిట కాంగ్రెస్ బీసీ లను ఆశల పల్లకిలో ఊరేగించిందని, ఏమీ కాకముందే కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే, జీవో తీయడమే రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసేందుకే కుట్ర పన్నిందని పండిందన్నారు రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేసి, రాజకీయ లబ్ధి పొందాలని చూసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగాని తనాన్ని ఇతర పార్టీలపై బురదజల్లే ప్రయత్నం చేసి, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో 42% రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అప్పటి వరకు బీసీల పక్షాన తాముండి పోరాడుతామని వెల్లడించారు... కార్యక్రమంలో బిజెపి నాయకులు. లాలా మున్నా. సంతోష్. మయూర్ చంద్ర. దయాకర్. విజయ్ . దినేష్ మాటోలియా. భీమ్సేన్ రెడ్డి.రాందాస్. అశోక్ . సన్నీ. విశాల్. రమేష్ తదితరులు పాల్గొన్నారు

### 42శాతం రిజర్వేషన్ల కోసం గట్టిగా యత్నించాం

విక్రమార్క హైకోర్టు తీర్పుపై స్పందించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీ అందిన తర్వాత పూర్తి అవగాహన చేసుకుని తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. హైకోర్టు 2025 సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు జరపాలని స్పష్టంగా చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మేము గట్టి ప్రయత్నం చేశాం. కానీ, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ పరిమితిని 50 శాతం కట్‌ఆఫ్ చేసి చట్టం చేసింది. ఆ సమయంలో వారు ఓబీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి కసరత్తు చేయలేదని భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు మాపై నిందలు వేస్తున్నాయి. కానీ ప్రజలు అమాయకులు కాదు, బీసీ సంఘాల నాయకులు అంతకంటే అమాయకులు కాదు. ఎంపిరికల్ డాటా లేకుండా రిజర్వేషన్ ఇవ్వలేమని కోర్టు అప్పటికే చెప్పింది. అందుకే మేము శాస్త్రీయంగా సిపెక్ సర్వే నిర్వహించాం. దానిని బిల్లు రూపంలోకి తెచ్చాం. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తపడ్డాం అని స్పష్టం చేశారు. మేము అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును ఆపింది ఎవరు? బీజేపీ ప్రభుత్వం కదా? వాళ్లే బీసీలకు న్యాయం అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ 50 శాతం స్లాబ్ దాటకుండా చట్టం చేసిందంటే అదే నిరూపణ. బీసీల నోటికాడి ముద్దను రెండు పార్టీలు లాక్కున్నాయని భట్టి విమర్శించారు. గవర్నర్ బిల్లును మూడు నెలలు ఆపి ఉంచినా, నిర్ణయం తీసుకోకపోతే అది చట్టంగా మారినట్టే. అందుకే మేము జీఓ 9 జారీ చేశాం. సర్వేలో పాల్గొనని పార్టీలు ఇవాళ మాపై విమర్శలు చేస్తూ తగుదనమా అంటున్నాయి. మిమ్మల్ని ప్రజలు క్షమించరు. న్యాయస్థానాల్లో, రాజకీయంగా కూడా 42 శాతం రిజర్వేషన్ కోసం మా పోరాటం కొనసాగుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మేము బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నాలు చేసినప్పుడు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎక్కడ ఉండేవి? అప్పట్లో మాతో రాలేదు, ఇప్పుడు రండి అంటున్నారని అంటూ ఆయన ఎద్దేవా చేశారు.

## బిఆర్ఎస్, బిజెపిల ద్రోహం

హైకోర్టు స్టే విధించిచడంపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎవరు చేయలేని సాహసం చేసిందని వ్యవసాయ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బిసి బిల్లును అడ్డుకున్నదే బిజెపి అన్నారు. బిజెపిని నిలదీయమాల్సిన అసవరం ఉందన్నారు. ఇంటింటికి తిరిగి కులగణనం చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల రూపొందించామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ – బీజేపీ ఒక్కటై బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీలకు న్యాయం జరగాలనిఅభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటై బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ చిత్తశుద్ధితో చట్టం చేసిందన్నారు. అడ్డుకున్నదే బిజెపి అన్నారు.

### రాజకీయ ప్రయోజనాలకోసం పాకులాట

హైకోర్టు స్టే విధించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరమని పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ చేతకానితనం కారణంగానే.. ఈ తీర్పు వెలువడిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. అందుకే ముందగానే ప్లాన్ 'బీ'ని సిద్ధం చేసుకుని ఇవాళ హైకోర్టులో తూతూమంత్రంగా వాదనలు వినిపించిందని కిషన్ రెడ్డి విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే.. సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై 50? క్యాప్‌ను నిర్దేశిరచిందని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినా.. రాజ్యాంగపరమైన నిబంధనలపై కనీస అవగాహన లేకుండా రేవంత్ సర్కారు వ్యవహరించిందని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### హైకోర్టులో స్టే రావడం బాధాకరం

ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం తరుపున హైకోర్టులో బలమైన వాదనలు వినిపించడం జరిగిందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం కుల సర్వే నిర్వహించి, డెడికేటెడ్ కమిషన్ వేసి, సబ్ కమిటీ వేశామని గుర్తు చేశారు. అనంతరం కేబినెట్ ఆమోదించి.. శాసనసభలో చట్టం చేసి గవర్నర్‌కి బీసీ బిల్లును పంపడం జరిగిందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడం లేదని మంత్రి పొన్నం పేర్కొన్నారు. హైకోర్టు స్టే విధిస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ధీమా వ్యక్తం చేశారు. సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు హైకోర్టులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదో జవాబు చెప్పాలని పొన్నం నిలదీశారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయంతో ఎన్నికలకు వెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.

# అమెరికా, భారత్ మధ్య సంబంధాలను మరింత పెంపొందించేలా ఉండాలి

శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వీ, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, టీజీఐఐసీ ఎండీ, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ కె. శశాంక, ఇండస్ట్రీస్ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అమెరికాలోని హడ్సన్ ఇన్స్టిట్యూట్ కు చెందిన ప్రతినిధులు 16 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ రంగాలకు చెందిన మేధావులు, బిజినెస్ లీడర్లు ఈ బృందంలో ఉన్నారు. ఇండియా ఫౌండేషన్ సారథ్యంలో ఈ ప్రతినిధి బృందం భారత్లో పలు రాష్ట్రాల్లో పర్యటిస్తోంది. భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వ్యాపార వాణిజ్య వ్యవహారాలు, విధానాలపై ఈ బృందం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పర్యటించి అభిప్రాయాలు స్వీకరిస్తోంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. పాలకులు మారితే విధానాలు మార్చుకోవాల్సిన అవసరం లేదని, రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఉత్తమమైన విధానాలను ప్రభుత్వం ఇప్పటికీ కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఐటీ, ఫార్మా రంగాల పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్ ప్రపంచ నగరంగా అందరినీ ఆకర్షిస్తోందని, దేశ విదేశాల నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇక్కడికి వస్తున్నాయన్నారు. హైదరాబాద్ ఇప్పుడు న్యూయార్క్, టోక్యో మరియు దక్షిణ కొరియాతో పోటీ పడుతోందని, మన మౌలిక సదుపాయాలు మరియు తయారీ సామర్థ్యాలను మెరుగుపరచడంలో ప్రపంచ ప్రమాణాలకు సవాలుగా ఉందని ఆయన అన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో తెలంగాణ అనూహ్య పురోగతి సాధించిందని, 2034 నాటికి ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి సాధించాలనేది ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ లో గేమ్-ఛేంజర్ ప్రాజెక్టులు చేపడుతున్నామని ముఖ్యమంత్రి వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీతో పాటు రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్, మాన్యుఫాక్చర్ జోన్లు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. డ్రై పోర్ట్ ఏర్పాటు చేసి పొరుగున ఉన్న ఏపీలో మచిలీపట్నం పోర్ట్ వరకు 12 లేన్ గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్ కనెక్టివిటీ ఉండేలా రవాణా సదుపాయాలు విస్తరిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ నుంచి అటు చెన్నై వరకు, ఇటు హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలున్నాయని అన్నారు. హైదరాబాద్ లో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు అభివృద్ధి చేస్తామని, సిటీలో ఇప్పుడున్న మెట్రో రైలును అన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నట్లు చెప్పారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి కొత్త మార్గాలను తెరుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. 30 వేల ఎకరాల్లో హైదరాబాద్ లో అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో అమెరికా పరిశ్రమల భాగస్వామ్యాన్ని, మద్దతును ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఇప్పటికే ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 50 కంపెనీలు హైదరాబాద్లో ఉన్నాయని, మొత్తం 500 కంపెనీలు పెట్టుబడులకు ముందుకు రావాలని, ఫ్యూచర్ సిటీలో పాలుపంచుకోవాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. 'చైనా౦1' వ్యూహానికి తెలంగాణ అత్యుత్తమ ఎంపికగా నిలుస్తుందని, అటువంటి భవిష్యత్తు ప్రణాళికలను తమ ప్రభుత్వం అనుసరిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో ఏఐ సిటీతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసే ఆలోచనలున్నాయని మంత్రి శ్రీధర్బాబు వివరించారు. ఏఐ రంగంలో రాష్ట్రాన్ని దేశానికే స్కిల్ క్యాపిటల్గా తీర్చిదిద్దాలనే ప్రణాళికతో ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఇప్పటికే పేరొందిన కంపెనీలు హైదరాబాద్లో గ్లోబల్ కెపాసిటీ సెంటర్స్ ఏర్పాటు చేశాయని, వీటిని గ్లోబల్ వాల్యూ సెంటర్లుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. హైదరాబాద్ నుండి వచ్చే కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ వ్యాక్సిన్‌లలో ప్రధాన వాటాను సరఫరా చేశాయని, స్వదేశీ కంపెనీలను మరింతగా పెంపొందించడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని నొక్కి చెప్పారు. హడ్సన్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధి, వాల్ స్ట్రీట్ జర్నల్ కాలమిస్ట్ ప్రొఫెసర్ వాల్టర్ రస్సెల్ మీడ్, రేషనల్‌వేవ్ క్యాపిటల్ పార్టనర్స్ సీఈవో మార్క్ రోసెన్‌బ్లాట్, క్రౌ హోల్డింగ్స్ ఛైర్మన్ హర్లాన్ క్రో, ఈగిల్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థాపకుడు రావెనెల్ కర్రీ, బిల్లింగ్స్లీ కంపెనీ భాగస్వామి హెన్రీ బిల్లింగ్స్లీతో పాటు మొత్తం 16 మంది అమెరికా ప్రతినిధి బృందంలో ఉన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం

కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,ఫైనాన్స్ సెక్రటరీ హరిత,ఆర్ అండ్ అధికారులు జయ భారతి,బి.వి రావు,పలువురు ఆర్ అండ్ బి ఇంజనీర్లు,తదితరులు పాల్గొన్నారు. హ్యామ్ రోడ్ల ప్రపోజల్స్ కు సంబంధించిన వివరాలను స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...

హ్యామ్ ద్వారా వచ్చే 3సంవత్సరాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ అండ్ బి రోడ్లు అద్దంలా చేయనున్నామని తెలిపారు. దేశానికే రోల్ మోడల్ గా నిలపాలనే లక్ష్యంతో ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నామని అన్నారు. యాక్సిడెంట్స్ ఫ్రీ రోడ్ల నిర్మాణంపై ప్రధాన దృష్టి సారించామని చెప్పారు. ఫేజ్ ల వారిగా హ్యామ్ రోడ్లు చేపట్టనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మొదటి ఫేజ్ లో సింహ భాగం హ్యామ్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అందులో సింగిల్ లేన్,డబుల్ లేన్, 4లేన్ల వారిగా రోడ్ల బలోపేతం చేయనున్నామని,దీంతో పాటు రోడ్ల వైడెనింగ్ చేయనున్నట్లు తెలిపారు. మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు డబుల్ లేన్,జిల్లా కేంద్రాల నుండి రాష్ట్ర రాజధానికి 4లేన్ రోడ్ల నిర్మాణం చేయాలని ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. ఇందులో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సమ ప్రాధాన్యత నిస్తున్నామన్న మంత్రి,ఒక అసెంబ్లీ నియోజక వర్గం నుండి ఇంకో అసెంబ్లీ నియోజకవర్గానికి కనెక్టివిటీ కారిడార్లు గా హ్యామ్ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి ఫేజ్ కు ఒకటి,రెండు నెలల్లో టెండర్లు పిలవనున్నట్లు మంత్రి వెల్లడించారు.

ట్రాఫిక్ సర్వే ను దృష్టిలో పెట్టుకొని హ్యామ్ రోడ్లు - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రాష్ట్రంలో దశలవారీగా హ్యామ్ రోడ్ల నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హ్యామ్ రోడ్ల నిర్మాణ క్రమంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని, రోడ్ల నిర్మాణ క్రమంలో ట్రాఫిక్ సర్వేను గమనంలో పెట్టుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి కి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆర్ అండ్ బి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్లు భవనాలు శాఖపై మంత్రి కోమటి రెడ్డి సమీక్ష:

అంతకు ముందు మంత్రి తన ఛాంబర్ లో ఆర్ అండ్ బి ఉన్నతాధికారులతో శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫ్లడ్ డ్యామేజీ రోడ్ల వివరాలపై ఆరా తీశారు. పూర్తి వివరాలు త్వరలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మంచి రోడ్లు రాష్ట్ర అభివృద్ధికి సోపానాలు అని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,ఆర్ అండ్ బి ఈఎన్సి లు మోహన్ నాయక్,జయ భారతి,సి.ఈ లు బి.వి రావు,కిషన్ రావు పలువురు ఎస్.ఈ లు,ఈ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## నోటికాడ ముద్ద లాగేసుకున్నారు

బిజెపి రాజ్యసభ సభ్యుడు,.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మండిపడ్డారు. ఈ సందర్భంగా హైకోర్టు వద్ద ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు..బీసీల నోటికాడ ముద్దను ఆపారని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తొందరపాటు చర్యలతో అన్యాయం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ స్పందన చూశాక బంద్‌కు పిలుపునిస్తామని పేర్కొన్నారు. కొంతమంది బీసీలకు పదవులు వస్తుంటే ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. త్వరలో బీసీల సత్తా ఏంటో చూపిస్తామని ఆర్.కృష్ణయ్య ధీమా వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రంలోగా స్పందించకపోతే తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల పక్రియను రెండు వారాల పాటు ఆపడమనేది దురదృష్టకరం. ఎందుకంటే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎన్నికలను ఆపొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు ఎన్నికలను వాయిదా వేయడం తాము తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తుంది. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. నోటికాడి అన్నం ముద్దను లాక్కున్నారు. నిన్నటి నుంచి విచారణ జరిపిన కోర్టు.. మరో రెండు రోజులు సమయం తీసుకుని ఇంకా విస్తృతంగా విచారణ చేపట్టాల్సి ఉండేదన్నారు. ఎందుకు ఆదరబాదరగా స్టే విధించాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం అని ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఈరోజు సాయంత్రంలోగా ప్రభుత్వం స్పందన ఏంటో చూస్తాం. తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి రాష్ట్రాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. బీసీల్లో ఏంతో చైతన్యం వచ్చింది.. ఊరురా స్పందన తెలుపుతాం. సీఎం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. సాయంత్రంలోగా ప్రకటించాలి. లేదంటే పెద్ద ఎత్తున బంద్ నిర్వహిస్తాం. దేశాన్ని కదిలించేలా బంద్ ఉంటుంది. ఏం తమాషాగా ఉందా..? బీసీలంటే అంత చులకనగా ఉందా..? ముఖ్యమంత్రి పదవులు రావు మంత్రి పదవులు రావు.. లేక లేక సర్పంచ్ అవకాశం వస్తే వాటిని కూడా లాగేసుకోవడం సరికాదు. ఈ సమాజంలో బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. స్టే విధించడం చాలా దురదృష్టకరం. రేపట్నుంచి రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు.

# ఇజ్జత్ కా సవాల్

**కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 09:**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు మొదులు రాష్ట్రస్థాయి నాయకుడి వరకు స్థానిక సంస్థల ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్ గా తీసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. ఆయా నేతలు నివసించే గ్రామాలు, మండలాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తేనే ఆయా నాయకులకు పతారా ఉంటుందని స్పష్టం చేశారు. తనను ఎంపీగా గెలిపించింది కార్యకర్తలేనని, స్థానిక సంస్థల్లో వాళ్లను గెలిపించేందుకు అన్ని విధాలా క్రుషి చేస్తానని చెప్పారు. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆ పైస్థాయి నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల ఇంచార్జీలు గంగిడి మనోహర్ రెడ్డి, శాంతికుమార్, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపీ, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై హైకోర్టు తీర్పు ఏ విధంగా వచ్చినా ప్రతి ఒక్కరూ ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. బండి సంజయ్ మాట్లాడిన మాటల్లోని ముఖ్యాంశాలు... స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ పూర్తిగా ప్రిపేరైంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించిన సర్వేలన్నీ బీజేపీకి అనుకూలంగా ఉన్నాయి. టిక్కెట్లు ఆశిస్తున్న నేతలంతా నామినేషన్లు వేసేందుకు అన్ని పత్రాలను రడీ చేసుకోండి. సర్వే నివేదికలు, గెలుపే ప్రాతిపదికగా బీజేపీ రాష్ట్ర నాయకత్వమే అభ్యర్థులను ప్రకటిస్తుంది. ఈ విషయంలో నా అభిప్రాయమే ఫైనల్ కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. పార్టీ ప్రకటించిన అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి. నాకు గ్రూపుల్లేవు. నాది బీజేపీ గ్రూపు. ఎవరైనా పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే, బీజేపీ అభ్యర్థికి కాకుండా ఇతరుల కోసం పనిచేస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్లే. అంతకంటే వంచన నీచం ఇంకోటి ఉండదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ కార్యకర్తల్లో ఫుల్ జోష్ కన్పిస్తోంది. నేను ఎంపీగా భారీ మెజారిటీతో గెలవడానికి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలవడానికి ప్రధాన కారణం కార్యకర్తలే. రాష్ట్ర పార్టీ సమీక్షలోనూ ఇదే విషయం వెల్లడైంది. ఇంతగా కష్టపడి పనిచేసే కట్టర్ కార్యకర్తలున్నందుకు నేను అద్రుష్టవంతుడిని. ఇది నా పూర్వజన్మ సుక్రుతం. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ విధంగా కష్టపడి పనిచేశారో అంతకు రెట్టింపు పని చేయాలి. నేను పూర్తిస్థాయి సమయం కేటాయించి ప్రచారం చేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధమై ఉన్నా. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామానికి రూ.5 నుండి రూ.20 లక్షల దాకా నిధులిచ్చిన ఏకైక ఎంపీని నేనే. ఇవిగాక గ్రామ పంచాయతీల అభివ్రుద్ధికి కేంద్రమే నిధులిస్తోంది. ఇయాళ గ్రామాల్లో జరుగుతున్న అభివ్రుద్ధి పనులన్నీ కేంద్ర నిధులే. జాతీయ ఉపాధి హామీ నిధులు, సీఆర్ఐఎఫ్ నిధులు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నిధులతోనే గ్రామాలకు రోడ్లు, ఇతర అభివ్రుద్ధి పనులు జరుగుతున్నాయి. వీటికి తోడు ఎంపీ లాడ్స్, సీఎస్సార్ ఫండ్స్, ఇతరత్రా నిధులతో ప్రతి గ్రామాన్ని అభివ్రుద్ధి చేసేందుకు బీజేపీ కట్టుబడి ఉంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా నయా పైసా ఫండ్ లేదు. గ్రామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నయా పైసా ఇయ్యడం లేదు. ఇగ బీఆర్ఎస్ పల్లెలకు చేసిన మోసాలు అన్నీ ఇన్నీ కావు. కేంద్ర నిధులను కూడా దారి మళ్లించి గ్రామాలను నిర్వీర్యం చేసింది. అట్లాంటప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే ఏం లాభం? వాళ్లు పైసలు ఎక్కడి నుండి తీసుకొచ్చి గ్రామాలను అభివ్రుద్ధి చేస్తారు? గ్రామాలను అభివ్రుద్ధి చేయాలన్నా, నిధులు తేవాలన్నా బీజేపీకే సాధ్యం. గెలిపిస్తే కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తాం. స్థానిక ఎంపీగా, మంత్రిగా ఉన్నందున ప్రత్యేకంగా నిధులు తీసుకొచ్చి పంచాయతీలను అభివ్రుద్ధి చేసే అవకాశముంది. ఈ విషయాలను ప్రజల్లోకి విస్త్రతంగా తీసుకెళ్లండి. నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యింది మొదలు... ప్రచారం ముగిసే నాటికి ఒక్కో ఇంటికి మూడుసార్లు వెళ్లి బీజేపీ అభ్యర్థికి ఓటేయాలంటూ అభ్యర్థించాలి. కాంగ్రెస్ పట్ల ప్రజలు విరక్తితో ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను బీఆర్ఎస్ వాడుకోవాలని చూస్తోంది. వాస్తవాలను ప్రజలకు వివరించి బీజేపీ గెలుపుకు క్రుషి చేయాలని కోరుతున్నా.

### స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

తరఫు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరఫున సమగ్రమైన కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల పక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిందని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే

# కాంగ్రెస్ నిర్లక్ష్యం ఫలితం

- బీసీలను అడుగడుగునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.కాసం వెంకటేశ్వర్లు



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 09:** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిన కాంగ్రెస్ బీసీలకు ఘోర అన్యాయం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఓట్ల రాజకీయాలు చేసి బీసీలను మోసం చేసింది. కోర్టులో సమర్థవంతంగా వ్యవహరించలేకపోవడం వల్లే ఈ పరిణామం చోటుచేసుకుంది. అంతర్గత కుమ్ములాటలు, పరస్పర విభేదాల కారణంగా బీసీల న్యాయం తారుమారైంది. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సందర్భంగా రాహుల్ గాంధీ చిత్తశుద్ధి లేకుండా, న్యాయపరమైన సమీక్షకు ఆ నిర్ణయం నిలుస్తుందా లేదా అన్న విషయంపై ఎటువంటి నిపుణుల సలహాలు తీసుకోకుండా కేవలం అమాయక బీసీల ఓట్ల కోసం రాజకీయ స్టంట్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి. రేవంత్ రెడ్డి అమాయక బీసీలను మోసం చేసి ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రిగా అయ్యారు. కాబట్టి ఆయనకు నైతికంగా ఆ పదవిలో కొనసాగే హక్కు లేదు. దేశంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఓ రాజకీయ ప్రయోగశాలగా మార్చింది. మహారాష్ట్ర ఎన్నికల సమయంలో కులగణన, జనగణన పేరుతో ప్రజల ముందు గగ్గోలు పెట్టిన రాహుల్ గాంధీ, ఇప్పుడు బీహార్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల జీవో జారీ చేయడం కేవలం ఓట్ల రాజకీయాలే. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ప్రయోగశాలగా మార్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోంది. దీని ఫలితంగా బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతోంది. బిజెపి ఎల్లప్పుడూ బీసీలకు న్యాయం జరిగేలా కట్టుబడి ఉంది, 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం నిబద్ధతతో పోరాడుతూనే ఉంటుంది. బీసీల హక్కులను రక్షించడం కాంగ్రెస్ బాధ్యత. బీసీలకు రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకునే వరకు బిజెపి ఊరుకోబోదని, బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుంది.

## రాష్ట్ర ముఖ్యకార్యదర్శి రామ క్రిష్ణారావు ని కలసిన తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయిస్ జేఏసీ ప్రతినిధులు



**బషీర్ బాగ్ వెలుతురు 9 అక్టోబర్:**
సచివాలయం లో రాష్ట్ర ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు ని తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మరియు సెక్రటరి జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మరియు ప్రతినిధి బృందం కలసి మా సమస్యాలను పరిష్కరించాల్సినిదిగా కొరారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం విధివిధానాలు ఏర్పాటు చేసి %జునూ% అమలు చేయల్సిందిగా విజ్ఞప్తి చెసారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హమిల మెరకు తక్షణమే ఒక డి.ఎ.ని విడుధల చేయలి. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశపరచి మిగిలిన సమస్యాల పై చర్చించి వాటిని కూడ పరిసకరించవలసినదిగా కొరారు.రాష్ట్ర ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు చాల సానుకులంగా స్పంధించి పరిష్కారిస్తానాని హామి ఇచ్చారు.అన్నారు.ఈ కార్యక్రమములో దామోదర్ రెడ్డి, వంగ రవీందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సదానంద్ గౌడ్, కట్కం రమేష్, ముజీబ్ హుస్సేన్, బి. శ్యామ్ కస్తూరి వెంకటేశ్వర్లు, బి. శ్యామ్, శ్రీనివాస్ రెడ్డి, దాస్య నాయక్, ప్రేమ్ తధితర నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో కలిసి కేంద్ర టెక్స్టైల్ మంత్రి గిరిరాజ్ సింగ్ ని కలసిన ఆదిలాబాద్ ఏమ్మెల్యే పాయల్ శంకర్

*ఆదిలాబాద్ లోని నష్టంలో నడుస్తున్న జిన్నింగ్ పరిశ్రమలను కేంద్రం, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వాళ్ళు లీస్ కు తీసుకొని పత్తి కొనుగోళ్ళు చేసి వాటిని ఆర్థికంగా ఆదుకోవాలి*

- ఆదిలాబాద్ ఏమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు అక్టోబర్ 09:**
ఆదిలాబాద్ లో నెలకొన్న పత్తి కొనుగోలు, మరియు జిన్నింగ్ పరిశ్రమల సమస్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో కలిసి కేంద్ర టెక్స్టైల్ మంత్రి గిరిరాజ్ సింగ్ గారిని ఆదిలాబాద్ ఏమ్మెల్యే పాయల్ శంకర్ న్యూ డిల్లీ నందు ఉద్యోగ్ భవన్ నందు కలిసి ఆదిలాబాద్ లోని నష్టం లో నడుస్తున్న జిన్నింగ్ పరిశ్రమలను కేంద్రం, మరియు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వాళ్ళు లీస్ కు తీసుకొని పత్తి కొనుగోళ్ళు చేసి వాటిని ఆర్థికంగా ఆదుకోవాలి అని అన్నారు, నష్టములో ఉన్న పరిశ్రమల నందు సీసీఐ పెద్ద ఎత్తున కొనుగోలు చేసి వాటిని ఆదుకోవాలి అని అన్నారు, దీనికి స్పందించిన కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ ఆదిలాబాద్ సీసీఐ అధికారుల తో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటాం అని పాయల్ శంకర్ తో అన్నారు, విషయం తెలుసుకున్న జిన్నింగ్ పరిశ్రమల యజమానులు నేడు ఆదిలాబాద్ లోని ఏమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు దినేష్ మాటోలియా తో కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిన్నింగ్ పరిశ్రమల యజమానుల సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్ చింతావార్, గణేష్ ముక్కావార్ , విలాస్, మౌనిష్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు

*హైదరాబాద్ మహానగర గడ్డపై యువ బీసీ బిడ్డ నవీన్ కుమార్ యాదవుకు ప్రజాప్రతినిధిగా ఎదిగే అవకాశం రావడం ఇటు బీసీ వర్గాల్లోనూ... అటు మైనార్టీ, నిమ్నవర్గాల్లో కూడా హర్షం వ్యక్తం అవుతున్నది. హైదరాబాద్ నగరం వాస్తవానికి గొల్కొండ నగరం నుంచి పరిణామం చెందిందని చరిత్ర చెబుతున్న సత్యం. గొల్కొండ అంటే... గొల్ల కొండ అని అర్థం. అంటే బీసీల గడ్డ అని అందరూ గుర్తించాల్సిన విషయం. అటువంటి గడ్డ నుంచి బడుగు బలహీనవర్గాల బిడ్డగా వచ్చిన నవీన్ యాదవ్.... చదువుకున్న నాయకుడు. తెగువ ఉన్న లీడర్... తెగింపు ఉన్న పొలిటిషియన్. అటువంటి నేతకు కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ లో టికెట్ ఇవ్వడంతో యావత్ బీసీ ప్రజానీకం స్వాగతిస్తున్నదని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.*

# జూబ్లీహిల్స్ గెలుపుగుర్రం బీసీ బిడ్డ నవీనన్న

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిగా స్థానిక యువ నాయకుడు నవీన్ యాదవ్ పేరును ప్రకటించడంపై సర్వత్రా ఆనంద వచనాలే వ్యక్తం అవుతున్నాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన స్థానిక నేతగా, అన్ని వర్గాలకు సుపరిచితుడిగా నవీన్ యాదవ్‌కు ఆ ప్రాంతంలోని ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. యాదవ సామాజిక వర్గానికి చెందిన నవీన్‌కు బీసీ వర్గాల్లో పట్టుంది. అంతేకుండా నియోజకవర్గంలో మెజారిటీ ఉన్న ముస్లిం మైనారిటీ వర్గాలు కూడా ఆయన్ను తమవాడిగా భావిస్తుండడం గమనార్హం. ఎందుకంటే, గడచిన ఎన్నికల్లో ఆయనకు వచ్చిన ఓట్ల శాతం అత్యధికంగానే ఉన్నది. కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించగానే, వివిధ వర్గాల ప్రజలు ఆయనకు మద్దతు తెలుపుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ఆయన ఖచ్చితంగా విజయం సాధిస్తారని, ఈ ప్రాంత అభివృద్ధికి మరింతగా పాటుపడతారని పేర్కొంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిననాటి నుంచి ఇప్పటి వరకు జూబ్లీహిల్స్‌లో తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, రహదారుల మెరుగు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టింది. దీనికి తోడుగా ఇప్పుడు స్థానికంగా ప్రజల సమస్యలు తెలిసిన, ప్రజల మనసెరిగిన నాయకుడిగా నవీన్ యాదవ్ నియోజకవర్గానికి మరింత మేలు చేస్తారని ఇక్కడి ప్రజలు విశ్వసిస్తున్నారు. కాంగ్రెస్ తన అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును ప్రకటించడంతోనే అధికార పార్టీ గెలుపు ఖరారైందని పేర్కొంటున్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని నవీన్ యాదవ్ అభివృద్ధి పథంలోకి తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### సేవా కార్యక్రమాలతో విస్తృతంగా ప్రజల్లోకి

నవీన్ యాదవ్ కేవలం ఒక యువ రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా, ఒక సామాజిక కార్యకర్తగా, నిస్వార్థ సేవకుడిగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నారు. 2009లోనే నవ యువ ఫౌండేషన్‌ను స్థాపించి నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యువత, మహిళలు, మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. కోవిడ్ సమయంలో దగ్గరుండి ప్రజల అవసరాలను తీర్చారు. 2008లో 500 మందికి ఉచితంగా డీఎస్సీ కోచింగ్ ఇప్పించారు. వారిలో 40 మంది ఉద్యోగాలు సాధించడం గమనార్హం. అలాగే నిత్యం యువతకు ఎస్ఐ, కానిస్టేబుల్ కోచింగ్ ఇప్పిస్తూ పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు అండా నిలుస్తున్నారు. ఇటీవల 2,000 మంది గర్భిణీలకు సామూహిక సీమంతం, 1000 మంది చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాల్ని



ఏర్పాటు చేశారు. ఇది ఇండియన్, లిమ్కా, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. అలాగే నిత్యం సామూహిక వివాహాలు చేయించడం నవ యువ ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో ఒక భాగం. జూబ్లీహిల్స్‌లో ముస్లిం మైనారిటీలు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్న స్మశాన వాటికకు ఎర్రగడ్డంలో స్థలాన్ని కేటాయించగలిగారు. యూసుఫ్‌గూడలో సిక్కుల శ్మశాన వాటిక కోసం ఉద్యమించి స్థలం కేటాయించగలిగారు. ఇది తెలంగాణలోనే సిక్కుల కోసం ఏర్పాటు చేసిన మొదటి స్మశాన వాటిక కావడం గమనార్హం. కోవిడ్ సమయంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రజలకు పెద్దఎత్తున నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఇటీవల ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం కింద 5 వేల మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేసి వారి ఆర్థిక స్వావలంబనకు నవీన్ యాదవ్ కృషి చేశారు. ఇలా నవీన్ యాదవ్ నిత్యం తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానికంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గతంలో జూబ్లీహిల్స్ నుంచి రెండుసార్లు పోటీ చేసి ఓడినా కూడా నియోజకవర్గ ప్రజలను వీడకుండా నిత్యం వారికి అందుబాటులో ఉంటూ స్వచ్ఛందంగా సేవలందిస్తున్నారు. తద్వారా ఆయన జూబ్లీహిల్స్‌లో అన్ని వర్గాల ప్రజల్లో మాస్ లీడర్‌గా గుర్తింపు సంపాదించగలిగారు.

### స్వయంకృషితో ఎదిగిన నాయకుడు

రాజకీయంగా నవీన్ యాదవ్ స్వయంకృషితో ఎదిగిన నాయకుడు. 2014లో ఎంఐఎం టికెట్‌పై జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేసి 41,656 ఓట్లు (25.19%) సాధించి రెండో స్థానంలో నిలిచారు. 2018లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 18,817 ఓట్లు సాధించారు. ఈ ఫలితాలు నియోజకవర్గంలోని బీసీలు, మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్ వర్గాల్లో ఆయనకున్న ఆదరణకు నిదర్శనంగా నిలిచాయి. అనంతరం 2023 నవంబర్ 15న అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో నవీన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, ఆకాంక్షలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న నవీన్ యాదవ్ తీరు అనన్య సామాన్యం.

### బీసీలకు పెద్దపీట వేయాలనే నవీన్ అభ్యర్థిత్వం

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో అగ్రవర్ణాలకు టికెట్ ఇచ్చే అవకాశాలు ఉన్నా కూడా కాంగ్రెస్ పార్టీ వారందరినీ కాదని యాదవ సామాజిక వర్గానికి చెందిన యువ బీసీ నేత నవీన్ యాదవ్‌కు టికెట్ ఇచ్చింది. తద్వారా బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ... ఈ ఉపఎన్నికలో బీసీ అభ్యర్థిని ప్రకటించి ఆయా వర్గాల సాధికారతలో తన చిత్తశుద్ధిని మరోసారి నిరూపించుకుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నవీన్ యాదవ్ అభ్యర్థిత్వంపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన తరువాతే, ప్రజల అభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీ ఆయన్ను ఉపఎన్నికల బరిలో దింపినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలు నవీన్ యాదవ్‌ను తమవాడిగా భావిస్తుండడమే కాంగ్రెస్ ఆయనకు టికెట్ కేటాయించడానికి కారణమైనట్టు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నవీన్ యాదవ్ గెలుపు నల్లేరు మీద నడకేనని అన్ని సర్వేలు చెప్పడం సంభ్రమాశ్చర్యం.



**సాగర్ వనపర్తి,**
పొలిటికల్ అనలిస్టు,
9100004402.

# మొక్కజొన్న పంటను మద్దతు ధరకు సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

**మద్దతు ధరకు మొక్కజొన్న పంట సేకరించడంపైరాష్ట్ర ముఖ్యమంత్రిగారిని కలిసినమంత్రితుమ్మల**

**మొక్కజొన్న, జొన్నపంటలకుమద్దతుధర ప్రకటించి పంటలకొనుగోళ్లకు ముందుకు రాని కేంద్రప్రభుత్వం**

**గతసంవత్సరంకూడా కేంద్రంసహకారం అందించకపోయిన 160 కోట్లఖర్చుతోమద్దతుధరకు మొక్కజొన్న, జొన్నపంటలను సేకరించినరాష్ట్రప్రభుత్వం**

**PSS స్కీంకింద సేకరించేపెసర, మినుము, సోయా చిక్కుడు, కంది, వేరుశనగ పంటలపై కేంద్రం 25% సీలింగ్**

**రైతులప్రయోజనాలదృష్ట్యాసీలింగ్ ను మించికొనుగోలు చేస్తోన్నరాష్ట్రప్రభుత్వం.**

**ఇప్పటికైనామద్దతుధర ప్రకటించి వదిలేయడం కాకుండా మొక్కజొన్న, జొన్నపంటల కొనుగోలుకు రాష్టానికి మద్దతు అందించాల్సిందిగా కోరినరాష్ట్రప్రభుత్వం**

**మిగతా పంటలకు 25% సీలింగ్ ఎత్తివేయాలని కోరినరాష్ట్రప్రభుత్వం**

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 09:**
మొక్కజొన్న పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు తెలిపారు. ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రిగారితో మద్దతు ధరకు మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడంపై చర్చించిన మంత్రిగారు.. మొక్కజొన్న పంటకు కేంద్రం మద్దతు ధర ప్రకటించినప్పటికి ఇప్పటివరకు కొనుగోళ్లకు ముందుకు రాకపోవడంతో గౌరవ ముఖ్యమంత్రిగారి సూచనతో రాష్ట్ర ప్రభుత్వమే మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్టు ప్రకటించారు. గత సంవత్సరం కూడా కేంద్రం కేవలం మద్దతు ప్రకటనకే పరిమితమై, ఎలాంటి కొనుగోళ్లు జరపకపోయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వమే దాదాపు 535 కోట్లు ఖర్చు పెట్టి రాష్ట్రంలో పండిన జొన్న పంటను మద్ధతు ధర చెల్లించి కొనుగోలు చేసిన విషయాన్ని మంత్రిగారు ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్రంలో మొత్తం 6,24,544 ఎకరాల్లో మొక్కజొన్న సాగు అయిందని, సాగు పరిస్థితులు మెరుగవ్వడంతో సగటున ఎకరాకు 18.50 క్వింటల్ దిగుబడి వచ్చి, మొత్తం 11.56 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి అవుతుందని అంచనా వేసినట్టు తెలిపారు. అదేవిధంగా ఈ సీజన్ లో 8.66 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నలను కొనుగోలు చేయాల్సి ఉంటుందని అంచనా వేశామని తెలిపారు. సెప్టెంబర్ 3 వ వారం నుండే మార్కెట్లోకి భారీగా మొక్కజొన్న పంట రావడం వలన ధరలు తగ్గిపోయాయని తెలిపారు. ప్రస్తుత మార్కెట్ ధరలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన MSP (Rs.2,400/క్వింటల్) కన్నా 441 తక్కువగా రూ. 1,959 రూపాయలు ఉందని, దీని వలన మొక్క రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. 8.66 లక్షల మెట్రిక్ టన్నులు మొక్కజొన్న పంటను



కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంపై రూ.2400 కోట్ల భారం పడుతుందని, అయినప్పటికి రాష్ట్ర రైతుల ప్రయోజనార్థం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. రైతులు తమ ఉత్పత్తిని సమీపంలోని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, మద్దతు ధర పొందవలసిందిగా రైతులకు సూచించారు. రాష్ట్రంలోని మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులు ఈ మద్దతు ధర అవకాశాన్ని వినియోగించుకొని, తక్కువ ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు అమ్మకాలు చేయకుండా, మార్క్ ఫెడ్ నిర్వహిస్తున్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవాలని మంత్రిగారు రైతులను కోరారు. అదేవిధంగా PSS స్కీం కింద కేంద్రం కొనుగోలు చేసే పెసర, మినుము, సోయాచిక్కుడు, కంది, వేరుశనగ లాంటి పంటలపై కేంద్రం 25% సీలింగ్ విధించిందని, రైతులు పండించిన పంటలను పూర్తిగా కొనగోలు చేయడానికి ఈ సీలింగ్ అడ్డంకిగా మారుతుందని మంత్రిగారు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సీలింగ్ ను దాటి రైతులు పండించిన మొత్తం పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాల్సిందిగా కేంద్రాన్ని కోరినట్టు మంత్రిగారు తెలిపారు. మొక్కజొన్న, జొన్న లాంటి పంటలకు కేవలం మద్దతు ప్రకటనలకే పరిమితం కాకుండా ధరలు పడిపోయినప్పుడు రైతుల వద్ద నుండి కొనుగోలు చేసినట్లైతే రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉండదని, రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటవుంతుని మంత్రి అభిప్రాయపడ్డారు.

## కాంగ్రెస్ తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని తన మోసపూరిత ప్రయోగంగా మార్చుకుంది.



**2009 డిసెంబర్ 9 తెలంగాణను ప్రకటించి – వెంటనే యూ టర్న్ తీసుకోవడం వల్ల 9 సంవత్సరాలు ప్రజల్లో నమ్మకం కోల్పోయింది.**

**2023 డిసెంబర్ 9 సోనియా గాంధీ పుట్టినరోజున ప్రమాణం చేయాలన్న రేవంత్ రెడ్డి వాగ్దానం, కానీ మళ్లీ వెనక్కు తగ్గాడు.**

**GO MS 9: "బీసీ సాధికారత" చూపించాలన్న ఆవిష్కరణలో, బీసీల కోటాలో ముస్లింలను చేర్చి కాంగ్రెస్ బీసీలను మోసం చేయాలని ప్రయత్నించింది.**

**2025 అక్టోబర్ 9: హైకోర్టులో ప్రభుత్వం తమ ఆదేశాన్ని రక్షించలేకపోయింది. డేటా లేదు, రక్షణ లేదు, మోసం మాత్రమే ఉంది.**

**డిసెంబర్ 9 నుంచి అక్టోబర్ 9 వరకు, కాంగ్రెస్ తెలంగాణ భావాలను, వెనుకబడిన వర్గాల ఆశలను దశాబ్దాలుగా రాజకీయ లాభాల కోసం వంచించింది.**

**కాంగ్రెస్‌కు తెలంగాణ, బీసీలు గౌరవించాల్సిన స్వరాలు కాదు ు వాడుకునే ఓట్లు మాత్రమే.**

**బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రి**

**కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 09:**

# సంపాదకీయం..

# సంక్షేమ హాస్టళ్ల తీరు మారేదెప్పుడు?

సంక్షేమ హాస్టళ్లు ప్రాణాలు తీస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో పిల్లలు ఇటీవలి కాలంలో మృత్యు ఒడికి చేరారు. ఇందుకు రకరకాల కారణాలు ఉన్నాయి. అయితే అన్ని కారణాలు ఒకే విధంగా ఉన్నాయి. ఇందులో సర్కార్ వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. విద్యారంగం, సంక్షేమ హాస్టళ్ల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది. ఓట్ల పథకాలపై ఉన్న శ్రద్ధ హాస్టళ్లపై లేదు. పాఠశాలల అభివృద్ధిపై లేదు. వైద్యరంగం అభివృద్ధిపై లేదు. సర్కార్ వారి మాటలు నమ్మి పిల్లలను హాస్టళ్లకు పంపిన తల్లిదండ్రులు క్షోభకు గురవుతున్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతల కారణంగా చదువులు అర్ధాంతరంగా ఆగిపోకూడదన్న సంకల్పంతో గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటయ్యాయి. ఆరోగ్యకరమైన, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో ఎదిగే అవకాశాలను, సౌకర్యాలను పిల్లలకు అందిస్తూ ఉన్నత విద్యావంతులను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అణగారిన వర్గాల విద్య, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక అన్యాయం, దోపిడీల నుంచి వారిని రక్షించాల్సి ఉంది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో విద్య అంగడి సరుకుగా మారిపోయింది. రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యాల అమలు ఊసేలేదు. సరళీకరణ విధానాలతో కుటుంబాలు గడవడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో పేద, అణగారిన వర్గాలకు చెందిన లక్షల మందికిపైగా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లే ఆధారమవుతున్నాయి. వీటికి సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం, డైట్ ఛార్జీలు చెల్లించకపోవడం ఆనవాయితీగా



మారిపోయింది. మెనూ అమలు ఊసేలేదు. పౌష్టికాహారం అందకపోవడం, తాగునీటి కాలుష్యం, అపరిశుభ్రత తదితర కారణాల వల్ల తరచూ అతిసార, విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురవడం సర్వసాధారణమైపోయింది. విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి. తెలంగాణలో ఘనత వహించిన కెసిఆర్ పాలనలో హాస్టళ్లు ఘనంగా వెలిగాయని, ఇప్పుడు హాస్టళ్లలో మరణ మృదంగం మోగుతోందని ఇటీవలి కాలంలో కెటిఆర్ బృందం ఘోషించింది. మరి పదేళ్లలో హాస్టళ్లు బాగుంటే..బాగుచేసి ఉంటే ఇప్పుడే ఎందుకు ఈ అధ్వాన్న పరిస్థితి వచ్చిందో నాటి బిఆర్ఎస్ పాలకులు చెప్పలేకపోయారు. పదేళ్ల అధికారం మత్తులో అంతా బాగుందని ప్రచారం చేసుకున్నారు. బంగారు పళ్లెంలో పిల్లలు భోంచేస్తున్నారని బిల్డప్ ఇచ్చారు. ఇక ఇప్పుడ రేవంత సర్కార్ కూడా అంతకు మించి అన్నట్లుగా వ్యవహరిస్తోంది. రకరకాల స్కూళ్ల పేరుతో ఊదరగొడుతోంది. స్కూళ్లనే అభివృద్ధి చేసి,పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేసి,హాస్టళ్లను తగ్గించాలన్న ప్రణాళిక ఉన్నట్లు చెప్పారు. కానీ అలా జరగలేదు. స్కూళ్లలోనే హాస్టల్ వసతులు కల్పించి, పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేస్తామన్న ఆలోచన బాగానే ఉన్నా అదీ కార్యరూపం దాల్చలేదు. కస్మోటిక్ ఛార్జీలు పెంచామని చెప్పారు. కానీ ఏ హాస్టల్‌లో ఏ మేరకు సౌకర్యాలు ఉన్నాయో గుర్తించడం లేదు. అందరి సంక్షేమమే తమ లక్ష్యమంటూ ఊదరగొడుతున్న ప్రభుత్వాలు అధికారం అనుభవించడం కోసం నానా కబుర్లు చెప్పి కాలం గడిపేస్తున్నారు. చంద్రబాబు సమీక్షించని రంగం లేదు. అలాగే అడుగు ముందుకు పడిన దాఖలాలు కూడా లేవు. దీంతో హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆలనా పాలనా పట్టించుకునే వారే లేకుండా పోయారుజ ఏళ్ల తరబడి కలుషిత నీరు తాగుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, హైకోర్టు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మార్పేమీ రావడం లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇటీవల ఓ గిరిజన హాస్టల్‌లో ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. మంత్రులు వెళ్లి పరామర్శించారు. హాస్టళ్లను తనిఖీ చేశారు. కానీ మార్పు లేదు. పార్వతీపురం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత నీరు తాగడం వల్లే 9, 10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారు. 5వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న 611 మంది బాలికల్లో 140 మంది పచ్చకామెర్లకు గురై జిల్లా కేంద్ర, విశాఖ కెజిహెచ్‌లలో చికిత్స పొందుతున్నారు.విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు లేకపోతే ఎలా? అవసాన దశలో ఉన్న హాస్టల్ భవనాలు కూలిపోతే విద్యార్థులేం కావాలి? మన ఇంట్లో పిల్లల్ని నేలపై పడుకో బెడతామా? ఏటా ప్రభుత్వం కేటాయించే కోట్ల రూపాయలు ఏమవుతున్నాయి? అన్నదానికి సమాధానం లేదు.పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదనడానికి కురుపాం హాస్టల్ దుస్థితే నిదర్శనం. ఆర్ఒ సిస్టమ్ పాడై, పరిశుభ్రమైన తాగునీరు అందుబాట్లో లేకపోవడమే విద్యార్థినుల ప్రాణాంతక పచ్చకామెర్లకు ప్రధాన కారణం. పిల్లలు ఇళ్ల వద్ద చనిపోతే ప్రభుత్వానిది బాధ్యతెలా అవుతుందని, నష్టపరిహారం ఎలా ఇస్తామని పార్వతీపురం జిల్లాకే చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి వ్యాఖ్యానించారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం వల్లే వారు హాస్టళ్లలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని పట్టించుకోక పోవడం సమంజసమా? బాధితులు, గిరిజనులు డిమాండ్ చేసిన విధంగా? మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించడంతోపాటు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు ఉన్నాయని, పశువులకు కూడా హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం చ చంద్రబాబు ప్రకటించారు. పిల్లల హాస్టళ్లను మెరుగుచేయకుండా పశు వులకు హాస్టల్ అనడం సమంజస మేనా? ఆర్థిక, సామాజిక అంతరాలకు అతీతంగా నవతరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగితేనే ఇటువంటి పరిస్థితులను అధిగమించగలం. ఆ దిశగా ప్రజలంతా సంఘటితంగా ఒత్తిడి తేవాలి. ప్రభుత్వాలు కూడా ఇంకా ఎంతోకాలం మభ్య పెట్టే పనులు మానుకోవాలి. స్కూళ్లను బలోపేతం చేసే యత్నాలు ముమ్మరం చేయాలి. నిధులు కేటాయించాలి. అప్పుడే భావితరం ఆరోగ్యవంతంగా చదువుకుని సమాజంలోకి అడుగపెట్టగలదు.

## సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

**- రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసిన బార్ అసోసియేషన్**

**- సుప్రీంలో ఎంట్రీని నిషేధిస్తూ ప్రకటన విడుదల**




**న్యూఢిల్లీ, అక్టోబర్9( వెలుతురు):**
సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని, వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై.. పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా.. ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో ఆయన 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. ఈ ఘటనను ప్రధాని మోదీతో సహా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

## శ్రీలంక నేవీ అదుపులో 30మంది తమిళ జాలర్లు

**- తమ జలాల్లోకి ప్రవేశించడంతో అదుపులోకి తీసుకున్న నేవీ**

**కొలంబో, అక్టోబర్9( వెలుతురు):**



అంతర్జాతీయ జల్లాల్లో వేటాడారనే అరోపణలతో శ్రీలంక నేవీ 30 మంది తమిళనాడు మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు గురువారం తెలిపారు. నాలుగు ట్రాలర్లను స్వాధీనం చేసుకున్నారని అన్నారు. తర్వాత వారిని అధికారికంగా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. తమిళనాడు మత్స్యశాఖ సమాచారం ప్రకారం.. బుధవారం ఉదయం రామేశ్వరం జెట్టీ నుండి 339 పడవలకు టోకెన్లు జారీ అయ్యాయి. తంగచిమడం, రామేశ్వరం మరియు ఇతర ప్రాంతాల నుడి మత్స్యకారులు సముద్రంలోకి ప్రవేశించారు. రాత్రి 8.00 గంటల ప్రాంతంలో, పాక్ సరిహద్దు వెంబడి నిఘా విధుల్లో ఉన్న శ్రీలంక నేవీ సిబ్బంది మత్స్యకారులను అదుపులోకి తీసుకుని, వారి పడవలను, వారు పట్టిన చేపలను స్వాధీనం చేసుకున్నారు. వారందరినీ శ్రీలంక నావల్ పోర్ట్‌కు తీసుకువెళ్లి, తర్వాత అరెస్ట్ చేశారు. ఈ అరెస్టులను మత్స్యకారుల నేత జేసు రాజా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే శ్రీలంక ప్రభుత్వంతో మాట్లాడి వారి విడుదలను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఇది మత్స్యకారుల మనుగడ, జీవనోపాధికి సంబంధించిన ప్రశ్న అని, మౌన ప్రేక్షకుల్లా వ్యవహరించడం సరికాదని కేంద్రాన్ని నిలదీశారు. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఓడలతో సహా వారిని వెనక్కి తీసుకురావాలని మరో మత్స్యకార నేత అన్నారు.

## 20న తిరుమలలో దీపావళి ఆస్థానం

**- ఆర్జిత సేవలను రద్దు చేసిన టిటిడి**

**తిరుమల, అక్టోబర్9( వెలుతురు):**
తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 20న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం



జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

## కాంగ్రెస్ ఫార్ములా వర్కౌటౌవుతుందా

**హైదరాబాద్, అక్టోబర్9( వెలుతురు):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఇక్కడ త్రిముఖ పోరు ఉన్నప్పటికీ.. ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఉండనుంది. బీఆర్ఎస్ మాగంటి సునీతను అభ్యర్థిగా ప్రకటించింది. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీకి దిగే అవకాశం ఉంది. మజ్లిస్ కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వనుండటంతో.. ముస్లిం-యాదవ్ ఓటు బ్యాంకు కాంగ్రెస్‌కు కలిసివచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు రెండు దశల్లో జరగనుండగా.. అదే సమయంలో జూబ్లీహిల్స్ బైపోల్ కూడా జరగనుంది. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా.. నవంబర్ 14న కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించి, విజేతను నిర్ణయిస్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ రంగంలోకి దిగడం ఖాయం కావడంతో.. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో త్రిముఖ పోరు ఉండే అవకాశం ఉంది. కానీ ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఉండనుంది. బీఆర్ఎస్ ఇప్పటికే తమ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను ప్రకటించింది. అనారోగ్యంతో మరణించిన మాగంటి గోపీనాథ్ భార్యకే టికెట్ ఇవ్వడంతో సానుభూతి తమకు కలిసి వస్తుందని బీఆర్ఎస్ అంచనా వేస్తోంది. బస్తీల్లో మాగంటికి ఉన్న పట్టు తమకు కలిసొస్తుందని భావిస్తోంది.మరోవైపు అధికార కాంగ్రెస్ మాత్రం తమ అభ్యర్థిని ప్రకటించలేదు. కానీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్‌గా ఉన్న నవీన్ యాదవ్‌కు ఆ పార్టీ టికెట్ దాదాపుగా ఖాయమైందనే ప్రచారం జరుగుతోంది. తాను పోటీలో లేనని బొంతు రామ్మోహన్ చెప్పడంతో.. నవీన్ యాదవ్‌కు లైన్ క్లియర్ అయ్యిందనే భావన వ్యక్తమవుతోంది. మరోవైపు మజ్లిస్ పార్టీ సైతం జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేయకుండా.. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తుందని సమాచారం. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో ముస్లింలు పెద్ద సంఖ్యలో ఉన్నారు కాబట్టి.. మజ్లిస్ మద్దతునివ్వడం



కాంగ్రెస్ పార్టీకి కలిసొచ్చే అవకాశం ఉంది.సాధారణంగా ఎవరైనా ఎమ్మెల్యే లేదా ఎంపీ మరణిస్తే.. ఆ కుటుంబానికి చెందిన వ్యక్తి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అనే సంప్రదాయం గతంలో ఉండేది. కానీ కేసీఆర్ హయాంలో పరిస్థితి మారింది. అధికార పార్టీ ఉపఎన్నికల్లో గెలవడం అనే కొత్త ట్రెండ్ మొదలైంది. గతంలో జరిగిన పాలేరు ఉపఎన్నికలో గులాబీ పార్టీ గెలవగా.. ఇటీవల జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలిచింది.ఈ సెంటిమెంట్‌తోపాటు మరో ఫ్యాక్టర్ కూడా కాంగ్రెస్‌కు కలిసొచ్చే అవకాశం ఉంది. బిహార్‌లో ఆర్జేడీకి బలమైన MY ఓటు బ్యాంక్ ఉంది. లాలుప్రసాద్ యాదవ్ సొంత సామాజికవర్గమైన యాదవులతోపాటు ముస్లింలు కూడా గంపగుత్తగా ఆర్జేడీకి ఓటేస్తుంటారు. ఈ ఓటు బ్యాంకు కారణంగా చాలా కాలంపాటు లాలు ఫ్యామిలీ బిహార్ రాజకీయాల్లో చక్రం తిప్పింది. అయితే మరోవైపు ఇతర ఓటు బ్యాంక్ కన్సాలిడేట్ కావడం, ముఖ్యంగా హిందూ ఓటు బ్యాంక్ ఎన్డీయే కూటమి వైపు మళ్లడంతో బిహార్లో ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమికి గెలుపు కష్టంగా మారుతోంది. కానీ 30 శాతానికిపైగా బలమైన ఓటు బ్యాంకు మాత్రం ఇప్పటికీ ఆర్జేడీకి వైపు బలంగా ఉంటోంది.నవీన్ యాదవ్‌కు టికెట్ దక్కితే.. ఇదే స్ట్రాటజీని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తుందని చెప్పొచ్చు. నవీన్ యాదవ్ 2014లో మజ్లిస్ తరఫున పోటీ చేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రెండో స్థానంలో నిలిచారు. ఆ ఎన్నికల్లో 42 వేల ఓట్లు సాధించిన ఆయన కాంగ్రెస్ అభ్యర్థిని మూడో స్థానానికి నెట్టారు. ముస్లింలు, యాదవుల ఓట్లు కన్సాలిడేట్ అవ్వడంతో ఆయన మాగంటికి గట్టి పోటీని ఇవ్వగలిగారు. 2018లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఆయనకు 18 వేలకుపైగా ఓట్లు పడ్డాయి. ఈ ప్రాంతంలో నవీన్ యాదవ్‌కు ఉన్న పట్టు ఏంటో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.ఉపఎన్నిక విషయానికి వస్తే.. అధికార పక్షం అండదండలు, ముస్లిం-యాదవ ఓటు బ్యాంక్ మద్దతు ఉండటం లాంటి అంశాలు నవీన్ యాదవ్‌కు కలిసొచ్చే అవకాశం ఉంది. బీసీ అభ్యర్థికి టికెట్ ఇస్తే.. నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఉన్న బీసీ ఓటర్లను తమ వైపు మొగ్గుతారని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. నవీన్ యాదవ్ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు దగ్గరి బంధువు. తలసాని సోదరుడి కుమార్తెనే నవీన్ యాదవ్‌కు ఇచ్చి వివాహం చేశారు. దీంతో తలసాని బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి సహకరిస్తారా లేదా అల్లుడి కోసం సైలెంట్‌గా ఉంటారా అనేది కూడా కీలకం కానుంది.MY ఫ్యాక్టర్ వల్ల జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు ఉన్నాయనేది విశ్లేషకుల అంచనా. నియోజకవర్గంలో మాగంటి కుటుంబం పట్ల సానుభూతి బలంగా ఉండటం, ప్రభుత్వం పట్ల ప్రజల్లో అసంతృప్తి తీవ్రంగా ఉంటే మాత్రం గులాబీ పార్టీ తన స్థానాన్ని నిలబెట్టుకోవచ్చు.


## హౌస్ అరెస్టు పై స్పందించిన కేటీఆర్

**హైదరాబాద్ అక్టోబర్9( వెలుతురు):**
తనతోపాటు, భారత రాష్ట్ర సమితి నాయకుల ఇండ్ల ముందు భారీగా పోలీసుల మోహరింపు పైన ప్రభుత్వం పైన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పెంచిన చార్జీలకు వ్యతిరేకంగా శాంతియుతంగా ఆర్టీసీ ఎండీ కార్యాలయం కి వెళ్లి ఒక లేక ఇద్దామని పార్టీ పిలుపునిచ్చింది. చార్జీలను వెనక్కి తీసుకోవాలని కోరాలని అనుకున్నా.

ఆర్టీసీ బస్సులు ఎక్కి వెళ్తా అంటే భారీగా పోలీసులను ప్రభుత్వం ఇంటి ముందు మోహరించింది. ఒక వ్యక్తిని బస్సు ఎక్కకుండా ఆపడం కోసం ఇంతమంది పోలీసులను పంపారు అంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. మమ్మల్ని నియంత్రించడంలో పోలీసులకు ఉన్న ఉత్సాహం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో జరుగుతున్న నేరాల అదుపులో చూపిస్తే మంచిది. ఎన్ని రకాల కుట్రలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సు చార్జీలను వెనక్కి తీసుకొనే దాకా నిరసన తెలుపుతూనే ఉంటాము. ఇలాంటి పోలీసు నిర్బంధాలు మాకు మా పార్టీ కి కొత్త కాదని అన్నారు.

# నిండు ప్రాణానికి - రెండు చుక్కలు

- పోలియో రహిత సమాజమే మన ముందున్న లక్ష్యం
- జిల్లాలోని 12 నుండి 15 వరకు పల్స్ పోలియో కార్యక్రమం
- పిల్లల బంగారు భవిష్యత్తు కై తల్లిదండ్రులు పల్స్ పోలియో చుక్కలు తప్పక వేయించాలి.
- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 09:**
నిండు ప్రాణానికి – రెండు చుక్కలు అని పోలియో రహిత సమాజమే మన ముందున్న లక్ష్యమని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని తన చాంబర్ నుండి ఈ నెల 12 నుండి 15 వరకు నిర్వహించే పల్స్ పోలియో నిర్వహణ కార్యక్రమం పై జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం భారతదేశంలో, పోలియో రహిత సమాజాన్ని నిర్మానించడానికి 1995లో ప్రారంభించడం జరిగిందని ఆమె అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా గుర్తించడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. అయినప్పటికీ పొరుగు దేశాలైన పాకిస్తాన్, అఫ్ఘనిస్థాన్ , బంగ్లాదేశ్ లలో ఇంకా పోలియో కేసులు నమోదు అవుతున్నందున భారతదేశంలో పోలియో కేసులు నమోదు కాకుండా పోలియో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నదని అన్నారు. అందులో భాగంగా మన హైదరాబాద్ జిల్లాలో ఈ నెల 12 నుండి 15 వరకు పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా 12న హైదరాబాద్ లోని 2843 కేంద్రాల్లో పోలియో 0-5 పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో వ్యాధి నివారణకు రెండు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమంలో 5,17,238 మంది పిల్లలకు పోలియో చుక్కలు అందించనున్నామని స్పష్టం చేశారు. నగరంలో 9,36,016 ఇండ్లల్లో ఉన్న 0-5 సంవత్సరాల గల పిల్లలకు కవర్ చేయడం జరుగుతుందని అన్నారు. పోలియో కేంద్రాలు ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు తెరచి ఉంటాయని అలాగే తేదీ 13, 14, 15 లలో 11,200 మంది వైద్య సిబ్బంది ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్ లో 164 హై రిస్క్ ఏరియాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. అపార్ట్మెంట్లు, గృహాలలో ఉండే 0-5 వయస్సుగల పిల్లలున్న తల్లిదండ్రులు తమ పరిధిలో ఉన్నటువంటి పల్స్ పోలియో కేంద్రాలలో తప్పక పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, వాలంటీర్స్, పారా మెడికల్, నర్సింగ్ విద్యార్థులు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు ఉపయోగించుకుని తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి, డి ఎం ఓ రాములు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ నవీన్ కుమార్ యాదవ్ కి హృదయపూర్వక అభినందనలు తెలిపిన డా. రేఖ బోయలపల్లి

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 09:**
జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ కుమార్ యాదవ్ ఎంపిక కావడం నాకు సోదరిగా గర్వకారణం, తెలంగాణ మహిళా కాంగ్రెస్ తరపున ఆనందకారణం. ప్రజా సేవ పట్ల ఆయన చూపిన నిబద్ధత, భూమి స్థాయిలో చేసిన కృషి, పార్టీ కార్యకర్తలతో ఉన్న అనుబంధం ఆయనను ప్రజల హృదయాల్లో నిలబెట్టాయి. నవీన్ కుమార్ యాదవ్ కేవలం నాయకుడు కాదు – ప్రజల మనసును అర్థం చేసుకునే ప్రజానాయకుడు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలంగా నమ్మి, ప్రజల సమస్యల పరిష్కారమే రాజకీయ ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆయన నాయకత్వం, జూబ్లీహిల్స్ అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుంది. పార్టీ బలోపేతం, యువత ప్రేరణ, మహిళల భాగస్వామ్యం పట్ల ఆయనకు ఉన్న దృక్పథం కాంగ్రెస్ విలువలను ప్రతిబింబిస్తోంది. జూబ్లీహిల్స్ ప్రజల ఆశలు, అభిలాషలు నెరవేర్చే నాయకుడిగా ఆయన నిలవాలని, విజయపథంలో నడవాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

## బిజెపి రిజర్వేషన్లను అడ్డుకోవడం వల్లనే బీసీలకు అన్యాయం

**- యంవి.రమణ, రాష్ట్ర కన్వీనర్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 09:**
రాష్ట్ర అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. రాష్ట్రపతికి మరియు గవర్నర్ కి ఆమోదం కొరకు పంపారు. 6 నెలలు అయినప్పటికీ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్లనే హైకోర్టులో స్థానిక సంస్థల ఎన్నికలపై స్టే ఇచ్చారు. EWS రిజర్వేషన్లు ఇవ్వడానికి మాత్రం రాత్రికి రాత్రే నిర్ణయం తీసుకున్నారు. ఉన్నత కులాల వారి మీద ఉన్న ప్రేమ బీసీ ల పట్ల లేదనేది అర్థమవుతుంది. బీసీ ప్రధానినని చెబుతున్న మోడీ గారు బీసీలకు అన్యాయం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధమైన చర్యలన్నీ తీసుకొని, అన్ని రాజకీయ పార్టీలను, బీసీ సంఘాలను కలుపుకొని చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. న్యాయంగా ఇవ్వాల్సిన 42% రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం.

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం బాధాకరం.

**- జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 09:**
స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 జారీ చేసిందని అట్టి రిజర్వేషన్లపై కొంతమంది రిజర్వేషన్ వ్యతిరేకులు రెడ్డి జాగృతి సంస్థకు చెందినటువంటి నాయకులు హైకోర్టును ఆశ్రయి%శీ%చారని, బీసీల న్యాయమైన డిమాండ్ల పైన హైకోర్టు స్టే విధించడం చాలా బాధాకరమైన విషయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. గురువారం రోజున హైకోర్టు వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీలు కోరినవి గొంతెమ్మ కోరికలు కావని అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు కూడా మద్దతు ఇచ్చి తీర్మానం చేసి జీవో తీసుకొచ్చారని ఏదో కుంట్టి సాకులు చెప్పి స్టే ఇవ్వడం చాలా బాధనిపించింది అని అన్నారు. 10 శాతం కూడా లేని అగ్రవర్ణాలు 10 శాతం రిజర్వేషన్ అనుభవిస్తున్నప్పుడు 60 శాతం పైగా ఉన్న బీసీలు 42 శాతం రిజర్వేషన్లు అనుభవిస్తే వారికి వచ్చే నొప్పి ఏమిటో అర్థం కావడం లేదన్నారు.

## హక్కుల సాధన కోసం బీసీలు ఐక్యంగా పోరాడాలి

**- జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి**



**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 09:**
హక్కుల సాధన కోసం బీసీలు ఐక్యంగా పోరాడాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి పిలుపునిచ్చారు. గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, బీజేపీ మత్స్యకారుల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ లోకబోయిన రమణ ముదిరాజ్, బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు కెపి మురళీకృష్ణ లతో కలిసి దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై హైకోర్టు మధ్యంతర స్టే విధించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు స్టే విధించడం బీసీ సమాజానికి చారిత్రకంగా తగిలిన పెద్ద దెబ్బ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక కుల గణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో తీసుకువచ్చిందన్నారు. అగ్రకులాలకు చెందిన కొందరి రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా జీవో 9ను అడ్డుకునే కుట్ర జరిగిందన్నారు. ఈ విషయంలో అవసరమైతే సుప్రీంకోర్టు వరకు పోరాటం కొనసాగిస్తామని, అంబేద్కర్ ఇచ్చిన ఓటుతోనే ఇలాంటి కుట్రలకు సమాధానం ఇస్తామని అన్నారు. న్యాయ పోరాటంతో పాటు ప్రజా పోరాటం కూడా ప్రారంభిస్తామి ఆయన పేర్కొన్నారు. బీసీల ఐక్యతతోనే బీసీల రిజర్వేషన్లను సాధించుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## మద్యం షాపుల లైసెన్స్ పొందేందుకు దరఖాస్తుల స్వీకరణ



**బషీర్ బాగ్ వెలుతురు 9 అక్టోబర్:**
ధూల్ పేట ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 2025-2027 సంవత్సరానికి మద్యం షాపుల నిర్వహణకు లైసెన్స్ పొందడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ధూల్ పేట ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జె. మధుబాబు ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1 నుండి ప్రారంభమయ్యే రిటైల్ మద్యం షాపుల నిర్వహణకు కొత్త లైసెన్సులను పొందడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. 21 సం వత్సరాల కంటే ఎక్కువ వయసు కలిగినవారు ఎవరైనా ఆసక్తి కలవారు మూడు లక్షల రూపాయలు (నాన్ రిఫండబుల్) DD లేదా చలనా చెల్లించి ఈ నెల18 వ తారీకు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. షాపు కేటాయింపు పొందిన వారికి లైసెన్సు రెండేళ్ల పాటు చెల్లుబాటు అవుతుందన్నారు. గతంలో ఉన్న 12 మద్యం షాపులను 11 కు తగ్గించినందు వల్ల వ్యాపారం మరింత పెరిగే అవకాశం ఉన్నందువల్ల ఈసారి పోటీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మద్యం పాలసీలో దుకాణాల కోసం తమ దరఖాస్తులను సంబంధిత డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఆఫీసర్, హైదరాబాద్ మరియు కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ , ఎక్సైజ్, కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించిన మద్యం దుకాణాల దరఖాస్తులు నాంపల్లిలోని అబ్కారీభవన్ లో నాలుగో అంతస్తులో స్వీకరించబడతాయని ఆయన తెలిపారు.

## కూకట్ పల్లిలో క్రీడా స్ఫూర్తికి కీలక అడుగు..

**- స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివ సేన రెడ్డితో శేరి సతీష్ రెడ్డి భేటీ...**



**కూకట్ పల్లి అక్టోబర్ 9 వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గంలో యువతను క్రీడల వైపు మళ్లించి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి కీలక అడుగు వేశారు. ఈ క్రమంలో, మంగళవారం ఆయన నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు తెలంగాణా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ ఇంచార్జ్ కొత్తకపు శివ సేన రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో క్రీడా కార్యక్రమాలను బలోపేతం చేయడం, యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడం, అలాగే క్రీడా వసతులను మెరుగుపరచడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు శేరి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజపుత్,మేకల మైకేల్, రేష్మ, మస్తాన్ రెడ్డి, కిట్టు, పవన్, శ్రీధర్ చారి, రామక్రిష్ణ రెడ్డి, గిరి నాయుడు, రవాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హౌస్ అరెస్ట్..



**కూకట్ పల్లి అక్టోబర్ 9 వెలుతురు:**
పెంచిన ఆర్టీసీ చార్జీలు తగ్గించాలని కోరుతూ బిఆర్ఎస్ చేపట్టిన చలో బస్ భవన్ ను పోలీసులు అడ్డుకున్నారు. గురువారం కూకట్ పల్లి బస్ డిపో నుంచి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి నిరసన తెలుపనున్న ఎమ్మెల్యే కృష్ణారావు ని ఆయన నివాసంలో కూకట్ పల్లి పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా నిర్వహించబోయిన చలో బస్భవన్ కార్యక్రమాన్ని పోలీసులు నిరోధించడం ప్రజాస్వామ్యానికి భారీ అడ్డుకట్ట అని పేర్కొన్నారు. ప్రజలు అవసరమైనపుడు రాజ్యాంగబద్ధమైన మార్పుల కోసం శాంతియుతంగా తమ హక్కులను వినిపించే హక్కు కలిగి ఉన్నారని, దానిపై నిషేధాలు వేయడం అన్యాయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పరిపాలనకు ఓ ఉదాహరణగా మారిందని, ప్రజలు ఇప్పటికే ఈ ప్రవర్తనను తీవ్రంగా విమర్శిస్తున్నారని తెలిపారు. ఎన్ని నిర్బంధాలు చేసినా ప్రజలకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## కూకట్ పల్లిలో బీఆర్ఎస్ నేతల హౌస్ అరెస్ట్...

**కూకట్ పల్లి అక్టోబర్ 9 వెలుతురు:**
ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ



చేపట్టిన "ఛలో బస్ భవన్ నేపథ్యంలో కూకట్ పల్లి బీఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తు హౌస్ అరెస్ట్ చేస్తున్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా తోపాటు పార్టీ నాయకులు పాతూరి గోపీ, రాజేష్ రాయ్, దినేష్ నాయుడు లను అరెస్ట్ చేసి, కె పి హెచ్ బీ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా సతీష్ సరోరా మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ప్రశ్నలు లేవనెత్తే హక్కును అణగ దొక్కే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని పార్టీ విమర్శించారు. ప్రజల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు.

## రామన్నపేట భవిత సెంటర్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్ సందర్శన.

**- హాజరైన బత్తుల గణేష్**

**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 09**
మండల కేంద్రంలోని భవిత సాహిత్య విద్య వనరుల కేంద్రంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం మనొన్యాయ్ కార్యక్రమంలో భాగంగా లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్ హాజరై లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థులకి కల్పించే వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పరిశీలించి, విద్యార్థులకి, రిసోర్స్ పర్సన్ తో చర్చించి, లీగల్ సెల్ ఉపయోగాలు తెలిపారు. అక్కడ విద్యార్థులకి ఉన్న ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, పెన్షన్, బ్యాంక్ అకౌంట్ లకి సంబంధించి ఉన్న సమస్యలు పరిష్కారం కోరారు. అనంతరం అక్కడి విద్యార్థులకి చేస్తున్న ఫిజియోథెరపీ సౌకర్యం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ రిసోర్స్ పర్సన్ జంగమ్మ, ఫిజియోథెరపీస్ట్ శ్వేత, విద్యార్థులు ఉన్నారు.



## బస్సు చార్జీలకు నిరసనగా బిఆర్ఎస్ పిలుపు మేరకు బస్ భవన్ ముట్టడికి వెళ్లిన అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్




**బషీర్ బాగ్ వెలుతురు 9 అక్టోబర్ :**
భారతీయ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తలపెట్టిన ఛలో బస్ భవన్ కార్యక్రమం లో భాగంగా ఆర్టీసీ చార్జీలు పెంపునుకు నిరసనగా చలో బస్ భవన్ ముట్టడి కార్యక్రమం లో భాగంగా పోలీసులు ముందస్తు గా అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ని ఇంటి వద్దనే అరెస్టు చేసి అంబర్పేట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. భారీగా అంబర్పేట కార్పొరేటర్లు పెద్ద సంఖ్యలో అంబర్పేట పోలీస్ స్టేషన్కు వచ్చిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలుద

## మద్యం దుకాణాల కేటాయింపునకు నోటిఫికేషన్ జారీ చేసిన తెలంగాణ మద్యనిషేధ మరియు ఎక్సైజ్ శాఖ

1. తెలంగాణలోని 2620 రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపునకు నోటిఫికేషన్ జారీ చేయబడింది.
2. లైసెన్స్ వ్యవధి: 1-12-2025 నుండి 30-11-2027 వరకు.
3. 21 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న ఎవరైనా non-refundable దరఖాస్తు రుసుముగా రూ. 3 లక్షలు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు.
4. దరఖాస్తులు దాఖలు చేయడానికి చివరి తేదీ: 18-10-2025
5. సంబంధిత DPEO కార్యాలయాలు మరియు కమిషనర్, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించబడతాయి.
6. రాష్ట్రంలో ఏ మద్యం దుకాణానికైనా కమిషనర్, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కార్యాలయంలోదరఖాస్తు చేసుకోవచ్చును.
7. పూర్తి వివరాల కోసం, దయచేసి సందర్శించండి: https://tgbcl.telangana.gov.in/ts/index.php/site/login

మద్యనిషేధ మరియు ఎక్సైజ్ శాఖ, తెలంగాణ

## మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు హౌస్ అరెస్ట్....



**కూకట్ పల్లి అక్టోబర్ 9 వెలుతురు:**
ఆర్టీసీ చార్జీలను పెంచడంపై బీఆర్ఎస్ ఇచ్చిన 'చలో బస్ భవన్' పిలుపు మేరకు నిరసనకు బయలుదేరనున్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ను కూకట్ పల్లి పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో తాము శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు కూడా లేదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులు అప్రజాస్వామికం అని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్ అని అన్యాయంగా ఆ భారం అంతా పురుషుల మీద పెంచి ప్రజలపై భారం మోపుతుందని వెంటనే పెంచిన బస్సు చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం పోరాడే నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమని పేర్కొన్నారు.

## అకాల వర్షానికి నేలకు ఒరిగిన వరి పంటలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 09**

కొమ్మాయిగూడెం గ్రామంలో 100 నుంచి 200 ఎకరాల నేలకు ఒరిగిన వరి పంటలు అకాల వర్షానికి కోమ్మాయిగూడెం గ్రామంలో రైతులు వరి కోసుకునే సమయంలో గత రెండు రోజుల క్రితం వచ్చిన ఈదుదుగాలులకు అకాల వర్షానికి సుమారు 200 ఎకరాల వరకు నేలమట్టమై ముస రావడానికి సిద్ధంగా ఉన్నాయి. అప్పులు తెచ్చిన రైతు సుమారుగా ఎకరానికి 40,000 ఖర్చు వరకు చేసి పంటపొలం కోసుకునే దశలో వరి పంట నేల కొరకడం ద్వారా దిక్కు తోచని స్థితిలో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తాం ఏవో ఎజాజ్ అలీ ఖాన్



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 09**

ఎవో ఎజాజ్ అలీ ఖాన్ పంట పొలాలను పర్యవేక్షించి నివేదిక తయారుచేసి ప్రభుత్వ దృష్టికి పంపిస్తా రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తాం.

## బిసి లతో చెలగాటం ఆడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**- మాదగోని నరేందర్ గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 09:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దీనిపై తెలంగాణ మంత్రి వర్గ సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ లో ఉన్న బిసి నాయకులు చర్యలు తీసుకోవాలని తెలుగు బిసి ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు మాదగోని నరేందర్ గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసి ప్రజల తో చెలగాటం ఆడుతుందని కాంగ్రెస్ పార్టీలో బిసి మంత్రి మరియు పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు ఏమాత్రం బీసీల గురించి పట్టించుకోకుండా నాటకాలు ఆడుతున్నారని తక్షణమే నిజమైన బిసి బిడ్డలు అయితే ప్రభుత్వంపై పోరాటం చేసి రిజర్వేషన్ వచ్చే విధంగా చూడాలని కోరారు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీల గురించి మాట్లాడితే మాకు ఎక్కడ పదవులు రావాలని నోరు మూసుకొని ఉన్నారు నిజమైన బిసి బిడ్డలైతే ప్రభుత్వంపై పోరాటం చేసి బీసీలకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు

## విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉపేందర్ కు సిపిఎం నివాళి.



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 09**

విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డ్ కూరెళ్ళ ఉపేందర్ చారి మృతికి సిపిఎం రామన్నపేట మండల కమిటి సంతాపం తెలిపింది. పూల మాల వేసి జోహార్లు అర్పించి ఉపేందర్ చారి కుటుంబానికి ప్రభుత్వం పోలీస్ శాఖ ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ సర్పంచ్ మిర్యాల భాస్కర్, గుంజె సైదులు తదితరులు పాల్గొన్నారు.


## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన డాక్టర్ ఎన్ అశోక్.



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 09**

వెల్లంకి గ్రామంలో గోధుమల శివప్ప దంపతుల ఆహ్వానం మేరకు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి డాక్టర్ ఎన్ అశోక్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. శివప్ప శిశువు తరగతి నుంచి పదవ తరగతి క్లాస్ మెంట్ గా మంచి దోస్త్ అని పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. క్లాస్ మెంట్ లందరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి క్లాస్మేట్స్. బండ్ల ఆంజనేయులు, నకిరేకంటి కుమారస్వామి, పున్న కృష్ణ. షేక్ జానీమియా,కందాల శివ శంకర్, కట్ట మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బండి సుధాకర్ నియామకం



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 09:**

సంగారెడ్డి లో జరిగిన తెలంగాణ యునైటెడ్ మెడికల్ , హెల్త్ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు భూపాల్ పాల్గొని ఉద్యోగుల కోసం కార్మికుల కోసం బండి సుధాకర్ చేసిన కృషిని గుర్తించి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారు. బండి సుధాకర్ మాట్లాడుతూ నన్ను నమ్మి ఈ పదవి ఇచ్చినందుకు రానున్న రోజుల్లో ఉద్యోగుల కోసం కార్మికుల కోసం వారికి వచ్చే అన్ని బెనిఫిట్స్ కోసం అహర్నిశలు కృషి చేస్తానని, వారికి ఎలాంటి సమస్యలు వచ్చిన అను నిత్యం వారికి అందుబాటులో ఉంటానని బండి సుధాకర్ తెలిపారు. అనంతరం అధ్యక్షుడు భూపాల్ కు బండి సుధాకర్ ధన్యవాదములు తెలియజేశారు. ఈకార్యక్రమంలో యాదగిరి, సాయిలు, మహిపాల్, ఏలీషా, సుమలత, గోపాల్ , జిల్లా అధ్యక్షులు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

# తేనెటీగల పెంపకం రైతులకు వరం

### జిల్లా ఉద్యాన వన, పట్టు పరిశ్రమల శాఖ జిల్లా అధికారి సి. హెచ్. పండరి...

**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 09:** తేనెటీగల పెంపకం రైతులకు వరంలాంటిదని జిల్లా ఉద్యాన వన, మరియు పట్టు పరిశ్రమల శాఖ జిల్లా అధికారి సి. హెచ్. పండరి పేర్కొన్నారు. గురువారం నాడు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లోని కే వి కే ఆవరణలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు తేనెటీగల పెంపకం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సి హెచ్ పండరి, కేవికే సిటివో వరప్రసాద్, కే వి కె శాస్త్రవేత్తలు స్నేహలత, శైలజ, హేమలత, రమేష్ ఎఫ్ ఆర్ ఎస్ సైంటిస్ట్ నితీష్, సేరికల్చర్ అధికారి శ్రీనివాస్ హెచ్ ఈ వో విట్టల్, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సి హెచ్ పండరి మాట్లాడుతూ తేనెటీగల పెంపకం ద్వారా రైతులు అధిక ఆదాయం ఆర్జించవచ్చుని రైతులను తేనెటీగల పెంపకం పై శిక్షణ ఇస్తూ ఆదిశగా తమ పంట పొల్లాలో తేనెటీగల పెంపకంను చేపట్టెందుకు ప్రయత్నం చేస్తున్నట్లు అయన వివరించారు.రైతులు వ్యవసాయం తో పాటుగా తేనెటీగల పెంపకం పై దృష్టి సారిస్తే, పంట దిగుబడి తో పాటుగా, తేనె అమ్మకం ద్వారా ఆదనపు ఆదాయాన్ని



ఆర్జించవచ్చని అయన సూచించారు. ఇందులో మెళుకువ లను, యాజమాన్య పద్ధతులను తెలియజేసారు. తేనెటీగలలో 20వేల రకాలు ఉండగా, వీటిలో ఎపి స్మెల్లా ఫెరా, ఎపిశెరా రకాలు పెంపకం కు అనువైనవని అయన తెలిపారు. ఇవి బాక్స్ లలో ఫ్రేమ్ లు ఏర్పాటు చేసుకుని వాటిలో నివసిస్తూ, బయటకు తిరిగి తేనె సేకరించి ఇందులోని ఫ్రేమ్స్ లలో తేనె తుట్టెలు పెడతాయి. పొలాలలో తేనెటీగల పెంపకం వల్ల కలిగే లాభాల గురించి రైతులకు శాస్త్రవేత్తలు తెలియజేస్తారని చెప్పారు. తేనెటీగల పెంపకం వల్ల ప్రకృతి సమతుల్యం ఏర్పడుతుందని, ఇటీవల కాలంలో పొలాలలో మోతాదుకు మించి వాడుతున్న రసాయనలు, పురుగు మందులు కారణంగా పంటల ఎదుగుదల కు దోహదపడే మిత్ర పురుగులు నశించిపోయిన ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు పంటల దిగుబడి పెరిగేందుకు తోడ్పడే పరపరాగ సంపర్కం



కోసం తేనెటీగల పెంపకం పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఇందుకు గాను తమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పథకాలు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కెవికే సి టి వో వరప్రసాద్, శాస్త్రవేత్తలు స్నేహలత, శైలజ, హేమలత, రమేష్ లు మాట్లాడుతూ తేనెటీగల బాక్స్ ల మూలంగా తేనెటీగల పెంపకం ను చేపట్టే వారికి నిర్వహణ వ్యయం పెద్దగా లేకపోవడం, ఒకేసారి మాత్రమే తేనెటీగల పెట్టేకు 5500 రూపాయల నుండి 7000 రూపాయల వరకు పెట్టుబడి పెట్టడం వల్ల చిన్న, సన్నకారు రైతులు వీటిని తమ పొలాల్లో ఏర్పాటు చేసుకోవచ్చని, పొలాలలో తేనెటీగల పెంపకం వల్ల పూత దశ లో ఉన్న పంటకు పరపరాగా సంపర్కం జరిగి పంట దిగుబడి పెరగడం తో పాటుగా తేనె సైతం లభించి రైతులకు అదనపు ఆదాయం కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం పట్టుపురుగుల పెంపకాన్ని, మల్బరి తోట ను పొలం లో వేసిన రైతు పొలాన్ని సందర్శించారు.

## స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధం

**- ఎమ్మెల్యే మాణిక్ రావు , డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్....**



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 09:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయమని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ అన్నారు. బుధవారం కోహీర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని స్పష్ట చేశారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని, బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ నుండి ఎవరికైతే పోటీ చేస్తారో వారికి ప్రతి కార్యకర్త అండగా నిలిచి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి జెడ్పీటీసీ మరియు ఎంపీటీసీ స్థానాలను గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు,పాక్స్ చైర్మన్ స్రవంతి అరవింద్ రెడ్డి, సీనియర్ నాయకులు కళిమ్, ఉద్యమకారుడు మున్నీర్ ఉద్దీన్, మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్ , బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.అండ్.బి అధికారుల నిర్లక్ష్యంతో... తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**- ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం...**

**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 09:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నుండి చించోలి వైపు మొగుడంపల్లి మండల కేంద్రానికి వెళ్లే అంతర్రాష్ట్ర రహదారిలో హోతి బి – గోవింద్‌పూర్ గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు రెండు నెలల క్రితం పూర్తిగా ధ్వంసమైందిలిలి. ఈ ఘటనతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ, గత నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా ధ్వంసమైన కల్వర్టు వద్ద నీరు నిలిచిపోయి రహదారిపైకి చేరుతోంది. ఇది వాహనదారులకు ప్రమాదకరంగా మారటమే కాక, పంట పొలాల్లోకి నీరు చేరి రైతులకు నష్టం కలుగుతోంది అని తెలిపారు. ఇప్పటికే ఆర్.అండ్.బి విభాగానికి ఈ విషయాన్ని తెలియజేసినప్పటికీ, డీఈఈ అధికారి కల్వర్టు మంజూరు అయిందని, వెంటనే పనులు ప్రారంభిస్తామన్న మాటను ఇచ్చినా, ఇప్పటికీ కల్వర్టు పనులు మొదలవ్వలేదని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ఆరోపించారు. ఇది రద్దీగా ఉండే ప్రధాన రహదారి. ప్రజా ప్రతినిధులు తరచూ





ప్రయాణించే మార్గం. అయినా అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరం. ఇది అధికార పార్టీ నిర్లక్ష్యానికి నిదర్శనమని తీవ్రంగా విమర్శించారు. తక్షణమే కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, సి.యం. విష్ణువర్ధన్ రెడ్డి, చెంగల్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియ సజావుగా జరగాలి

**- ఎలాంటి ప్రలోభాలు లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ వెలుతురు అక్టోబర్ 09:** స్థానిక సంస్థల ఎన్నికలకు నేటినుండి జిల్లా వ్యాప్తంగా నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో గురువారం జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ హవేలీ ఘనపూర్ మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నోటిఫికేషన్ ప్రక్రియ లో భాగం గా నోటిస్ ప్రదర్శించిన విధానాన్ని అలాగే హెల్ప్ డెస్క్ లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు వారి విధుల పట్ల ఉన్న అవగాహన ను కలెక్టర్ పరిశీలించారు నామినేషన్ స్వీకరణ సమయం లో ఆర్వో, ఏ ఆర్వో ఏమేమి చెక్ చేయాలో క్షుణ్ణంగా కలెక్టర్ వివరించారు .మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తామని చెప్పారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని అభ్యర్థులకు ఏమైనా సలహాలు, సందేహాలు ఉంటే అక్కడ సంప్రదించాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ జరిగే ఈ మూడు రోజులు ఉదయం 10.30 గంటల నుండి నుండి సాయంత్రం 5 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా మెదక్ జిల్లాలో మొదటి దశలో మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలో 10 మండలాల్లో ఎంపిటిసి , జడ్పీటీసీ లకు నామినేషన్ ల ప్రక్రియ ప్రారంభం అయ్యిందన్నారు. మెదక్ జిల్లాలో 523,327 మంది ఓటర్లు ఉండగా అందులో 251,532 పురుషులు,271,787 మహిళ ఓటర్లు ఉన్నారు..



జిల్లాలోమొత్తం 21 జడ్పీటీసీ, 190 ఎంపీటీసీ స్థానాలు ఉండగా... మొదటి దశలో మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 10 మండలాలలో మెదక్, హవేలీ ఘనపూర్ ,రామాయంపేట, నిజాంపేట్, పాపన్నపేట, రేగోడు టేక్మల్ ,అల్లదుర్గం, పెద్ద శంకరం పేట,చిన్న శంకరం పేట 10 జెడ్పీటీసీ స్థానాలు, 99 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ ల ప్రక్రియ మొదలు అయ్యిందనీ తెలిపారు.ప్రతి ఒక్కరూ స్థానిక సంస్థల ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకొని రాష్ట్రంలో మెదక్ జిల్లాలో ఉన్నత స్థానంలో ఉంచాలని ఏలాంటి ప్రలోభాలకు లొగ్గకుండా ఉండాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## ఉత్తమ అంగన్వాడిగా నాగలిగిద్ద మండలం సేరి దామరగిద్ద గ్రామానికి చెందిన నిర్మల



**వెలుతురు నారాయణఖేడ్ అక్టోబర్ 09 :** నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో నాగలిగిద్ద మండలం సేరి దామరగిద్ద గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ నిర్మలను ఉత్తమ అంగన్వాడి టీచర్ గా ప్రశాంత పత్రాన్ని సన్మానించిన ఐసిడిఎస్ పిడి లలిత కుమారి అవార్డు ఇవ్వడం జరిగింది ఈ అవార్డు రావడంతో అంగన్వాడి టీచర్ సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా అధికారులు అంగన్వాడీ టీచర్ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుజాత ఏ సిడిపిఓ సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీచర్ లక్ష్మీనారాయణకు ఘన నివాళి



**వెలుతురు నారాయణఖేడ్ అక్టోబర్ 09 :** నర్సాపూర్ నియోజకవర్గంలో అచ్చంపేట స్కూల్ హిందీ టీచర్ గా విధులు నిర్వహించిన లక్ష్మీనారాయణ టీచర్ ఇటీవల హార్ట్ ఎటాక్ తో మరణించగా దశదినకర్మ, సంతాప సభ కార్యక్రమాన్ని నర్సాపూర్ లోని క్లాసిక్ గార్డెన్లో గురువారం నిర్వహించగా నారాయణఖేడ్ పట్టణ పద్మశాలి కుల బాంధవులు హాజరై ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీనారాయణ టీచర్ గా అనేక గొప్ప కార్యక్రమాలు నిర్వహించి,ఎందరో స్టూడెంట్స్ ని ఉన్నత శిఖరాలకు చేర్చేలా ప్రోత్సహించిన గురువుగారి మరణం తీరనిలోటని చెప్పారు. భౌతికంగా లక్ష్మీనారాయణ టీచర్ మన మధ్య లేకున్నా అతని ఆలోచనలు, ఆశయాలు, జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మాకు వెన్నంటే ఉంటాయని చెప్పారు వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి జీవితంలో మనోధైర్యం కలిగేలా భగవంతుడు ఆశీర్వదించాలన్నారు.

## జిల్లాకు చేరుకున్న స్థానిక సంస్థల ఎన్నికల సాధారణ, వ్యయ పరిశీలకులు



**మెదక్ వెలుతురు అక్టోబర్ 09:**



స్థానిక ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లాకు సాధారణ పరిశీలకులు వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఐఏఎస్,వ్యయ పరిశీలకులు శ్రీనివాస్ బాబు లు మెదక్ జిల్లాకు చేరుకున్నారు. వారికి స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్ పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు. వారు ఇరువురు జిల్లాలో స్థానిక సంస్థల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయ లెక్కలు, ఎన్నికల విధానాన్ని తెలుసుకోనున్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

**- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళి కృష్ణ..**



**కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 09:**
రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళీకృష్ణ మండిపడ్డారు. గురువారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ కి ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యే అవకాశం ఉందని, ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉండడంతో రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో కాంగ్రెస్ సర్కార్ పనిచేయడం లేదని , కేవలం కోర్టుల్లో హడావిడి చేస్తూ, అసలు అంశాన్ని పక్కదోవ పట్టించే రాజకీయాలను కాంగ్రెస్ చేస్తుందని ఆయన ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్ పార్టీ ముందు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల గందరగోళంపై కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ విషయంలో ప్రజల్ని నమ్మించి మోసం చేసేందుకే కోర్టుల వద్ద మంత్రులు హడావిడి చేస్తున్నారని, నిన్న హైకోర్టు వద్ద మంత్రుల హడావుడి సినిమా హైడ్రామను తలపించిందనీ ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ను నిర్వహించాలనే ఆలోచన కాంగ్రెస్కు లేదని , పార్టీ పరంగా ఎన్నికల ప్రక్రియను ఇంతవరకు ప్రారంభించనిచని విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జులు నాయకులకే ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్నాయన్నారు. ఎన్నికలు జరగవని వారి పార్టీ క్యాడర్ కు కాంగ్రెస్ నాయకులే చెప్తున్నారని, కోర్టులో కేసులు వేయించింది కాంగ్రెస్ పార్టీ ఫీజులు చెల్లించింది కాంగ్రెస్ నాయకులే నని ఆయన ఆరోపించారు.

## 2లక్షల లంచం డిమాండ్‌తో దొరికిపోయిన తాసిల్దార్



**నల్లగొండ,అక్టోబర్9( వెలుతురు):**
నల్లగొండ జిల్లా చిట్యాల మండల తహసీల్దార్ కృష్ణ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. గుండ్రంపల్లి గ్రామ పరిధిలోని వ్యవసాయ భూమికి సంబంధించన మ్యూటేషన్ కోసం రూ.2లక్షలు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. తహసీల్ కార్యాలయంలో వ్యూహం ప్రకారం మాటువేసిన ఏసీబీ అధికారులు గురువారం తహసీల్దార్ గుగులోత్ కృష్ణా , మరో ప్రైవేట్ వ్యక్తి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2 లక్షల నగదును స్వాధీనం చేసుకుని నాంబర్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని వెల్లడించారు. ఎవరైనా ప్రభుత్వ సిబ్బంది లంచాలకు పాల్పడితే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

## బిసిలను 42శాతం పేరుతో కాంగ్రెస్ మోసం

**- 50ఏళ్లుగా కాంగ్రెస్ బడుగులకు వ్యతిరేకమే**

**- మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్**



**సూర్యాపేట,అక్టోబర్9( వెలుతురు):**
స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో పరోక్షంగా మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని మాజీ రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత 50 సంవత్సరాలుగా బీసీలకు, బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకమన్నారు. కోర్టులో జీఓ 9 నిలబడదని తెలిసి కాంగ్రెస్ ప్రభుత్వం నటించిందన్నారు. ఆర్టికల్ 9 సవరించి పార్లమెంట్‌లో అనుమతి వస్తే తప్పా ఇది సాధ్యం కాదని బీఆర్ఎస్ మొదటి నుంచి చెబుతూనే ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లు ఇచ్చామని, ఏదో పోరాడమని చెప్పుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నటించిందన్నారు. కోర్టు స్థానిక సంస్థల నోటిఫికేషన్ నిలిపివేసిందని, దీనికి ప్రధాన ముద్దాయి కాంగ్రెస్ అన్నారు. ఆరూ గ్యారంటీల మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో బీసీల మనోభావాలను, ఆత్మ గౌరవాన్ని అగౌరవ పరిచిందన్నారు. నోటిఫికేషన్ వెలువడడంతో ఎంతో మంది బీసీ అభ్యర్థులు డబ్బులు పోగొట్టుకున్నారని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. బీఆర్ఎస్ మొదటి నుంచి చెబుతున్నట్లుగానే 42 శాతం రిజర్వేషన్ల సాధనకు పోరాడుతుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు.

## పేదల కట్టడాలపైనే హైడ్రా దృష్టి

**- పెద్దల కట్టడాల జోలికి వెళ్లదా**

**- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి**



**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):**
హైడ్రా ధనవంతుల కట్టడాలను కూల్చడం లేదని.. కేవలం సామాన్యుల ఇళ్లను కూలుస్తోందని కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైడ్రా కూల్చడం తప్ప ఇప్పటివరకు చేయగలిగింది ఏం లేదన్నారు? అన్ని అనుమతులు తీసుకుని కట్టుకున్న ఇళ్లను కూడా కూలుస్తున్నారని గుర్తు చేశారు. చెరువులు, కుంటలను మొత్తం కబ్జాలు చేస్తున్నారన్నారు.. ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న వారికి కబ్జా భూములకు సైతం అనుమతిలిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములు కబ్జా ఆక్రమణలు, నిర్మాణాలపై హెచ్ఎండీఏ, రేరాకు సాక్ష్యాలతో సహా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇదే అంశంపై అసెంబ్లీలో కూడా పలుమార్లు ప్రస్తావించానన్నారు. హైడ్రా కూల్చివేతల పాపం అధికారులదే.. ప్రభుత్వం మమ్మల్ని ఏమీ చేయలేదని ప్రభుత్వ అధికారులు విర్రవీగుతున్నారని మండిపడ్డారు. హైడ్రా తీరు, కబ్జాలతో తాను వేసిన రిట్ పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. కౌంటర్ దాఖలు చేయమని ప్రభుత్వానికి ఆదేశాలు ఇస్తూ హైడ్రా, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసిలకు నోటీసులు జారీ చేయమని చెప్పారు. విచారణను హైకోర్టు 30 వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిపారు.

## 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

**- బిఆర్ఎస్, బిజెపిలకు చిత్తశుద్ధి లేదన్న పిసిసి చీఫ్**

**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):**
బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. బీసీలకు మేలు చేయడాన్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు హైకోర్టులో ఇంప్లీడ్ కాలేదన్నారు. ఈ పార్టీల నేతలు చరిత్రహీనులుగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో మరోమారు చర్చించి ముందుకు వెళతామని అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూడా బిఆర్ఎస్ పార్టీదే గెలుపు

**-బీజేపీ నుంచి పలువురు కీలక నాయకుల బిఆర్ఎస్ లో చేరిక...**





**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 09:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరసంఘం మండలానికి చెందిన ముఖ్య నాయకులతో కార్యకర్తలతో బుధవారం స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు బట్ట బయలు చేస్తామని మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం మరోసారి ప్రజలు మోసపోకుండా వారి మోసాలు ప్రజలకు తెలిసే విధంగా ప్రతి ఇంటికి వెళ్ళి నాయకులు కార్యకర్తలుకు తెలియజేయాలనీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం బర్దిపూర్ గ్రామ మాజీ సర్పంచ్, బిజెపి నాయకులు కృష్ణ , ఎల్లన్న, నాగన్న మాజి టెంపుల్ డైరెక్టర్, బస్వరాజ్ తదితరులు బి ఆర్ ఎస్ పార్టీ లోకి చేరారు. వారికి ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం లు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల మాజి సర్పంచ్ లు ఎంపీటీసీ లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 42శాతం బిసి రిజర్వేషన్ లపై హైకోర్టు స్టే సబబు కాదు

**- బహుజన సమాజాన్ని అణిచివేసేందుకు అగ్రవర్ణ ఆదిపత్యాల కులాల కుట్రలు**

**- 10శాతం ఈడబ్లుయస్ రిజర్వేషన్ కోటాతో 60శాతం సుప్రీంకోర్టు సీలింగ్ దాట లేదా**

**- సమాజం లో 60 శాతం బిసి లు ఉండి 42శాతం రిజర్వేషన్ల పై ఎందుకు ఈ కుట్రలు**

**- జక్కే వీరస్వామిగౌడ్ రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము**



**జమ్మికుంట వెలుతురు అక్టోబర్ 09:**
తెలంగాణ రాష్టంలో 60 శాతం ఉన్న బిసిలను78 ఏళ్లుగా అన్ని రంగాల్లో అణిచివేతకు గురి చేస్తూ విద్య వైద్య ఉద్యోగం ఉపాధి రంగాలతో పాటు రాజకీయ రంగంలో జనాభా నిష్పత్తి ప్రకారం వనరులు రాకుండా రాజకీయ అధికారం లేకుండా స్వతంత్ర భారత దేశంలో అణిచివేసేందుకు కొనసాగుతున్న కుట్రలో భాగమే అని బీసీ కులాల పోరాటాల ఫలితంగా 42 శాతం తో బిసిలకు రాష్ట ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ తెచ్చిందని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడసంఘము రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ అన్నారు.ఈ రోజు రాష్ట హైకోర్టు ఇచ్చిన తీర్పు చూస్తే బీసీ రిజర్వేషన్ పై జి ఓ ఇచ్చింది రెడ్డి ప్రభుత్వం అడ్డుకుంటుంది రెడ్డి జాగృతి అనేది స్పష్టంగా అర్థం అవుతుందని ఇప్పటికైనా ఈ అగ్రవర్ణ పార్టీలకు చెంచాలుగా మారిన కొందరు బీసీ నాయకులు సోయి తెచ్చుకోవాలని వీరస్వామిగౌడ్ అన్నారు. రాష్ట ప్రభుత్వం జివో 9 ని తెచ్చిన అది నిలబడదుఅని రాజకీయ పునరేకీకరణ ద్వారా మాత్రమే సాధ్యం అని తెలిసిన కాలయాపన చేస్తూ అట్టి రిజర్వేషన్ పై హైకోర్టులో స్టే రావడానికి కారణం పాలక కాంగ్రెస్ తో పాటు ఈ దోపిడీ అగ్రవర్ణ ఆధిపత్య పార్టీ లైన బీజేపీ బిఆర్ఎస్ పార్టీల పాత్ర ఉందని ఇది బహుజన బీసీ సమాజం యొక్క ఆత్మగౌరవం పై సాగుతున్న దాడి అని జక్కే వీరస్వామిగౌడ్ మండి పడ్డారు బిసి రిజర్వేషన్ 42శాతం రాజ్యాంగం లోని 9 వ షెడ్యూల్ లో చేర్చితేనె రక్షణ ఉంటుంద%శీ%ని తెలిసిన ఈ దోపిడీ అగ్రవర్ణ పాలక ప్రతిపక్ష పార్టీలకు చీమ కుట్టినట్లుగా లేకుండా వ్యవహారించాయని ఈ కుట్రల ఫలితమే హైకోర్టు స్టే అని అందుకే రాబోయే రోజుల్లో బీసీ సమాజం ఈ అగ్రవర్ణ పార్టీల కుట్రలు తెలుసుకొని ఆ పార్టీల జెండాలు మోస్తు జై కొట్టటం మానుకోవాలని వీరస్వామిగౌడ్ అన్నారు.

## బోల్తాపడ్డ బొలెరో.. టమాటాల కోసం ఎగబడ్డ జనం

**సంగారెడ్డి,అక్టోబర్9( వెలుతురు):**
సంగారెడ్డి జిల్లా కంది మండలంలో రోడ్డు ప్రమాదం జరిగింది. టమాటాల లోడ్‌తో వెళ్తున్న బొలెరో వాహనాన్ని డీసీఎం ఢీ కొట్టింది. దీంతో బొలెరోలోని టమాటాలు రోడ్డుపై పడ్డాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు, స్థానికులు ఎగబడి టమాటాలను సంచుల్లో తీసుకెళ్లారు. ఈ ఘటనలో బొలెరో డ్రైవర్‌కు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలు

**- బిసి రిజర్వేషన్లపై కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలను ప్రదర్శించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కేటీఆర్ ఇటీవల ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన పేర్కొన్నారు, ఇన్నాళ్లపాటు అడ్డగోలు విధానాలతో 42 శాతం హామీను నిర్ధారించకుండా నిలిపి, రేవంత్ రెడ్డి బీసీలను దారుణంగా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.కేటీఆర్ ప్రకారం, కాంగ్రెస్ పార్టీ న్యాయస్థానంలో నిలబడని జీఓ ద్వారా బీసీలకు హామీ ఇచ్చినట్లు మభ్యపెట్టింది. కేంద్ర ప్రభుత్వంలో బీజేపీ కూడా వెన్నుపోటు పొడిచిన నేపథ్యంలో, ఎన్నికల సమీపంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మోసంని హైకోర్టు ఆపింది. కేటీఆర్ చెప్పారు, కాంగ్రెస్ పార్టీ తనపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను ఎదుర్కోలేక, ఎన్నికల వాయిదా కోసం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయ ప్రయోజనానికి వాడుకుంది. ఈ విధానం ద్వారా బీసీ లకు చెల్లించాల్సిన హక్కులు దుర్వినియోగం అయ్యాయని ఆయన దృష్టి సారించారు. కనీసం ప్రజా వ్యతిరేకత ఎదుర్కోవలసిన పరిస్థితిని సృష్టించిన కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిన గుణపాఠాన్ని తప్పనిసరిగా ఎదుర్కోవాల్సి ఉంటుంది అని కేటీఆర్ హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల చర్చను మళ్లీ చురకగా వేశాయి, ఎన్నికల ముంగిట కాంగ్రెస్ పార్టీ పద్ధతులు , బీసీ సమూహాలపై గుండెపోటును రేకెత్తిస్తున్నాయి.

# బీసీలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్

**- జివో ఇస్తే నిలవదని తెలిసీ స్థానిక ఎన్నికల స్టంట్**

**- 42శాతం రిజర్వేషన్లకు ఎలా చట్టబద్ధత వస్తుందో తెలియదా**

**- ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి**

**- మాజీమంత్రి గంగుల కమలకార్ డిమాండ్**



**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):**
రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మరోసారి మోసం చేసిందని మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కలసి ఆయన మాట్లాడారు. బీసీల రిజర్వేషన్ జీఓ ద్వారా సాధ్యం కాదని, రాజ్యాంగ సవరణ జరిగితేనే ఫలితం ఉంటుందని ప్రతి అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టంగా చెప్పామని పేర్కొన్నారు. ఈ విషయంలో తమిళనాడు వెళ్లి కూడా అధ్యయనం చేసి వచ్చి వివరించామన్నారు. బీసీలను అవమానం చేసేలా ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. జీఓ న్యాయస్థానంలో నిలబడదని సీఎం, మంత్రులు, అందరికీ తెలుసని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు జరపాల్సిందేనని డిమాండ్ చేశారు.బీహార్, మహారాష్ట్ర ప్రభుత్వాలు చేసిన తప్పిదాలు చేయవద్దని కోరారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాకే బీసీ రిజర్వేషన్లు పెంచుతామన్న రేవంత్ రెడ్డి జీవో ఎందుకు ఇచ్చారు. 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని జీఓ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. బీసీలు ఏం చేస్తారు లే అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెల్లని జీవో ఇచ్చిందని ఆరోపించారు. 1992లో తమిళనాడు సీఎం జయలలిత, ఎమ్మెల్యేలను ఢిల్లీ తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్ల కోసం భీష్మించి కూర్చోవడంతో కేంద్రం దిగివచ్చి రాజ్యాంగ సవరణ చేయడం వల్ల తమిళనాడులో బీసీలకు రిజర్వేషన్లు పెరిగాయని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్ల కోసం రేపే ఢిల్లీ వెళ్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు.42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది హెచ్చరించారు.ఎన్నికలకు తొందర లేదు, రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే నిర్వహించాలన్నారు.చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి ఢిల్లీకి కదలాలని, రిజర్వేషన్ల అంశం తేలే వరకు హైదరాబాద్ రావద్దని సూచించారు. 56 సార్లు సొంత పనుల కోసం ఢిల్లీ వెళ్లిన సీఎం బీసీల కోసం ఒక్కసారి ఢిల్లీ వెళ్లి పోరాడాలని సూచించారు. రాహుల్ గాంధీని ఖుషీ చేసేందుకు, పదవులు కాపాడుకునేందుకు కాంగ్రెస్ నేతలు స్టంట్ చేస్తున్నారని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు.రాష్ట్రపతిని కలవకుండానే ఢిల్లీలో ధర్నా చేసి హంగామా చేశారని ఆరోపించారు.చట్టం ప్రక్రియ పూర్తి కాకముందే జీవోఎలా తెస్తారని ప్రశ్నించారు.బీహార్‌లో ఓటర్లను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.రాహుల్ గాంధీ కోసం తెలంగాణలో బీసీలను బలి పెట్టి రోడ్లపైకి తీసుకొచ్చారని ఆరోపించారు.స్టే వస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెప్తూ వచ్చారు.హైకోర్టులో కేసు వేసింది కాంగ్రెస్ నేతలేనని పేర్కొన్నారు. ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డెడ్ అనేలా కాంగ్రెస్ వ్యవహరించిందని రవిచంద్ర, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారం కోసం బీసీ రిజర్వేషన్లను ఉపయోగించుకుందని విమర్శించారు. అమలు కాదని తెలిసి కూడా మోసపూరిత జీవో తీసుకొచ్చి ఆగం చేశారని మండిపడ్డారు. బీసీల ఆగ్రహ జ్వాలలో కాంగ్రెస్ కూలిపోవడం ఖాయమని పేర్కొన్నారు. బీసీల నోట్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మన్ను కొట్టిందని,అంబేద్కర్ రాజ్యాంగం తమకు పట్టదు అన్నట్లుగా ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని అన్నారు.

## జూబ్లీహిల్స్‌పై బిజెపిలో బొంతు పేరు

**- ఎంపి అర్వింద్ కీలక ప్రతిపాదన**



**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థిపై బీజేపీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ నేత బొంతు రామ్మోహన్ పేరును తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావుకు ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రతిపాదించారు. బొంతు రామ్మోహన్‌ను పార్టీలోకి తీసుకుని జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలని.. ఆయన కోరారు. బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల మేనేజ్‌మెంట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. బొంతు రామ్మోహన్‌కు బ్యాక్‌గ్రౌండ్ ఉందని ఎంపీ అర్వింద్ స్పష్టం చేశారు. అనంతరం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేపై అర్వింద్ స్పందించారు. బీసీలపై సీఎం రేవంత్ కపట ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. బీసీల ఆత్మగౌరవంతో రేవంత్ ఆడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ సవరణ చేయకుండా బిల్లు ఉంటుందా..? అర్వింద్ ప్రశ్నించారు.

### తప్పులను కప్పిపచ్చుకునే యత్నం

**సిఎం రేవంత్‌పై అర్వింద్ ఫైర్**

సిఎం రేవంత్ రెడ్డి బీసీ రాజకీయాలను ఉపయోగించి దద్దమ్మ పాలనను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ ఎంపీ అరవింద్ ధర్మపురి ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఒక విధంగా మాటలు చెప్పి, తర్వాత మరో విధంగా ప్రవర్తించడం రేవంత్ రెడ్డికి కొత్త విషయమేమీ కాదు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ తెలంగాణ రాజకీయాలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బిసి రిజర్వేషన్ల విషయంలో ఎందుకు సక్రమంగా వ్యవహరించలేదని అరవింద్ ప్రశ్నించారు, కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్‌ను లోపల ఎందుకు ఉంచలేదు, కేటీఆర్‌ను లోపల ఎందుకు ఉంచలేదు, కవిత రాజీనామాను ఎందుకు ఆమోదించకపోతున్నారని ప్రశ్నించారు. హరీష్ పాల వ్యాపారం, సంతోష్ టానిక్ సంబంధిత అంశాలను, అలాగే కల్వకుంట్ల కుటుంబంతో చేసిన ఒప్పందం బయటకు రాకుండా చేయడానికి రేవంత్ బీసీలను రాజకీయ వ్యూహంగా వాడుతున్నారని ఆయన ఆరోపించారు. మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేదు. తమిళనాడులో తెచ్చుకున్నప్పుడు కూడా రేవంత్ కు తెలియలేదు. ఇప్పుడు బీసీలను రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఆడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

## స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం

**- మైండ్ అప్లై చేయని నేతలు: రామ్‌చందర్ రావు**

**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):**
బీసీ రిజర్వేషన్లపై స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌లకు బీజేపీ మద్దతు పలుకుతోందని స్పష్టం చేశారు. బీసీల అంశాని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం వాడుకుంటోందని విమర్శించారు. గవర్నర్‌కి పంపిన తర్వాత బిల్లు కోసం 3 నెలల సమయం ఉంది.. ఎందుకు తొందర పడుతునారని సూచించారు. బిల్లు ఆమోదానికి 3 నెలల సమయం ఉండగా ఎందుకు బిల్లు తెచ్చారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందని రామ్‌చందర్ రావు నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు కాబట్టే.. ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుందని మాట్లాడుతారు తప్పు.. కనీసం రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ నేతలు మైండ్ అప్లై చేశారా.. అని ఎద్దేవా చేశారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ఇచ్చిన బాధ్యత మీది. ఆర్డినెన్సు తెచ్చింది మీరు.. బిల్లు తెచ్చింది మీరు.. కానీ బీజేపీనీ అంటునారని రామ్‌చందర్ మండిపడ్డారు. మీరిచ్చిన హామీని మీరు అమలు చేయకుండా బిజెపిపై విమర్శలు ఎలా చేస్తారని అన్నారు.

## రసాయన ఎరువుల వినియోగం తగ్గించండి

పరిరక్షణతోపాటు ఆరోగ్యపరమైన, ఆర్థికపరమైన ప్రయోజనాలు రైతులకు వివరించాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో మార్పులు సమర్థవంతంగా అమలు కావాలంటే అక్కడి సిబ్బందికి పూర్తి అవగాహన ఉండేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. భూసారం పెంపు కోసం ఉపయోగించే పోషకాలలో ఉన్న లోపాలను సవరించి, తదుపరి ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.రైతు సేవా కేంద్రాలను రీ-ఓరియంటేషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. రైతులకు సేవలందించేలా రైతు సేవా కేంద్రాలను తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ సేవల విషయంలో ఇవి కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. మంచి పోషక విలువల ద్వారా భూసారం పెంచాలి. ఉత్పాదకత పెంపునకు కృషి చేయాలి. 2026 ఖరీఫ్ సీజన్‌లో సేంద్రియ సాగు చేసేలా రైతుల్లో అవగాహన పెంచాలి. రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి. ప్రకృతి సేద్యం ద్వారా కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలి. పోషకాల విషయంలో లోపాలను సవరించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయ రంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. రైతుల సంక్షేమం, ఉత్పాదకత పెంపు, సేంద్రీయ సాగు ప్రోత్సాహం వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. రైతు సేవా కేంద్రాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రైతు సేవా కేంద్రాలు రైతులకు అన్ని రకాల ప్రభుత్వ సేవలు, సాంకేతిక సహాయం అందించే కేంద్రాలుగా మారాలని ఆయన సూచించారు. రీ-ఓరియంటేషన్ ప్రక్రియ ద్వారా ఆ కేంద్రాలను పునర్వ్యవస్థీకరించి, రైతులకు మరింత సులభతరం చేయాలని తెలిపారు. భూసారం పెంపు దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంచి పోషక విలువలతో పంటల ఉత్పాదకతను పెంచడం ద్వారా రైతుల ఆదాయాన్ని మెరుగుపరచాలని ఆయన అన్నారు.

## ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తాం

బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈ నెల 14న సమావేశం ఉందని గుర్తు చేశారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈనెల 14న సమావేశం నిర్వహిస్తామని, అలానే ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఇక పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..' రూ.323 కోట్లతో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలం ఉంది. ఉప్పాడ-కొణపాక మధ్య తీరరక్షణ పనులు ప్రారంభించాం. పరిశ్రమల వ్యర్థాల శుద్ధిపై మూడు విడతల్లో పరిశీలిస్తాం. మత్స్యకారులు ఎక్కడికి చెబితే అక్కడికి మూడ్రోజుల్లో వస్తాను. వ్యర్థాలు ఎక్కడ కలుస్తున్నాయో.. అక్కడికే బోటులో వెళ్తాను. ప్రజలను వంచించాలని నాకు ఎప్పుడూ ఉండదు. ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు రాజకీయాలు వదిలేసి వెళ్లిపోతాను. 100 రోజుల సమయం ఇస్తే.. కాలుష్యం తగ్గింపుపై ప్రణాళిక రూపొందిస్తాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడలోని కలెక్టరేట్ లో ఉప్పాడ ప్రాంతానికి చెందిన మత్స్యకార ప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సమావేశంలో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉందన్నారు. పరిశ్రమలకు వ్యతిరేకం కాదని మత్స్యకారులు చెబుతున్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్యసంపద తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు. వ్యర్థాలను శుద్ధి చేయకుండా వదలడం వల్ల మత్స్యసంపద దెబ్బతింటుందని చెబుతున్నారు. ఈ సమస్యను మనమంతా కలసి పరిష్కరించుకుందామని హామీ ఇచ్చారు.

## సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు. ఆ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వమే. మహిళలకు ఉచిత బస్సు కల్పించి.. పురుషులకు రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంపై టికెట్ ధరల భారం పెరిగింది. ఆర్టీసీ బస్సు పాసుల ధరలు 25 శాతం పెంచారు. మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీని తరిమేశారు. మెట్రో, ఆర్టీసీ లేకుండా మొత్తం ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ అన్నారు. అనంతరం బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి భారత రాష్ట్ర సమితి నేతలు వినతిపత్రం అందజేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు తదితరులు వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు గులాబీ నేతలను గృహనిర్బంధం చేసారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే వివేకానంద గౌడ్, శంభీర్ పూర్ రాజు, సాయిబాబా తదితరులను కూడా గృహనిర్బంధం చేశారు. ఇక మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని చలో బస్ బవన్ కార్యక్రమానికి బయలుదేరుతున్న సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. అంతేకాకుండా... బీఆర్ఎస్ బస్ భవన్ పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్ వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక స్టేలు ఇవ్వలేదు

**- తాజాగా హైకోర్టు స్టేపై ఎంపి మల్లు రవి**



**న్యూఢిల్లీ,అక్టోబర్9( వెలుతురు):**
ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత సుప్రీంకోర్టుగాని, హైకోర్టుగాని స్టే ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి తెలిపారు. గతంలో సుప్రీంకోర్టు మూడు నెలల్లోగా రాష్ట్రపతి, గవర్నర్ బిల్లుకు ఆమోదం తెలపకపోతే.. ఆమోదం పొందినట్టుగా భావించాల్సి ఉంటుందని చెప్పిందని గుర్తుచేశారు. పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్లు ఇవ్వడంతో చాలామంది నామినేషన్లు వేశారని పేర్కొన్నారు. ఎన్నికలు పెట్టకపోవడంతో పంచాయతీకి రావాల్సిన నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి రావడం లేదని స్పష్టం చేశారు. చట్టం ప్రకారం బీసీ రిజర్వేషన్లు చేశామని మల్లు రవి తెలిపారు. అసెంబ్లీలో పెట్టామని, అన్ని పార్టీలు కూడా మద్దతు తెలిపాయని పేర్కొన్నారు. బీసీలు 56 శాతం ఉన్నారని రిపోర్ట్ వచ్చిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం 10శాతం వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిందని చెప్పారు. 50? సీలింగ్ అప్పుడే దాటిందని అన్నారు. హైకోర్టు స్టే ఇవ్వడం ప్రజాస్వామ్య వ్యవస్థను పక్కన పెట్టినట్టు గుర్తించాల్సిందే అని వెల్లడించారు. రిజర్వేషన్లపై జడ్జిమెంట్ రావడం అంటే ప్రజాస్వామ్యం గురించి చాలా లోతుగా అసెంబ్లీలో, పార్లమెంట్లో చర్చ జరగాలని ఆయన సూచించారు. న్యాయ వ్యవస్థను గౌరవిస్తున్నామని ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని రక్షించే వ్యవస్థ న్యాయవ్యవస్థ అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత శాస్త్రీయంగా తెలంగాణలో కులగణన చేశారని తెలిపారు. బీసీ కులగణన ప్రతి కుటుంబ ఆర్థిక, రాజకీయ, సామాజిక స్థితులు తెలుసుకున్నారని పేర్కొన్నారు. హైకోర్టు తీర్పు దానికి అడ్డుకట్ట వేసినట్లైందని అసహనం వ్యక్తం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించి ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న దానిపైన ఆలోచన చేస్తామని ఆయన వివరించారు. రాష్ట్రంలో 42? రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీ మల్లు రవి ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ఉద్యాన అభివృద్ధి ప్రణాళిక-2035'ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 09:**
శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం రూపొందించిన 'తెలంగాణ రాష్ట్ర ఉద్యాన అభివృద్ధి ప్రణాళిక-2035'ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఉద్యాన పంటల ఉత్పత్తిని పెంచేందుకు 2035 వరకు అనుసరించాల్సిన లక్ష్యాలను ఈ ప్రణాళికలో నిర్దేశించారు. వచ్చే పది సంవత్సరాలలో అనుసరించాల్సిన అభివృద్ధి ప్రణాళిక ఇది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఈ ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ డి. రాజిరెడ్డి మరియు అధికారులు పాల్గొన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో 1.32 లక్షల ఎకరాల్లో పండ్ల తోటలు, 2.45 లక్షల ఎకరాల్లో కూరగాయల పంటల విస్తీర్ణం, దిగుబడులు, ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా ప్రణాళికలో నిర్ధేశించారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో రూ. 921.40 కోట్లు సాగు పెట్టుబడిగా, అలాగే రూ. 942.50 కోట్లు డ్రిప్ కోసం పెట్టుబడిగా కేటాయిస్తే, ఒక్క రూపాయి పెట్టుబడికి నాలుగు రూపాయల లాభం పొందే అవకాశం ఉందని ప్రణాళిక పేర్కొంది. ఉద్యాన విశ్వవిద్యాలయం రూపొందించిన రకాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రస్తుత విస్తీర్ణంలో అమలు చేయడం వల్ల ఏటా రూ. 1,341 కోట్ల ఉత్పత్తి విలువను సాధించవచ్చని అంచనా వేసింది. వివిధ పంటల్లో మిగులు, ఉత్పత్తి లోటు ప్రాతిపదికగా కార్యాచరణను అమలు చేయాలని, మిగులు ఉత్పత్తి ఉన్న పంటలు, లోటు ఉత్పత్తి ఉన్న పంటలు గుర్తించి, వాటికి అనుగుణంగా విస్తీర్ణం పెంచడం, ఉత్పాదకత సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం, పంట యాజమాన్యం, మార్కెటింగ్ వంటి అంశాలను ప్రణాళికలో సమగ్రంగా వివరించారు.



### ప్రణాళికలోని ప్రధాన అంశాలు

#### విస్తీర్ణం పెంచడం

పండ్లు, కూరగాయలలో విస్తీర్ణం పెంచడానికి అనువైన జిల్లాలను నేల స్వభావం, వాతావరణ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని ఉద్యాన విశ్వవిద్యాలయం ఎంపిక చేసింది.
పండ్ల పంటలలో జామ, బొప్పాయి, అరటి, సపోటా, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ (కమలం పండు). ద్రాక్ష, ఖర్జూరం అంజీర్, నేరేడు, ఉసిరి మరియు సీతాఫలం 1.32 లక్షల ఎకరాలలో 2030 వరకు అనువైనవిగా నిర్ధారించిన జిల్లాలలో విస్తీర్ణం పెంచుకోవచ్చు. కూరగాయలలో 2030కు 2.45 లక్షల ఎకరాలలో అనువైనవిగా నిర్ధారించిన జిల్లాలలో టమాటో, వంగ, క్యారెట్, క్యాబేజ్, దోస, కాలిఫ్లవర్, ముల్లంగి, ఉల్లి, ఆలుగడ్డ, ఆకుకూరలు, బీర, సొర, మిరప, బెండ, కాకర మరియు చిక్కుడు పంటల విస్తీర్ణం పెంచడానికి కృషి చేయాలి. ఆఫ్ సీజన్ కూరగాయలు పెంపకంపై విశ్వవిద్యాలయం తయారు చేసిన ప్రణాళిక అమలుపరచాలి. సంవత్సరం పొడుగునా కూరగాయల లభ్యతకు, వివిధ వ్యవధుల్లో కూరగాయల సాగు, షేడ్ నెట్లో, రక్షిత వసతులలో కూరగాయలు పెంచడం వంటి పద్ధతులను అవలంబించాలి.

#### ఉత్పాదకత పెంచడం

ఉద్యాన విశ్వవిద్యాలయం పెంపొందించిన సాంకేతికతను పండ్లు, కూరగాయలు, ఔషధ మరియు సుగంధ ద్రవ్యాల పంటలలో అమలుపరిచి అధిక దిగుబడి పొందేందుకు ప్రయత్నం చేయాలి. పంట నష్టాలను తగ్గించడానికి వాతావరణ ఆధారిత సూచనలు సమయానుకూలంగా విడుదల చేయాలి. ప్రతి మండలంలో వ్యవసాయ యంత్రాల కొరకు కనీసం ఒక కస్టమ్ హైరింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం ద్వారా రైతులు సకాలంలో సాగు పనులు పూర్తి చేయగలిగి నష్టాలను తగ్గించు కోగలుగుతారు. ఉద్యాన అధికారులు, విస్తరణ అధికారులు, శాస్త్రవేత్తలు మరియు రైతులు నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలి.

#### ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంచడం

కోతానంతర పంట యాజమాన్యం కోత అనంతరం పంట నష్టం తగ్గించడానికి కావలసిన శీతల నిల్వ గిడ్డంగులు, పండ్లను మాగబెట్టే కేంద్రాలు, నిల్వ వసతులతో మార్కెటింగ్ యార్డ్, శీతల రవాణా వంటి మౌలిక వసతులు కల్పించాలి. ఉల్లి పండించే ప్రాంతాలలో తక్కువ ఖర్చుతో నిల్వ సదుపాయాలు కల్పించాలి. ఎగుమతులు ప్రోత్సహించడానికి హైదరాబాదులోని అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో తగిన మౌలిక సదుపాయాలతో సమీకృత ప్యాక్ హౌస్ ఏర్పాటు చేయాలి. నాణ్యత పెంచడం, నిల్వ మరియు కోతానంతర పంటల నిర్వహణ, పురుగుమందు అవశేషాలు లేని ఉత్పత్తి, నిల్వకాలం పెంచడం, విలువ జోడింపు పై పరిశోధనలు విస్తృతం చేయాలి.

#### మార్కెటింగ్

రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా సామూహిక క్రయవిక్రయాలను, పంట సాగు మరియు కోతానంతర పంట యాజమాన్యంలో సామూహిక కార్యకలాపాలను ప్రోత్సహించాలి. తెలంగాణ ప్రభుత్వం మొదలుపెట్టిన వ్యవసాయ మార్కెట్ యార్డులో పండ్లు, కూరగాయల క్రయవిక్రయాలను సక్రమంగా అమలుపరిచేలా చర్యలు చేపట్టాలి, ఉద్యాన పంటల ధరల ముందస్తు సూచనలపై మార్కెటింగ్ ఇంటలిజెన్స్ కేంద్రాన్ని ఉద్యాన విశ్వవిద్యాలయం, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కలిసి నిర్వహించేలా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయంలో నెలకొల్పాలి. ఈ సూచనలు రైతులకు సకాలంలో అందాలి. ఈ ప్రణాళిక పుస్తకాన్ని డాక్టర్ డి. రాజి రెడ్డి, డాక్టర్ ఎ. భగవాన్, డాక్టర్ జి.పి. సునందిని రూపొందించారు.

## ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందం

**- ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని ట్రంప్ వెల్లడి**

**- ట్రంప్ చొరవను స్వాగతించిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,అక్టోబర్9( వెలుతురు):**
గాజాలో యుద్ధం ముగించేందుకు ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందానికి అంగీకరించాయని, ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ట్రంప్ శాంతి ప్రణాళికకు సంబంధించి మొదటి దశ ఒప్పందాన్ని స్వాగతించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు బలమైన నాయకత్వానికి ఇది అద్దంపడుతోందన్నారు. బందీలను విడుదల చేయడం, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సాయం అందేలా చూడటం వల్ల శాశ్వత శాంతికి బాటలు పడతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్- హమాస్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ఃుసబీపూ) 21 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించిన సంగతి తెలిసిందే. దానిని భారత్, రష్యా, చైనా సహా పలు దేశాలు ఆహ్వానించాయి. తాజాగా ఆ దిశగా



తొలి అడుగుపడిందని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. గాజా మొదటి దశ శాంతి ఒప్పందానికి ఇజ్రాయెల్, హమాస్‌లు అంగీకరించినందుకు గర్వంగా ఉంది. ఈ నిర్ణయంతో హమాస్ చేతిలో బందీగా ఉన్నవారంతా త్వరలోనే విడుదల అవుతారు. ఇజ్రాయెల్ తన బలగాలను వెనక్కి తీసుకుంటుందని ప్రకటించారు. అలాగే సోమవారం బందీలు విడుదల కావొచ్చని చెప్పారు. అలాగే ఈ విషయంపై ఫోన్ కాల్‌లో ట్రంప్ మాట్లాడుతుంటే బందీల కుటుంబాలు ఆసక్తిగా వింటున్నట్లు ఉన్న ఒక వీడియోను వైట్‌హౌస్ పోస్ట్ చేసింది. శాంతి ఒప్పందాన్ని హమాస్ సైతం ధ్రువీకరించింది. గాజాలో యుద్ధానికి ముగింపు పలికేందుకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని పేర్కొంది. ఆక్రమిత ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాల పూర్తి ఉపసంహరణ, మానవత సాయానికి అనుమతి, ఖైదీల మార్పిడి చోటుచేసుకోనుందని వెల్లడించింది. ఈ ఒప్పందం వేళ.. రష్యా స్పందించింది. ట్రంప్ అత్యున్నత ప్రతిపాదనలను చేసినట్లు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ అభివర్ణించారు. ఒప్పందంలో నిబంధనలకు అందరూ కట్టుబడి ఉండాలని, గాజాలోకి అన్నిరకాల నిత్యావసరాల సరఫరాలను కొనసాగించాలని ఐరాస పేర్కొంది. ఈ పరిణామాల వేళ అమెరికా అధ్యక్షుడు 'పీస్ ప్రెసిడెంట్' అని వైట్‌హౌస్ అభివర్ణించింది. ఆయన చేతిలో ఒక్క ÷ల్ పట్టుకొని నడిచివస్తోన్న ఫొటోను షేర్ చేసింది. ఇదిలాఉంటే.. తనకు నోబెల్ శాంతి బహుమతిపై ఉన్న ఆశలను ట్రంప్ మరోసారి వ్యక్తంచేశారు. శాంతి బహుమతి విజేతను నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించనున్న నేపథ్యంలో దానిగురించి శ్వేతసౌధంలో రిపోర్టర్లతో మాట్లాడారు. నోబెల్ సంగతి తనకు తెలియదని, అయితే ఏడు యుద్ధాలు ఆపానని, ఎనిమిదో యుద్ధాన్ని కూడా ఆపబోతున్నట్లు చెప్పారు.

## గవర్నర్ సంతకం చేయకుంటే చట్టం అయినట్లే

**- 57.6 శాతం ఉన్న జనాభాకు 42 శాతం రిజర్వేషన్లు**

**- తమిళనాడు ఘటనలను ఉదాహరించిన ఎజి**

**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):**
గవర్నర్ బిల్లును పాస్ చేయకుంటే చట్టంగా మారినట్టేనని అడ్వకేట్ జనర్ సుదర్శన్ రెడ్డి ధర్మాసనం ముందు వాదించారు. ఇందుకు తమిళనాడు ఉదాహరణను ఆయన చూపారు. బీసీ కుల గణనపై అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని.. స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందని చెప్పారు. ఈ సర్వేపై ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయలేదని.. బీసీ జనభా 57.6 శాతం ఉన్నారంటే ఎవరూ కాదనడం లేదని.. 57.6 శాతం జనాభా ఉన్నా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఏజీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుందని, రాజకీయ వెనుకబాటుతనం ఉందని అసెంబ్లీ గుర్తించి తీర్మానం చేసిందని.. గ్రామీణ, పట్టణ సంస్థల్లో బీసీలకు 42 శాతం ఇవ్వాలని అసెంబ్లీ నిర్ణయం తీసుకుందన్నారు. గడువులోగా గవర్నర్ ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుందని.. తమిళనాడు ప్రభుత్వం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నోటిఫై చేయాల్సిన అవసరం లేదని కోర్టుకు తెలిపారు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉందని.. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రజల కోరిక అని.. దాన్ని అసెంబ్లీ ఆమోదించిందన్నారు. శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే జరిగిందని.. సర్వేలో అన్ని కులాల లెక్కలు తేలాయన్నారు. బీసీ సబ్ కేటగిరిల వారీగా వివరాలు సర్వేలో తేలాయన్నారు. సర్వేలో అగ్రవర్ణాల లెక్కలు బయటకు వచ్చాయన్నారు. బీసీల్లో రాజకీయ వెనుకబాటుతనం ఉందని గుర్తించే.. అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉంది. ఇది రాష్ట్ర ప్రజల కోరిక. దాన్ని అసెంబ్లీ ఆమోదించింది.శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే జరిగింది. సర్వేలో అన్ని కులాల లెక్కలు తెలిశాయి. బీసీల్లోని సబ్ కేటగిరీల వారీగా వివరాలు సర్వేలో తేలాయి. అగ్రవర్ణాల లెక్కలు కూడా బయటకు వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారు. అది తప్పని ఏజీ పేర్కొన్నారు. నోటిఫికేషన్ ప్రతులను ధర్మాసనం ముందుంచారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత న్యాయస్థానాల జోక్యం ఉండబోదని వాదించారు. ఈ అంశాన్ని సుప్రీం కోర్టు కూడా స్పష్టం చేసినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు.మరో న్యాయవాది రవివర్మ తన వాదనలు వినిపిస్తూ... రాజ్యాంగంలో రిజర్వేషన్లపై ఎక్కడా 50శాతం సీలింగ్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిపి 85 శాతం జనాభా ఉన్నారని, 85 శాతం జనాభాకు 42 శాతంతో కలిపి 67 శాతమే రిజర్వేషన్లు ఇస్తున్నామని వివరించారు. 15 శాతం జనాభాకు 33 శాతం ఓపెన్‌గానే ఉందన్నారు. వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం

**- సిఎం రేవంత్‌తో చర్చించి తదుపరి కార్యాచరణ**

**- మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్య**

**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్9 అమలుపై హైకోర్టు స్టే విధించిన క్రమంలో తదుపరి కార్యాచరణ చేపడతామని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఉన్నత న్యాయస్థానం నిర్ణయంతో బీసీల నోటి వద్ద ముద్ద లాగేసినట్లయిందని మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్యానించారు. బీసీలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరతామన్నారు. కోర్టు తీర్పు కాపీ చూసిన తర్వాత ఎలా ముందుకెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. హైకోర్టు తీర్పు కాపీ వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తాం.




సుప్రీం కోర్టుకు వెళ్లడంపై నిర్ణయం తీసుకుంటాం. కోర్టులో కేసులు వేయించింది భారత రాష్ట్ర సమితే. భాజపాతో కుమ్మక్కై బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంది. హైకోర్టు స్టే ఇవ్వకుండా ఉండేందుకు ఎంతో ప్రయత్నించాం అని వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.స్థానిక ఎన్నికలకు హైకోర్టు స్టే విధించడంపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. బీసీలకు 42 శాతంపై అన్ని పార్టీలు మద్దతు ఇచ్చిన కూడా స్టే విధించడం విచారకరమని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ కొలిక్కి వచ్చిందనుకున్నాం.. కానీ కోర్టు తీర్పు ఊహించలేదని చెప్పారు. ఎక్కడ ఇబ్బంది లేకుండా కులగణన పూర్తి చేసి బీసీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. బీసీల నోటి కాడ కూడు లాగేయడం శోచనీయమని పేర్కొన్నారు. నోటి కాడ ముద్ద ఎవరు లాగేసారో కోర్ట్ తీర్పు కాపీ వచ్చాక చెబుతామని హెచ్చరించారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీ బిడ్డలు అధైర్య పడాల్సిన అవసరం లేదని. .కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బీసీ రిజర్వేషన్ బిల్లును రెండు సభల్లో పాస్ చేసి గవర్నర్ కు పంపించామని.. గవర్నర్ బిల్లు పాస్ చేయకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే భారీ విస్ఫోటనం....

- కొమరిపాలెం లో హోం మంత్రి అనిత పర్యటన...
- ఘటన స్థలం పరిశీలన...



**కోనసీమ అక్టోబరు 9, ( వెలుతురు)**

కొమరిపాలెం శివారు వి. సావరం లో శ్రీ గణపతి ఫైర్ వర్క్స్ కేంద్రంలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో 6 గురు మృతి చెందడం బాధాకరమని రాష్ట్ర హోంశాఖ మాత్యులు వంగలపూడి అనిత అన్నా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ బాణసంచా తయారీ కేంద్రానికి వచ్చే ఏడాది వరకు అనుమతి ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమా దాలు జరగకుండా చర్యలు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందనీ బాధితులు చెప్పారన్నారు. మృతుల కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. మృతుల కుటుంబాలకు త్వరలో పరిహారం ప్రకటిస్తామన్నారు. బాణసంచా తయారీ కేంద్రాలు, దుకాణాలు ముందస్తు జాగ్రత్త నిబం ధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. బాణ సంచా తయారుచేసే కార్మికులకు బీమా కల్పిం చేలా చూస్తామన్నారు. బాణసంచా తయారీ కేంద్రాలు, దుకాణాలు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. అయినప్పటికీ దురదృష్టవశాత్తు ఇటువంటి సంఘటనలు జరగడం బాధాకరమన్నారు. ఆమె తొలుతగా డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం కొమరిపాలెం శివారు వి సావరం ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. గణపతి గ్రాండ్ ఫైర్వర్క్స్ తయారీ కేంద్రం పరిశీలించారు. సహాయ చర్యలు, ఇతర వివరాలు తెలుసుకున్నారు. బాణా సంచా తయారీ కేంద్రంలో పేలుడు సంఘటన తెలిసిన వెంటనే ఆమె హుటాహుటిన ప్రమాద సంఘటన స్థలాన్ని చేరుకొని సంఘటన కు గల కారణాలను పరిస్థితిని స్థానిక అధికారుల ద్వారా వివరాలు అడిగి తెలుసు కున్నారు. లింగం చిన్న బాబు, వాసంశెట్టి విజయలక్ష్మి, చిట్టూరి యామిని అనే క్షతగాత్రు లను కాకినాడ జిజిహెచ్కు మెరుగైన వైద్య సేవల నిమిత్తం తరలించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమె తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు మంత్రి సానుభూతిని తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో జరిగిన ఈ దురదృష్టకర సంఘ టనలో ఆరుగురు కార్మికులు సజీవ దహనం కావడం బాధాకరమన్నారు. గాయపడిన వారు త్వరగా కోలు కోవాలని ఆమె భగవంతుని ప్రార్థించారు. బాధిత కుటుం బాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండపేట, అనపర్తి ఎమ్మెల్యే లు వేగుళ్ళ జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఆర్డీఓ దేవరకొండ అఖిల,జిల్లా అగ్నిమాపక విపత్తుల స్పందన శాఖ అధికారి సారథి, డీఎస్పీ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రెడైన్ కు అంతా సిద్ధం




**విశాఖపట్టణం, అక్టోబరు 9, ( వెలుతురు)**

సాగర తీర నగరం విశాఖలో ఇదివరకే ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ ఏర్పాటు చేయబోతుంది. రూ.16 వేల కోట్లతో సిఫీ సంస్థ డేటా సెంటర్ కాంప్లెక్స్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో అనుమతి తీసుకుంది. తాజాగా విశాఖపట్నం నగరానికి మరో ప్రతిష్ఠాత్మక ఐటీ సంస్థ రాబోతోంది. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏఐ పవర్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేయాలని ఆసక్తి చూపింది. దాని ద్వారా ఏఐ టెక్నాలజీతో విశాఖలో వేలాది కొత్త ఉద్యోగాలు రానున్నాయి.1,000 మెగావాట్ల డేటా సెంటర్ కోసం రైడెన్ సంస్థ రూ.87,250 కోట్ల మేర పెట్టుబడులు పెట్టాలని భావిస్తోంది. వచ్చే రెండున్నరేళ్లలో మొదటి దశ యూనిట్‌ను పూర్తి చేయాలని సంస్థ తమ ప్రతిపాదనల్ని ఏపీ ప్రభుత్వానికి పంపింది. గూగుల్ సంస్థ కూడా విశాఖపట్నంలో రూ.52 వేల కోట్లతో ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. సిఫీ సంస్థ డేటా సెంటర్ కాంప్లెక్స్‌కు నిర్ణయం తీసుకుంది. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ సైతం విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపడంతో ప్రభుత్వం ఆ సంస్థతో చర్చలు జరుపుతోంది. అందుకు సంబంధించి స్థలం, అనుమతలపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవెట్ లిమిటెడ్ సంస్థ విశాఖపట్నం జిల్లాలో 3 చోట్ల డేటా సెంటర్లను ఏర్పాటుచేయాలని భావిస్తోంది. ఇందుకోసం తర్లువాడలో 200 ఎకరాలు, రాంబిల్లి అచ్యుతాపురం క్లస్టర్‌లో 160 ఎకరాలు, అడవివరంలో 120 ఎకరాలు కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరింది. అనుమతులు లభించిన వెంటనే పనులు ప్రారంభించి, రెండున్నరేళ్లలో మొదటి దశ పనులు పూర్తిచేయనుంది. రైడెన్ సంస్థ ప్రస్తావించింది. 2026 మార్చి నాటికి నిర్మాణాలు ప్రారంభించి, 2028 జులై నాటికి పనులు పూర్తిచేసి కార్యకలాపాలు ప్రారంభించాలని ప్రతిపాదనలు పంపింది. రైడెన్ సంస్థ ఏర్పాటు చేయనున్న 3 డేటా సెంటర్లకు దాదాపు 2,100 మెగావాట్ల విద్యుత్ అవసరం. విద్యుత్ సంస్థల నుండి తీసుకోవాలని సంస్థ భావిస్తోంది. తర్లువాడలో 929 మెగావాట్ల విద్యుత్, రాంబిల్లి డేటా సెంటర్‌కు 697 మెగావాట్ల విద్యుత్, అడవివరంలో 465 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని సంస్థ వెల్లడించింది.అమెరికాకు చెందిన గూగుల్ ఎల్ఎల్‌సీకి అనుబంధ సంస్థగా రైడెన్ ఏపీఏసీ ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్ కంపెనీ ఉంది. ఇది సింగపూర్‌కు చెందిన కంపెనీ. రైడెన్ సంస్థ నాస్‌డాక్ స్టాక్ మార్కెట్‌లో పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల జాబితాలో ఉన్నామని ఏపీ ప్రభుత్వానికి తెలిపింది.ఈ కంపెనీ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో మెజారిటీ వాటాదారు. రైడెన్ ఏపీఏసీ విశాఖలో ఏఐ డేటా సెంటర్ కోసం నిధులు ఇవ్వనుంది.

# న్యాయవ్యవస్థలో బిసిలు రావాల్సి ఉంది

- తమవారు లేకపోవడంతోనే అన్యాయం
- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరం
- మాజీ ఎంపి విహెచ్, ఆది శ్రీనివాస్‌ల ఆవేదన



**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):**

బీసీ రిజర్వేషన్ల అంశంపై మాజీ ఎంపీ వీ. హనుమంత రావు మాట్లాడుతూ...కోర్టు తీర్పు చాలా బాధ కలిగించిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తమ నోటి దగ్గరి ముద్దను లాక్కున్నారని మండిపడ్డారు. తారిఖ్ పే తారిఖ్ అని కోర్టు మరో తారిఖ్ ఇచ్చిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై ప్రభుత్వం తరపున చేయాల్సింది చేశామని చెప్పారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే సమయంలో తాము అడ్డుకోలేదని.. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే అడ్డుకుంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థలో బీసీలు వచ్చే వరకు తమకు అన్యాయం జరుగుతూనే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరమని కాంగ్రెస్ నేత, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ’హైకోర్టు తీర్పుతో చాలా నిరాశ చెందాం. బీసీ రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసింది. కేంద్రం సహకరించకపోయినా, గవర్నర్ పట్టించుకోకపోయినా, ప్రతిపక్షాలు కలిసి రాకపోయినా సీఎం రేవంత్ రెడ్డి ఒంటరి పోరాటం చేశారు. కులగణనతో పాటు డెడికేటెడ్ కమిషన్ వేసి బీసీల లెక్క తేల్చాము. బీసీల నోటికాడి బువ్వ అందకుండా పోయింది.. అయినా మేం నిరాశ చెందం.. పోరాటం కొనసాగుతుంది. తప్పకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి పెడుతాం. బీసీలు ఎవరూ అధైర్యపడొద్దు.. సీఎం రేవంత్ నాయకత్వంలో తప్పనిసరిగా రిజర్వేషన్లు సాధించుకుందాం’ అని అన్నారు. హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సీఎంతో సమావేశం కానున్నారు. స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. న్యాయనిపుణులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహించనున్నారు. నోటిఫికేషన్ స్టేపై సుప్రీం కోర్టుకు వెళ్లే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. హైకోర్ట్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీసీ సంఘాల నేతలు, కార్యకర్తలు రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. ’వుయ్ వాంట్ జస్టిస్’, ’బీసీ వ్యతిరేకుల్లారా ఖబద్దార్’ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు బీసీ రిజర్వేషన్ల అంశంపై హై కోర్టు స్టే విధించిన నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేయనున్న కాంగ్రెస్ అభ్యర్థులు అయోమయంలో ఉన్నారు. పీసీసీ ఆదేశాలతో పలువురు స్థానిక నేతలు నామినేషన్ దాఖలు చేశారు. హైకోర్టు స్టే ఇవ్వడంతో ఎన్నికలు జరుగుతాయా? లేదా? అన్న ఆందోళనలో ఉన్నారు.

# ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం డ్రామాలు

- 55 ఏళ్లు అధికారంలో ఉన్నా బిసిలకు మొండిచేయి
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపాటు




**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):**

ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా? అంటూ ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మీ కాంగ్రెస్ నేతలు జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కొట్లాడాలని హితవు పలికారు. కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయన్నారు. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి.. గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేశారు తప్పా.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్‌రెడ్డి తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారని.. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశారని.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపాలని.. బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42శాతం పెంపు విషయమై ఢిల్లీలో కొట్లాడాలని చెప్పారు. పార్లమెంట్‌లో చట్టం చేయించి, షెడ్యూల్ 9లో చేర్చాలని.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ఢిల్లీ వేదికగా యుద్ధ భేరి మోగించాలని.. ధృమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల కోసం గొంతెత్తుతుందని.. ఢిల్లీని నిలదీస్తుందన్నారు.

# హర్యానాలో పూరన్ ఆత్మహత్య కలకలం

- సూసైడ్ లెటర్ ఆధారంగా దర్యాప్తు
- డిజిపిని సెలవులో పంపే యోచనలో ప్రభుత్వం



**న్యూఢిల్లీ,అక్టోబర్9( వెలుతురు):**

సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏడీజీపీ వై. పూరన్ కుమార్ ఆత్మహత్య ఉదంతం ప్రస్తుతం హర్యానాలో కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను సెలవులపై పంపించి ఆయన స్థానంలో తాత్కాలికంగా మరొకరికి ఎంపిక చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఉదంతంపై తగు చర్యలు తీసుకోవాలన్న ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. పూరన్ కుమార్ వద్ద సూసైడ్ నోట్ లభించిన విషయం తెలిసిందే. ఈ నోట్‌లో ఆయన పలు సీనియర్ అధికారులపై ఆరోపణలు చేశారు. దాదాపు 12 మంది పేర్లు ప్రస్తావించినట్టు తెలుస్తోంది. ఇందులో ఓ డీజీపీ ర్యాంకు అధికారి కూడా ఉన్నట్టు సమాచారం. మొత్తం ఎనిమిది మంది ఐపీఎస్ అధికారులు, ఇద్దరు ఐఏఎస్ అధికారుల పేర్లను పూరన్ కుమార్ తన సూసైడ్ లేఖలో పేర్కొన్నారు. కుల వివక్ష, పాలనపరమైన అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇక తన ఆస్తి మొత్తం భార్యకు చెందాలని కూడా విల్లు రాశారు. ఈ కేసుకు సంబంధించి ఇవన్నీ కీలక ఆధారాలుగా భావిస్తున్నారు. ఇప్పటికే ఫోరెన్సిక్ అధికారులు ఆయన ఇంట్లో పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించారు. ఇక పూరన్ కుమార్ భార్య తన ఫిర్యాదులో పేర్కొన్న రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాను కూడా బదిలీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పూరన్ కుమార్ ఆత్మహత్య ఉదంతం ప్రస్తుతం పోలీసు, ఐపీఎస్ సర్కిల్స్‌లో కలకలం రేపుతోంది. ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రెటరీ సహా సీనియర్ అధికారులకు పూరన్ కుమార్ గతంలో అనేక ఫిర్యాదులు చేసినట్టు తెలుస్తోంది. కుల వివక్ష, ప్రమోషన్లలో అవకతవకలు, శాఖాపరమైన వేధింపులు తదితర విషయాలపై కంప్లెయింట్ చేసినట్టు సమాచారం.

# హైకోర్టు వద్ద బిసి సంఘాల నేతల ఆందోళన

- సిఎం రేవంత్‌కు వ్యతిరేకంగా నినాదాలు

**హైదరాబాద్,అక్టోబర్9( వెలుతురు):**

బిసి రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే విధించడంతో హైకోర్టు ఎదుట బీసీ సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. గేట్ నెం.4 దగ్గర నినాదాలు చేస్తూ.. రోడ్డుపై బైఠాయించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ కోర్టు వద్ద బీసీ సంఘాలు నేతలు నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్లే బీసీలకు అన్యాయం జరిగింది అని బీసీ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. బీసీలకు పదవులు వస్తుంటే అగ్రకులస్తులు ఓర్వలేకపోతున్నారు అని వారు మండిపడ్డారు. బీసీల నోటి కాడ ముద్దను లాక్కున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రి పదవులు మొత్తం అగ్రవర్ణాలకే. కనీసం ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ పదవులైనా బీసీలకు దక్కొద్దా..? అని ప్రభుత్వాన్ని బీసీ నేతలు నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. జీవో అమలును నిలిపివేస్తూ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ కౌంటర్లపై అభ్యంతరాలకు దాఖలుకు పిటిషనర్లకు 2 వారాల గడువు విధించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు కోర్టు వాయిదా వేసింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. బీసీ రిజర్వేషన్లపై రెండు రోజుల పాటు హైకోర్టులో సుధీర్ఘ విచారణ కొనసాగిన సంగతి తెలిసిందే. ఏజీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర కేబినెట్ బీసీ జనగణన నిర్వహించాలనే నిర్ణయం తీసుకుందని తెలిపారు. సర్వే ప్రకారం రాష్ట్రంలో బీసీల జనాభా 57.6 శాతం ఉందని ఆయన పేర్కొన్నారు.బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు ఏజీ తెలిపారు. ఈ తీర్మానం సామాజిక న్యాయం దిశగా ముఖ్యమైన అడుగని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి బిల్లుకు ఆమోదం తెలపకపోయినా, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అది చట్టబద్ధమైనదే అని ఏజీ పేర్కొన్నారు.

# ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్కు మోడీ స్వాగతం

## ఇరుదేశాల సంబంధాలు బలోపేతంపై స్టార్టర్ వ్యాఖ్యలు
## భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని కితాబు

**ముంబై,అక్టోబర్9( వెలుతురు):**

రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ముంబయిలో ప్రధాని మోదీ-స్టార్మర్ భేటీ అయ్యారు. ఈ సమావేశం కోసం రాజ్‌భవన్‌కు వచ్చిన యూకే ప్రధానిని మోదీ స్వాగతించారు. దీనికి సంబంధించిన చిత్రాలను విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం కలసికట్టుగా అని రాసుకొచ్చారు. జులైలో భారత్-బ్రిటన్ మధ్య ’స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం’ (ఎఫ్‌టీఏ) కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం అవుతుందని అప్పట్లో ఇరుదేశాలు ప్రకటించాయి. ఈ ఒప్పందం నేపథ్యంలోనే 125 మంది ప్రతినిధుల బృందంతో స్టార్మర్ భారత్‌కు వచ్చారు. 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్న భారత్‌తో బ్రిటన్ ఒప్పందం.. పురోభివృద్ధికి లాంచ్‌పాడ్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఐరోపా సమాఖ్య(ఈయూ) నుంచి తాము వైదొలిగిన తర్వాత భారత్‌తో కుదిరిన ఒప్పందం కీలకమైందన్నారు. బ్రిటన్ ఎగుమతి చేస్తున్న ఉత్పత్తులపై భారత్ సగటు టారిఫ్ 15శాతం నుంచి 3 శాతానికి తగ్గనుందని యూకే ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ద్వైపాక్షిక బంధాలను మరింత విస్తృతం చేయడంపై తాజాగా మోదీ-స్టార్మర్ చర్చలు జరుపుతున్నారు.



ముంబయిలోని రాజ్‌భవన్‌లో ఇరు దేశాధినేతలు సమావేశం జరిపారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. ఈ ప్రయాణంలో తామూ భాగస్వామిగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. 2028 నాటికి మూడో ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రయాణంలో మేమూ భాగం కావాలనుకుంటున్నాం. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తోందన్న నమ్మకం ఉంది‘ అని కీర్ స్టార్మర్ ప్రశంసించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో ఇటీవల భారత్‌పై ట్రంప్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలకు భారత్ దీటుగా బదులిచ్చింది. తాజాగా యూకే ప్రధాని కూడా ట్రంప్ వ్యాఖ్యలను పరోక్షంగా ఉద్దేశిస్తూ కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. భారత్-యూకే మధ్య ఖరారైన వాణిజ్య ఒప్పందం గురించి కూడా కీర్ స్టార్మర్ ప్రస్తావించారు. ఇరు దేశాల సంబంధాల్లో ఆ డీల్ ఓ చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. అంతేగాక, నాణ్యమైన ఉన్నత విద్యకు ఈ రోజుల్లో డిమాండ్ పెరుగుతోందని, అందుకే భారత్‌లో మరిన్ని బ్రిటిష్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సాంకేతికత, సృజనాత్మకత, కృత్రిమమేధలో భారత్, యూకేల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు.



## రిజర్వేషన్ల హామీ నెరవేర్చడానికే తంటాలు ?




**హైదరాబాద్, అక్టోబరు9, ( వెలుతురు)**

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ గురువారం జారీ అయింది. ఉదయం పదిన్నర గంటల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. మధ్యాహ్నం హైకోర్టులో రిజర్వేషన్ల జీవోపై విచారణ ముగిసింది. సాధారణంగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తరవాత కోర్టులు జోక్యం చేసుకోవు. అందుకే ప్రక్రియ ఎన్నికల వరకూ జరుగుతుందని నమ్ముతున్నారు. కానీ న్యాయపరిశీలనలో రిజర్వేషన్ల జీవో నిలబడలేకపోతే మొదటికే మోసం వస్తుంది. ఎన్నికల ప్రక్రియ కూడా చెల్లకుండా పోతుంది. ఎందుకంటే ఆ రిజర్వేషన్ల జీవో ఆధారంగానే ఎన్నికల జీవో ఇచ్చారు. ఆ జీవో చెల్లనప్పుడు ఎన్నికల ప్రక్రియ కూడా చెల్లదు. అందుకే రాజకీయ పార్టీలు ఇప్పటికీ స్థానిక ఎన్నికల ప్రక్రియను నమ్మలేకపోతున్నాయి. నామినేషన్ల గడువు ప్రారంభమైన వెంటనే .. తమ పార్టీ నేతలతో నామినేషన్లు వేయించాలని అధికార కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఇది ఓ రకంగా రాజకీయంగా ఒత్తిడి పెంచే వ్యూహమే. రిజర్వేషన్ల జీవోపై స్టే ఇస్తే.. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకునే అధికారం కోర్టులకు లేదని వాదించే ఓ ఆప్షన్ అధికార కాంగ్రెస్ పార్టీ వద్ద ఉంటుంది. కానీ కాంగ్రెస్ నేతలకూ ఈ ఎన్నికల చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. నామినేషన్లు వేసి ఖర్చులు పెట్టుకున్న తర్వాత అవి చెల్లకుండా పోతే నష్టపోతారు. ఇతర పార్టీలు ఈ ఎన్నికలను సీరియస్ గా తీసుకుంటున్న పరిస్థితులు కనిపించడం లేదు. రిజర్వేషన్ల జీవో ఇవ్వడానికి ప్రాతిపదిక అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు. ఆ బిల్లులను గవర్నర్ అధికారింగా ఆమోదించలేదు. అలాంటప్పుడు జీవో ఎలా ఇవ్వగలన్న ప్రశ్న వస్తోంది. గతంలో ఇలాంటి జీవోలు వచ్చినప్పుడు న్యాయపరిశీలనలో నిలబడలేదు. ఆ జీవో బేస్ గా చేసుకుని నిర్వహించిన ఎన్నికలు కూడా చెల్లలేదు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఇదే విషయాన్ని బహిరంగంగానే చెప్పారు. తొందరపడి డబ్బులు ఖర్చు పెట్టుకోవద్దని..ఈ జీవో ఆధారంగా జరిగే ఎన్నికలు చెల్లవని ఆయన తేల్చేశారు. అయన స్వయంగా బీసీ వర్గానికి చెందిన నేత. బీసీ రిజర్వేషన్లకు ఆయన వ్యతిరేకమయ్యే అవకాశం లేదు. రాజకీయంగా ఉన్న అనివార్యతలపైనే ఆయన మాట్లాడారు. అయితే ఆయన బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడారని విమర్శలకు గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చడానికి చట్టపరంగా లేని అవకాశాలని కల్పించుకునే ప్రయత్నం చేస్తోంది. తాత్కలికంగా వారి ప్రయత్నాలు ముందుకు సాగవచ్చు కానీ అంతిమంగా ఔట్ పుట్ మాత్రం నిరాశ పరుస్తుందని గతంలో జరిగిన పరిణామాలు నిరూపిస్తున్నాయని రాజకీయవర్గాలు అంటున్నాయి. సెంటిమెంట్ రాజకీయాల కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్ద రిస్క్ తీసుకుంటోందని అంటున్నారు. చట్టపరంగా జరగవని తేలినప్పుడు... పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లడం మంచిదన్న వాదన ఉంది. అయితే తెలంగాణ ప్రభుత్వ పెద్దలు మాత్రం ఏటికి ఎదురీదే ప్రయత్నాలే చేస్తున్నారు.

## వ్యూహాత్మకంగా మజ్లీస్ పార్టీ



**హైదరాబాద్, అక్టోబరు9, ( వెలుతురు)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలకు సమాయత్తమవుతున్నాయి. అయితే హైదరాబాద్ లో పట్టున్న ఎంఐఎం పార్టీ మాత్రం ఇంత వరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అసలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం పోటీ చేస్తుందా? లేదా? అన్నది కూడా అనుమానంగానే ఉంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎంఐఎం కీలక భూమిక పోషించనుంది. నియోజకవర్గంలో ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. గతంలోనూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోటీ చేసింది. మిగిలిన పార్టీల కంటే అత్యధిక ఓట్లను ఎంఐఎం అభ్యర్థి సాధించింది. గతంలోనూ ఎంఐఎం తరుపున నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి అత్యధిక ఓట్లను సాధించారు. గెలవకపోయినా అత్యధిక ఓట్లను సాధించారు. గత ఎన్నికల్లో జూబ్లీ హిల్స్ నియోజకవర్గం నుంచి మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కాంగ్రెస్ నుంచి పోటీ చేశారు. ఆయన మాగంటి గోపీనాథ్ చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే ఈసారి మాత్రం అజారుద్దీన్ పేరు కాంగ్రెస్ పార్టీలో వినిపించడం లేదు. కేవలం మూడు పేర్లను మాత్రమే అధినాయకత్వానికి పంపింది. అందులో నవీన్ యాదవ్ పేరు మొదట ఉంది. గతంలో నవీన్ యాదవ్ ఎంఐఎం పార్టీలో ఉన్నారు. శ్రీశైలం యాదవ్ కుమారుడైన నవీన్ యాదవ్ కు జూబ్లీహిల్స్ బస్తీలో మంచి పట్టు ఉండటం కూడా కలసి వస్తుందని భావిస్తుంది. అయితే ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉండటంతో ఎంఐఎం తన పార్టీ అభ్యర్థిని నిలబెడుతుందా? లేక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు పలుకుతుందా? అన్నది మాత్రం తెలియాల్సి ఉంది.. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీతో ఎంఐఎం మిత్రుడిగా వ్యవహరిస్తుంది. గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చినప్పటి నాటి నుంచి ఎంఐఎం వైఖరి మారింది. అప్పటి వరకూ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కు మద్దతుగా ఉన్న ఎంఐఎం తర్వాత కాంగ్రెస్ కు అనధికార మిత్రపక్షంగా తయారైంది. దీంతో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ప్రకటించే అవకాశాలను కొట్టిపారేయలేం. తాము పోటీలో నిలబడితే అది బీజేపీకి ప్లస్ గా మారుతుందని కూడా ఎంఐఎం భయపడే అవకాశముంది. అందుకే ఈ ఎన్నికలకు ఎంఐఎం దూరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరోక్షంగానో.. ప్రత్యక్షంగానో కాంగ్రెస్ పార్టీకి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో మద్దతు పలికే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. త్వరలోనే దీనిపై స్పష్టత రానుంది.

## జగన్ పర్యటన వేళ.. ఫ్లెక్సీల కలకలం

**- జగన్ వ్యతిరేకంగా వ్యాఖ్యలు**

**నర్సీపట్నం అక్టోబరు9, ( వెలుతురు)**

ఉమ్మడి విశాఖ జిల్లాలో గురువారం వైసీపీ అధినేత జగన్ పర్యటన నేపథ్యంలో అయనకు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు ప్రత్యక్షమయ్యాయి. నర్సీపట్నం మెడికల్ కాలేజీ భవనాలను జగన్ సందర్శించడానికి రానున్న సమయంలో నర్సీపట్నంలో ఫ్లెక్సీలు కలకలం రేపుతున్నాయి. వైసీపీ నెవర్ ఏగేయిన్. మాస్క్ ఇవ్వలేక హత్యలు చేసేవాళు .. మెడికల్ కాల్టేజీల గురించి మాట్లాడటమా? ప్రజలు.. తస్మాత్ జాగ్రత్త' అని ఫ్లెక్సీలో రాసి ఉంది. కరోనా సమయంలో మాస్కులు అడుగుతూ నిరసన తెలిపిన డాక్టర్ సుధాకర్ ఫోటోను అందులో ముద్రించారు.

## కలిసికట్టుగా కేటీఆర్, హరీష్

**హైదరాబాద్, అక్టోబరు9, ( వెలుతురు)**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫి కేషన్ జారీచేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో రాజకీయం వేడిక్కింది. జూబ్లీ హిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నికలో సిట్టింగ్ సీటును గెలుపొందడం బీఆర్ఎస్ పార్టీకి కీలకంగా మార డంతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు రంగంలోకి దిగారు. గతంలో ఉప ఎన్నికలు, జీహెచ్ఎంసీ వంటి ఎన్నికల్లో ఎవరికి వారుగా బాధ్యత నిర్వర్తించిన కేటీఆర్, హరీశ్‌రావు ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కలిసి కట్టుగా వ్యూహరచన చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ తిరిగి పుంజుకోవడంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపు కీలకంగా మారనుంద ని భావిస్తున్న నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావు ఈ ఎన్నికపై ప్రత్యేకంగా దృష్టి సారించారుఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ సమన్వయంతో ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పార్టీ వ్యవహారాలను చక్కబెడుతూ, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తు న్నారు. సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా చేజిక్కించుకునేందుకు వ్యూహాలకు పదును పెడుతున్నారు. జూబ్లీహిల్స్‌లో మళ్లీ గులాబీ జెండాను ఎగురవేసేందుకు పకడ్బందీగా ప్లాన్ చేస్తున్నారు.అయితే అధి కారం కోల్పోయాక పార్టీలో చోటు చేసుకున్న పరిణామాలు, క్యాడర్‌లో నెలకొన్న నైరాశ్యాన్ని పటా పంచలు చేసేందుకు వారు కలిసి ముందడుగు వేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బాధ్యతను సమష్టిగా పంచుకోవడం ద్వారా అటు కార్యకర్తలకు, ఇటు ప్రజలకు స్పష్టమైన సంకేతాలిచ్చేలా కేటీఆర్, హరీశ్‌రావు ప్లాన్ చేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయా క బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పెద్దగా ప్రజాక్షేత్రంలోకి రాలేదు. అయినప్పటికీ ఒకవైపు కేటీఆర్, మరోవైపు హరీష్‌రావు పార్టీ వ్యవహారాలను, క్యాడర్‌ను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతు న్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో మరోసారి బీఆర్ఎస్ బలాన్ని చూపించాల్సిన నేపథ్యంలో కేటీఆర్, హరీష్‌రావు కలిసి కట్టుగా వ్యూహ రచన చేస్తున్నారు.ఈ ఎన్నికల్లో స్పష్టమైన విజయం సాధించడంపై దృష్టి సారించారు. ఇప్పటివరకు వేర్వేరుగా పలు ఉప ఎన్నికలను నిర్వహించిన అనుభవం కేటీఆర్, హరీష్‌రావులకు ఉంది. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఎంతో ప్రతిష్టాత్మకం కావడంతో బీఆర్ఎస్‌ను గెలిపించే బాధ్యతను ఇరువురు భుజాలకెత్తు కున్నారు. బీఆర్ఎస్‌లో ట్రబుల్ షూటర్‌గా పేరున్న హరీష్‌రావు గతంలో ఇంచార్జీగా ఉండి ముందుకు నడిపించిన హుజురాబాద్, దుబ్బాక వంటి ఉప ఎన్నికల్లో పరాజయం పాలైనప్పటికీ, నారాయణఖేడ్, పాలేరు ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించేలా చేశారు.అర్బన్ ఓటర్లను అత్యంత ప్రభావితం చేసిన కేటీఆర్, గతంలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించేందుకు కృషి చేశారు. దీంతోపాటు నాగార్జునసాగర్ ఉప ఎన్నికల్లోనూ కేటీఆరే బాధ్యత వహించి, అక్కడ పార్టీ గెలవడంలో కీలక పాత్ర పోషించారు. గతంలో ఉప ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సమర్థవంతంగా విజయ తీరాలకు చేర్చిన అనుభవం ఉన్న కేటీఆర్, హరీష్‌రావు మొదటిసారి ఒక ఉప ఎన్నికలకు కలిసి బాధ్యత వహిస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన కొద్ది కాలానికే కంటోన్మెంట్‌లో ఉప ఎన్నిక రావడంతో అక్కడ అధికార కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చింది. అక్కడ కాంగ్రెస్ గెలవడానికి అన్ని విధాలా అనుకూలించింది. కానీ ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తుంది. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ప్రచారం చేస్తున్నది. ఈ రెండేళ్లు కాంగ్రెస్ పాలనకు రెఫరెండంగా చూపించడం ద్వారా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను గెలవడంపై బీఆర్ఎస్ ప్రత్యేకంగా దృష్టి సారించింది. వాస్తవానికి 2014లో టీడీపీ నుంచి గెలుపొందిన మాగంటి గోపీనాథ్ ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచారు. అయితే ఇప్పటికే రెండుసార్లు జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని కైవసం చేసుకున్న బీఆర్ఎస్ ఈ ఉప ఎన్నికల్లో కూడా గెలిచి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసుకోవాలని యోచిస్తుంది. దీంతోపాటు ఉప ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఎదుర్కోవడంతోపాటు బీఆర్ఎస్ తిరిగి పుంజుకున్నదని రాష్ట్రవ్యాప్తంగా గట్టి సంకేతాలు పంపాలని చూస్తుందిజూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపొందడాన్ని కేవలం ఒక నియోజకవర్గానికి మాత్రమే పరిమితం చేయకూడదని బీఆర్ఎస్ భావిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను బహిర్గతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా ఇక్కడ గెలిచేందుకు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పట్టు బిగించడానికి, బూత్ నుండి డివిజన్ స్థాయి వరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కీలక నాయకులను ఇన్‌చార్జ్‌లుగా నియమించిందిఈ విజయంతో క్యాడర్‌లో మనోధైర్యం నింపడంతోపాటు ప్రజల్లో విశ్వాసం కల్పించాలని యోచిస్తున్నది. తద్వారా త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలు, భవిష్యత్‌లో జరిగే అన్ని ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ గెలుపొందడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నది. అయితే అధికారం కోల్పోగానే బీఆర్ఎస్ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి ఫిరాయించారు. ఈ నేపథ్యంలో ఉప ఎన్నికల్లో గెలుపొందడం బీఆర్ఎస్‌కు ఎంతో అనివార్యంగా మారింది.జూబ్లీహిల్స్ చేజారిపోతే అంతర్గతంగా చీలికలు రావడంతోపాటు మరి కొందరు ఎమ్మెల్యేలు ఫిరాయించేందుకు ఆస్కారం ఉంటుందని భావిస్తున్నారు. దీంతోపాటు ఇటీవలి కాలంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌రావులపై తీవ్రంగా ఆరోపణలు చేసి పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఈ పరిణామంతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో కొంత గందరగోళం నెలకొన్నది.పార్టీపై క్యాడర్‌లో ఉన్న విశ్వాసం సన్నగిల్లేందుకు అవకాశం కల్పించినట్టు అయింది. అయినప్పటికీ పార్టీ అధిష్ఠానం మాజీ మంత్రి హరీష్‌రావు పక్షానే నిలబడింది. పార్టీ కంటే ఎవరూ ముఖ్యం కాదనే సంకేతం ఇచ్చేందుకు కేసీఆర్ కూతురును సైతం పార్టీ నుంచి బహిష్కరించారు. దీంతో బీఆర్ఎస్ క్యాడర్‌కు స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు. ఇలాంటి పరిణామాల మధ్య ప్రస్తుత జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలవాల్సిన అనివార్యత బీఆర్ఎస్ పార్టీకి ఏర్పడింది.

# తెలంగాణలో డిజిటల్ హైవేలు

**హైదరాబాద్, అక్టోబరు9, ( వెలుతురు)**



తెలంగాణలో రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు జాతీయ రహదారులపై కృత్రిమ మేధ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్రానుంది. ఢిల్లీ-గురుగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌వేలో విజయవంతమైన ఈ టెక్నాలజీని నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియా రాష్ట్రంలోనూ అమలు చేయనుంది. ఇది ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి, ప్రమాదాల నివారణకు కీలకం కానుంది.తెలంగాణలో రోడ్డు భద్రతను పెంపొందించే లక్ష్యంతో నూతనంగా నిర్మించబోయే పలు జాతీయ రహదారులపై కృత్రిమ మేధ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అందుబాటులోకి రానుంది. ఢిల్లీ-గురుగ్రామ్‌లను కలిపే ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేపై ఈ అధునాతన టెక్నాలజీ విజయవంతం కావడంతో రాష్ట్రంలోనూ దీన్ని అమలు చేసేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ సన్నాహాలు చేస్తోంది. ఈ అత్యాధునిక వ్యవస్థ ముఖ్యంగా జాతీయ రహదారుల పర్యవేక్షణ, ప్రమాదాల తక్షణ గుర్తింపునకు కీలకంగా మారనుంది. ఈ రహదారులను డిజిటల్ హైవేలుగా పిలుస్తారు. వీటిని రాష్ట్ర కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించి, పోలీసు, రవాణా శాఖలతో పూర్తి సమన్వయంతో పర్యవేక్షించనున్నారు. హైదరాబాద్-విజయవాడ రహదారి ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉండగా.. దీన్ని ఆరు వరుసలుగా విస్తరించేందుకు నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియాసన్నాహాలు చేస్తోంది. కన్సల్టెన్సీ డీపీఆర్ సమర్పించడంతో త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నారు. ఈ విస్తరణ పూర్తయిన తర్వాత ఇక్కడ ATMS అందుబాటులోకి వస్తుంది.ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం, దక్షిణభాగం మొత్తం AI టెక్నాలజీ పర్యవేక్షణలో ఉండనుంది. ఇప్పటికే ఉత్తరభాగానికి టెండర్లు పిలవగా.. నాలుగు నుంచి ఆరు వరుసలుగా మార్చేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయి.NH-44 పరిధిలోని నాగ్‌పూర్-హైదరాబాద్-బెంగళూరు మార్గంతో పాటు ఖమ్మం-దేవరపల్లి రహదారిలోనూ ఈ టెక్నాలజీని అమలు చేయడానికి నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియా సిద్ధమవుతోంది.నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియా, మోర్త్ వర్గాలు భవిష్యత్తులో మంజూరు చేసే అన్ని కొత్త జాతీయ రహదారుల్లో ఇదే సాంకేతికతను ఉపయోగిస్తామని స్పష్టం చేశాయి.ఏటీఎంఎస్ వ్యవస్థలో భాగంగా డిజిటల్ హైవేలపై 360 డిగ్రీల కోణంలో పనిచేసే అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు. కృత్రిమ మేధ సాయంతో ఈ కెమెరాలు నిరంతర నిఘా ఉంచుతాయి. సీటుబెల్ట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్, పరిమితికి మించి వేగం వంటి ప్రతి ట్రాఫిక్ ఉల్లంఘన వివరాలు ఏఐ ద్వారా తక్షణమే రికార్డు అవుతాయి. ఈ సమాచారం కమాండ్ కంట్రోల్ కేంద్రానికి చేరగానే నిబంధనలు ఉల్లంఘించిన వారికి వెంటనే జరిమానా విధిస్తారు.ఇవే కాక, ట్రాఫిక్ పర్యవేక్షణ, వాహన వేగం ట్రాకింగ్‌తో పాటు, రోడ్ల పక్కన ఏర్పాటు చేసే సందేశ సైన్‌బోర్డుల ద్వారా ప్రమాద వివరాలు, పొగమంచు, జంతువుల సంచారం వంటి అత్యవసర సమాచారాన్ని కూడా కృత్రిమ మేధ ఎప్పటికప్పుడు అందిస్తుంది. ఈ సమగ్ర వ్యవస్థ ద్వారా జాతీయ రహదారులపై సురక్షితమైన ప్రయాణం సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు.

## సర్కారుకు డిపాజిట్ కిక్కు

**అదిలాబాద్, అక్టోబరు9, ( వెలుతురు)**



మద్యం దుకాణాలకు నూతన లైసెన్స్ ల కోసం ఆశవాహులు ముందు చూపుతో వ్యవహరిస్తున్నారు. దుకాణాలను దక్కించుకునేందుకు సిండికేట్ గా మారి దరఖాస్తులు సమర్పిస్తున్నారు. లక్కీ డ్రా లో పాల్గొనాలంటే రూ 3 లక్ష లు డిడి చెల్లించాలి. డ్రాలో షాప్ దక్కకపోతే ఆ నగదు గోవింద. ఇంత డబ్బు ఒక్కరే కట్టిలేక షాపు దక్కకపోతే ఆర్థికంగా నష్ట పోతామని భావిస్తున్న కొందరు గ్రూపులుగా ఏర్పడి టెండర్లు వేస్తున్నారు.లాటరీలో వైన్ షాప్ ఒకటి తగిలితే చాలు పరపతి పెంచుకోవచ్చని భావిస్తున్నారు. ఆ అవకాశం దక్కించుకోవడానికి రాజకీయ నాయకుల నుంచి దిగువ స్థాయి దళారుల వరకు ప్రస్తుతం ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. యువకులు, మహిళలు, నేతలు, కాంట్రాక్టర్లు అనే తేడా లేకుండా మద్యం షాప్ టెండర్ల కోసం క్యూ కడుతున్నారు. జిల్లా కేంద్రంలో అధికారులు మద్యం దుకాణాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా స్వీకరణ ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. దీనిపై విజ యక్రాంతి కథ నం.. జిల్లా వ్యాప్తంగా వైన్ షాప్ టెండర్ల ను దక్కించుకోవడానికి వ్యాపారులు సిండి కేట్లుగా మారి దరఖాస్తులు చేస్తున్నారు. గతంలో మాదిరిగానే, రాష్ట్ర ప్రభుత్వం కొత్త వైన్ షాప్ టెండర్ల నోటిఫికేషన్ ను విడుదల చేయడంతో, అధిక సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి.వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు మరి కొంతమంది టెండర్లు దక్కించు కునేందుకు ఉవ్విళ్లూరు తున్నారు. కొందరు జాతకాల ఆధారంగా దరఖాస్తులు చేస్తున్నారు. పేరు, నక్షత్రం బట్టి ఉన్నవారిలో ఎవరి జాతకం బలంగా ఉందో వారి పేరిట అర్జీ చేస్తున్నవారు.జాతకం బాగుందనిపిస్తే ఆధార్కార్డు, బ్యాంకు పుస్తకాలు తీసు కుని పెట్టుబడి పెట్టకపోయినా ఆ పేరుతో దరఖాస్తు చేయడానికి కొందరు సిద్ధమయ్యారు. లీడర్ల నుంచి దిగువ స్థాయి దళారుల వరకు ప్రస్తుతం ఎత్తుకు పైఎ త్తులు వేస్తున్నారు. సాఫ్ట్వేర్ రంగంలోని ఎంప్లాయిస్ సైతం దుకాణాల కోసం పోటీపడుతున్నారు. దరఖాస్తులకు పరిమితి లేకపోవడంతో ఒక్కొక్కరు పదుల సంఖ్యలో టెండర్లకు అప్లికేషన్లు దాఖలు చేస్తున్నారు. ఏదేని ఒకటైనా తగలక పోతుందా, అనే ఆలోచనతో పోటీపడు తున్నారు. జిల్లాలో ప్రెజెంట్ మద్యం దుకాణాలపైనే చర్చోప చర్చలు సాగుతున్నా యి. మద్యం దుకాణాల లైసెన్స్ ల కోసం లక్కి డ్రా రూ 3లక్షల పెద్ద మొత్తంలో ఉండడంతో వ్యాపారులు ముందస్తు వ్యూహం తో సిండికేట్గా ఏర్పడి దర ఖాస్తులు సమర్పిస్తున్నారు. ఇక ఒక్కో గ్రూపు లో 5 నుంచి 20 మంది వరకు ఉం టున్నారు. రూ.3 లక్షలు జమ చేసి ఒక్కరి పేరుపై టెండర్ దాఖలు చేస్తున్నారు. పోతే రూ.3 లక్షలు, లక్కు కుదిరితే మాత్రం పంట పండినట్లేనని ఆశావహులు భావిస్తున్నారు. ఇక మరి కొందరు ఒక్క వైనాపుకే పరిమితం కాకుండా పలు షాపులకు దరఖాస్తులు చేస్తున్నారు. ఒక చోట కాకపోతే మరో చోట కలిసి వస్తుందనే వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. మద్యం దుకాణాల టెండర్లకు గతంతో పోలిస్తే ఈసారి దరఖాస్తులు భారీగా పెరిగే అవకాశం ఉంది. కొత్త పాలసీతో పాటు, రిజర్వేషన్లు అనుకూలంగా రావ డంతో ఆయా వర్గాల వారు దరఖా స్తులు చేసుకునేందుకు మొగ్గ చూపుతున్నారు. జిల్లాలోని 88 మద్యం దుకాణాలకు సెప్టెంబర్ 26 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తు న్నారు. దరఖాస్తులకు ఈనెల 18తేదీ వరకు అవకాశం ఉంది. గడువు సమీపి స్తుండటంతో దరఖాస్తులు ఊపందు కోను న్నాయి. ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చే అవకాశాలున్నాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మద్యం దుకాణాల టెండర్ ఎలా గైనా దక్కించుకోవాలని చాలా మంది వ్యాపారులు భావిస్తున్నారు. కొందరితో కలిసి సిండికేట్గా ఏర్పడుతున్నారు. వారిపేరు పైనే షావు దక్కితే సరే, రాకపోయినా షాపు మాత్రం వదిలేది లేదని ఆశావహులు భావిస్తున్నారు. లక్కి డ్రాలో ఎవరికి షాప్ దక్కినా నిర్వహణ మాత్రం తామే చేపట్టేలా పక్కా ప్రణాళికలతో ముందుకెళు న్నట్లు తెలుస్తోంది. వైన్ నిర్వహణలో పెద్దగా అనుభవంలేని వారికి లక్కి డ్రా దక్కితే అప్పటికప్పుడే వారికి గుడ్విల్ ఇచ్చి షాపును చేజిక్కిం చుకునేందుకోసం రంగం సిద్ధం చేసుకుంటున్నారు. పోతేపోని, వస్తే మనదే కదా అని ఆశావాహుల టాక్ వినబడుతుంది.

వెలుతురు




# త్రివిక్రమ్-వెంకీ కాంబో హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్





నువ్వు నాకు నచ్చావ్ సినిమా తర్వాత వెంకటేశ్ , త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబోలో ఫుల్ లెంగ్త్ సినిమా రాబోతుందని తెలిసిందే. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ మూవీ త్వరలోనె సెట్స్‌పైకి వెళ్లనుంది. అయితే కొన్నాళ్లుగా సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్లుగా రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్, ఎస్ థమన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ త్రివిక్రమ్ మాత్రం ఈ సారి రెగ్యులర్ మ్యూజిక్ కంపోజర్లు కాకుండా కాస్త రూటు మార్చబోతున్నాడట. ఈ చిత్రం కోసం మ్యూజిక్ లవర్స్‌కు మరింత నయా ఫీల్ అందించేందుకు యానిమల్ కంపోజర్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ పేరును పరిగణనలోకి తీసుకుంటున్నాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. పాన్ ఇండియా మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేసేలా ఆల్బమ్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు తాజా వార్తలు హింట్ ఇచ్చేస్తున్నాయి. మరి వెంకీ కోసం హర్షవర్ధన్ రామేశ్వర్ ఎలాంటి బీజీఎం, మ్యూజిక్ ఆల్బమ్ రెడీ చేశాడనేది చూడాలి. ఈ ప్రాజెక్ట్‌లో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరువబోతుండగా..మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. త్రివిక్రమ్ మరోవైపు అల్లు అర్జున్‌తో మైథలాజికల్ ఫిల్మ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వచ్చే సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందట.

# ప్రేమంటే మూవీ నుంచి దోచావే పాట విడుదల




ప్రియదర్శి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ప్రేమంటే'. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఆనంది హీరోయిన్‌గా నటిస్తున్నారు. సుమ కనకాల కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'దోచావే నన్నే నువ్విలా..' అనే పాటను విడుదల చేశారు. ఈమెలోడీ పాటకు శ్రీమణి లిరిక్స్ అందించారు.

# హఠాత్తుగా ఊడిపడుతున్న ఉపేంద్ర

ఈ మధ్య రీ రిలీజుల ట్రెండ్ మసకబారుతోంది. పదే పదే వరసగా పాత సినిమాలను థియేటర్లకు తీసుకొస్తుండటంతో జనాలకు మొహం మొత్తుతోంది. పైగా రూపాయి తగ్గించకుండా ఇప్పుడున్న రేట్లకే బాదుతుండటంతో ప్రేక్షకుల నుంచి స్పందన కరువుతోంది. ఆ మధ్య స్టాలిన్, యమదొంగ, ఆదిత్య 369 లాంటి చెప్పుకోదగ్గ మూవీస్ కే సంకట స్థితి తప్పలేదు. ఇలాంటి టైంలో ఒక కన్నడ డబ్బింగ్ మూవీ పునః విడుదల చేయడం విశేషమే. కాకపోతే ముందు నుంచి సౌండ్ చేయకుండా హఠాత్తుగా అక్టోబర్ 11 డేట్ అనౌన్స్ చేసి ట్రైలర్ కూడా వదిలేయడం ఆశ్చర్యం. ఆ మూవీ పేరు ఉపేంద్ర. అప్పటి సినీ ప్రియుల హాట్ ఫేవరెట్. 1999లో వచ్చిన ఉపేంద్ర చిన్న హిట్టు కాదు. బ్లాక్ బస్టరే. A తెచ్చిన క్రేజ్ పుణ్యమాని భారీ ఓపెనింగ్స్ తెచ్చుకోవడంతో పాటు విచిత్రమైన హీరో క్యారెక్టరైజేషన్ జనాలకు విపరీతంగా నచ్చేసింది. రవీనాటాండన్, ప్రేమ హీరోయిన్లుగా నటించగా గురుకిరణ్ సంగీతం అప్పటి మాస్ ని ఊపేసింది. ఫిలిం ఫేర్ అవార్డులతో పాటు ఇండియా, జపాన్ లో జరిగిన ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్స్ లో ప్రదర్శనకు నోచుకుంది. ప్రశాంత్ నీల్ లాంటి ఎందరో న్యూ ఏజ్ డైరెక్టర్లకు ఉపేంద్ర ఒక రిఫరెన్స్ లాంటిది. అంతటి బిల్డప్ ఉన్న ఉపేంద్రని కొన్ని నెలల క్రితం కర్ణాటకలో రీ రిలీజ్ చేస్తే ఫ్యాన్స్ నుంచి భారీ స్పందన దక్కింది. తెలుగులో ఇంత సడన్ గా ఉపేంద్రని తేవడం వెనుక కారణం లేకపోలేదు. ఉపేంద్ర రీ రిలీజ్ డిస్ట్రిబ్యూషన్ మైత్రి మూవీ మేకర్స్ చేస్తున్నారు. ఇదే సంస్థ నిర్మిస్తున్న ఆంధ్రా కింగ్ తాలూకాలో ఉపేంద్ర చాలా ముఖ్యమైన పాత్ర చేస్తున్నాడు. ఆ బాండింగ్ తోనే ఇప్పుడీ రీ రిలీజ్ చేశారని అనుకోవచ్చు. ఏది ఏమైనా నటుడిగా దర్శకుడిగా ఉపేంద్రని ఎందుకు చాలా మంది ఇష్టపడతారో తెలియాలంటే ఉపేంద్రని ఒకసారి ఎక్స్ పీరియన్స్ చేయాలి. కాకపోతే ముందు నుంచి జనాలను ప్రిపేర్ చేస్తూ ప్రమోషన్లు చేసి ఉంటే ఎక్కువ మందికి రీచ్ అయ్యేది. మరి ఇప్పుడు ఎలాంటి ఫలితం అందుకుంటుందో చూడాలి.

# మోహన్ లాల్ చిత్ర రికార్డులు బ్రేక్

## 300 కోట్లు వసూలు చేసని కొత్తలోక

చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాస్తోంది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. 300 కోట్ల క్లబ్‌లో చేరినట్లు టాక్. విడుదలైన నెల రోజులకే ఓటీటీకి వచ్చేస్తున్న తరుణంలో 'కొత్తలోక' మాత్రం ఇంకా థియేటర్‌లోనే ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది. కల్యాణి ప్రియదర్శన్ కీలక పాత్రలో డొమినిక్ అరుణ్ ఈ చిత్రాన్ని రూపొందించారు. కేవలం రూ.30 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ మూవీ విడుదలైన 40 రోజుల్లో రూ.300 కోట్లు వసూలుచేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. మోహన్‌లాల్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ఈ ఏడాది వచ్చిన 'ఎల్2: ఎంపురాన్' ఇప్పటివరకూ మలయాళంలో అత్యధిక వసూళ్లు (రూ.265.5 కోట్లు) రాబట్టిన చిత్రంగా ఉండేది. ఆ రికార్డును 'కొత్తలోక' బద్దలు కొట్టింది. వీటి తర్వాత 'తుడురమ్' రూ.242 కోట్లతో మూడో స్థానంలో ఉంది.


డొమినిక్ అరుణ్ కథను నమ్మి నటుడు దుల్కర్ సల్మాన్ పెద్ద సాహసం చేశాడు. 'కొత్తలోక' నటీనటులు, సాంకేతిక వర్గంపై రూ.30 కోట్లు ఖర్చు చేయడం చూస్తే, దుల్కర్ ఆ కథను ఎంతగా నమ్మాడో అర్థమవుతుంది. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్రబృందం కష్టపడింది. ఇప్పటివరకూ కల్యాణి ప్రియదర్శన్ నటించిన సినిమాలకు పూర్తి భిన్నంగా కథ, కథనాలు వైవిధ్యంగా ఉండటంతో కేవలం మౌత్ టాక్‌తోనే దూసుకుపోయింది. ఇప్పుడు ఏకంగా మలయాళ సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇక ఈ చిత్రం ఓటీటీలో ఎప్పుడొస్తుందా? అని సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీపావళి కానుకగా అక్టోబరు 20వ తేదీ నుంచి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్‌కు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మరోవైపు 'లోక' యూనివర్స్ కొనసాగుతుందని ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఇందులోభాగంగా 'లోక: చాప్టర్2'ను నిర్మాత దుల్కర్ సల్మాన్ ఇటీవల ప్రకటించారు. ఇందులో టొవినో థామస్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.




# అప్పట్లో రామ్‌గోపాల్ వర్మ అంటే ఎవరో తెలీదు

### శివ సినీ పరిశ్రమకు కొత్త దిశను చూపిందన్న శేఖర్ కమ్ముల

ఇండస్ట్రీని 'శివ' సినిమాకు ముందు తర్వాత అని చూడొచ్చని ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల అన్నారు. అగ్ర కథానాయకుడు నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'శివ' మరోసారి అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసందే. నవంబర్ 14న ఈ సినిమా రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమా రోజులను గుర్తుచేసుకున్నారు. అప్పట్లో రామ్ గోపాల్ వర్మ అంటే ఎవరో తనకు తెలియదన్నారు. టాలీవుడ్ చరిత్రలో మలుపుతిప్పిన సినిమాగా గుర్తింపు పొందింది 'శివ'. నాగార్జున హీరోగా, రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగు సినీ పరిశ్రమకు కొత్త దిశను చూపింది. 1989లో విడుదలైన ఈ సినిమా, సాంకేతికంగా, కథా పద్ధతిలో, మేకింగ్‌లో విప్లవాత్మక మార్పులను తెచ్చింది. యాక్షన్ చిత్రాలకే కాదు, కాలేజీ డ్రామాలకు కూడా రియలిస్టిక్ టచ్ ఇచ్చిన మొదటి తెలుగు సినిమా ఇది అని సినీ అభిమానులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. ఇప్పుడు ఈ లెజెండరీ సినిమా మళ్లీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. నవంబర్ 14న 'శివ' రీ-రిలీజ్ అవుతున్న సందర్భంగా ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని గురించి తన భావాలను పంచుకున్నారు. 'అప్పట్లో రామ్ గోపాల్ వర్మ అంటే ఎవరో నాకు తెలియదు. కానీ 'శివ' సినిమా చూశాక సినిమా అంటే ఏమిటో, దాన్ని ఎలా ఆలోచించాలో అర్థమైంది. ఆ సినిమా నా దృష్టి, నా ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేసింది' అంటూ కమ్ముల పేర్కొన్నారు. ఆయన చెప్పిన ఈ మాటలు ఆ సినిమాకు ఉన్న ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేస్తున్నాయి. రియలిస్టిక్ సినిమాలకు పేరుగాంచిన శేఖర్ కమ్ముల దృష్టిలో 'శివ' కేవలం ఒక సినిమా కాదు, అది ఒక పాఠశాల లాంటిదట. ఈ సినిమా ప్రభావం తన దర్శకత్వ శైలిలో కూడా కనిపిస్తుందని తెలిపారు.





# బద్రీనాథ్‌తో 40కోట్లు బొక్క: అల్లు అరవింద్






అల్లు అర్జున్ ఇప్పుడు ఐకాన్ స్టార్ గా ఇండియా రేంజ్ లో దూసుకుపోతున్నాడు. పుష్ప సినిమా తర్వాత ఆయనకు పాన్ ఇండియా మార్కెట్ బాగా పెరిగింది. వందల కోట్ల బిజినెస్ చేస్తోంది ఆయన సినిమా. అయితే ఈ స్థాయిలో బన్నీ సినిమాలు చేస్తుంటే.. ఆయన వల్ల అల్లు అరవింద్ 40 కోట్లు నష్టపోయాడు. బద్రీనాథ్ మూవీ విషయాన్ని అల్లు అరవింద్ స్వయంగా ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. అల్లు అర్జున్ హీరోగా వివి వినాయక్ డైరెక్షన్లో వచ్చిన భారీ బ్జడెట్ మూవీ బద్రీనాథ్. అయితే ఈ సినిమాను ముందు అల్లు అరవింద్ రిజెక్ట్ చేశాడంట. కానీ అల్లు అర్జున్ ఇందులోని యాక్షన్ సీన్స్ కోసం పట్టుబట్టి మరి చేశాడు. ఈ సినిమా రిజల్ట్ ఎందుకో తేడా కొడుతుందని ముందు నుంచి అరవింద్ చెబుతూనే ఉన్నాడంట. సినిమాకు బ్జడెట్ అనుకున్న దానికంటే రెండింతలు ఎక్కువైంది. అప్పుడున్న బన్నీ మార్కెట్ కుమించి బ్జడెట్ అయింది. రిలీజ్ కి ముందు కూడా అరవింద్ కు ఈ సినిమా గురించి తేడాగానే ఉందని అనిపించింది. అనుకున్నట్టు గానే సినిమా డిజాస్టర్ అయింది. బ్జడెట్ భారీగా ఉండడంతో నష్టాలు ఎక్కువగానే వచ్చాయి. ఆ సినిమాకు ఎంత లేదన్న 40 కోట్ల వరకు నష్టాలు వచ్చాయని అల్లు అరవింద్ స్వయంగా తెలిపాడు. ఆ దెబ్బతోనే చాలా రోజులు పెద్ద సినిమాలు నిర్మించలేదని స్పష్టం చేశాడు. తిరిగి కోలుకోవడానికి కొంచెం టైం పట్టిందని.. కెరీర్ లో ఇలాంటి అనుభవాలు కూడా మంచివే అంటూ తెలిపాడు అరవింద్.

# కె ర్యాంప్ లక్ష్యం చిన్నదేం కాదు




దీపావళిని టార్గెట్ చేసి గత ఏడాది క తరహాలో ఇంకో బ్లాక్ బస్టర్ కొట్టాలని చూస్తున్న కిరణ్ అబ్బవరం ఈసారి కె ర్యాంప్ తో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. ట్రైలర్, పాటలు యూత్ లో అంచనాలు పెంచాయి. పబ్లిసిటీ పరంగా నిర్మాత రాజేష్ దండా చేయాల్సిందంతా చేస్తున్నారు. హీరోతో పాటు సీనియర్ నటులు నరేష్ చాలా యాక్టివ్ గా పబ్లిసిటీలో పాల్గొంటూ సినిమా గురించి గొప్పగా చెబుతున్నారు. అయితే పండక్కు పోటీ తీవ్రంగా ఉంది. ప్రదీప్ రంగనాధన్ డ్యూడ్, సిద్దు జొన్నలగడ్డ తెలుసు కదా, ధృవ్ విక్రమ్ బైసన్, ప్రియదర్శి మిత్ర మండలి, రష్మిక మందన్న తమ్మ ఉన్నాయి. దేనికవే విభిన్నమైన జానర్లు. ఇంత కాంపిటీషన్ మధ్య కె ర్యాంప్ పెట్టుకున్న టార్గెట్ చిన్నదేం కాదు. ఇండియా వరకు చూసుకుంటే సుమారు ఎనిమిది కోట్ల బ్రేక్ ఈవెన్ లక్ష్యంతో బరిలో దిగుతున్నట్టు ట్రేడ్ టాక్. అంటే గ్రాస్ పదహారు కోట్లు రావాలి. మాములుగా చూస్తే ఇదేమి భయపడే ఫిగర్ కాదు. కానీ పరిస్థితులు బాక్సాఫీస్ వద్ద అంత అనుకూలంగా లేవు. కంటెంట్ ఏ మాత్రం తేడా కొట్టినా సాయంత్రానికే థియేటర్లు ఖాళీ అవుతున్నాయి. లేదూ టాక్ బాగా వచ్చిందంటే లిటిల్ హార్ట్స్ లా ముప్పై కోట్లు దాటినా రన్ ఇంకా కొనసాగుతూనే ఉంటుంది. కె రాంప్ లాంటి వాటికి యూత్ సపోర్ట్ చాలా అవసరం. వాళ్ళను మెప్పిస్తే చాలు. తమిళనాడులో తెలుగు సినిమాలకు థియేటర్లు ఇవ్వడం లేదనే స్టేట్ మెంట్ తో వార్తల్లో నిలుస్తున్న కిరణ్ అబ్బవరం సాలిడ్ గా ప్రూవ్ చేసుకోవాల్సింది చాలా ఉంది. కె రాంప్ లో ఇప్పటికీ బూతుల మీద విమర్శలు ఉన్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని ముందు షూట్ చేసిన లిప్ లాక్ సీన్స్ లో కోత వేశారని ఇన్ సైడ్ టాక్. ఫ్యామిలీ ఆడియన్స్ ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నారట. నిజమెంతో తెలియాలంటే వచ్చే వారం దాకా ఆగాలి. చేతిలో అయిదు సినిమాలతో బిజీగా ఉన్న కిరణ్ అబ్బవరంకు ఇప్పుడీ కె ర్యాంప్ సక్సెస్ అయితే మిగిలినవాటికి బిజినెస్ పరంగా పెద్ద బూస్ట్ దొరుకుతుంది.

## లోకేశ్‌ను కలిసిన నంబూరి కుటుంబ సభ్యులు

**- టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ**



**అమరావతి, అక్టోబర్9( వెలుతురు):**

తెదేపా కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పాల్వాయిగేట్ ఈవీఎం ధ్వంసం ఘటనలో తెదేపా నేత నంబూరి శేషగిరిరావు గట్టిగా పోరాడి అందరికీ స్ఫూర్తిగా నిలిచారని గుర్తుచేశారు. నంబూరి శేషగిరిరావు ఇటీవల గుండెపోటుతో మరణించిన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులు గురువారం నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాచర్ల నియోజకవర్గంలోని పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో వైకాపా నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేస్తుంటే నంబూరి శేషగిరిరావు ఎదురు తిరిగి పోరాడిన విషయం తెలిసిందే. ఇటీవల ఆయన మృతిచెందిన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి నారా లోకేశ్ పిలిపించుకుని మాట్లాడారు. కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కుటుంబ బాధ్యతను వ్యక్తిగతంగా తాను తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు.

## ఎయిర్ పోర్టు తరహాలో రైల్వేస్టేషన్



**తిరుపతి, అక్టోబర్9( వెలుతురు):**

తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చివరి దశకు చేరుకున్నాయి. దాదాపు 95 శాతం పూర్తయిన ఈ పనులు కొద్ది నెలల్లోనే అందుబాటులోకి రానున్నాయి. కొత్తగా నిర్మిస్తున్న దక్షిణం వైపు స్టేషన్ భవనం ఆధునిక సౌకర్యాలతో యాత్రికులకు మరింత సౌకర్యవంతంగా మారనుంది. విమానాశ్రయ తరహాలో నిర్మించిన కాన్‌కోర్స్ పాత, కొత్త భవనాలను కలుపుతూ ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. తిరుమల వచ్చే భక్తులకు అనుకూలంగా ఉంటుంది.తిరుమల శ్రీవారి భక్తులకు, తిరుపతివాసులకు రైల్వేశాఖ తీపికబురు చెప్పింది. తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చివరి దశకు చేరుకున్నాయి. దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయి.. కొద్ది నెలల్లోనే అందుబాటులోకి రానుంది. త్వరలోనే దక్షిణం వైపు కొత్త స్టేషన్ భవనం నగరవాసులకు, యాత్రికులకు అందుబాటులోకి రానుంది. దక్షిణం వైపు నిర్మిస్తున్న కొత్త స్టేషన్ భవనం జీం అంతస్తులతో ఉంటుంది. 200 కార్లు, 500 ద్విచక్రవాహనాల పార్కింగ్ కోసం 9261 చదరపు మీటర్ల విస్తీర్ణంలో భూగర్భ పార్కింగ్ (బేస్మెంట్) సౌకర్యం కల్పిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ లో రైళ్ల రాకపోకలు, టికెట్ కౌంటర్లు, వెయిటింగ్ లాంజ్ ఉంటాయి. మొదటి అంతస్తులో కామన్ వెయిటింగ్ హాల్, మహిళలకు ప్రత్యేక వెయిటింగ్ ఏరియా, ఫుడ్ కోర్ట్, మరుగుదొడ్లు, క్లాక్ రూమ్ లు ఏర్పాటు చేస్తున్నారు. మూడో అంతస్తులో రన్నింగ్ రూమ్, టీటీఈల విశ్రాంతి గదులతో పాటు పలు స్టాళ్లు అందుబాటులోకి వస్తాయి.ఉత్తరం వైపు ఉన్న స్టేషన్ భవనం కూడా జీం అంతస్తులతో నిర్మిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ లో రైళ్ల రాకపోకలు, టికెట్ కౌంటర్లు, వెయిటింగ్ లాంజ్ ఉంటాయి. మొదటి అంతస్తులో కామన్ వెయిటింగ్ హాల్, షాపులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నారు. మూడో అంతస్తులో పలు కార్యాలయాలు ఉంటాయి. మొత్తం స్టేషన్ లో 23 లిఫ్టులు, 23 ఎస్కలేటర్లు అందుబాటులో ఉంటాయి. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికంగా మారి యాత్రికులకు మరింత సౌకర్యవంతంగా మారుతుంది.రైల్వేస్టేషన్‌లో కొత్తగా నిర్మించిన కాన్‌కోర్స్ ప్రయాణికులను ఆకట్టుకుంటోంది. ఇది విమానాశ్రయ తరహాలో దక్షిణం, ఉత్తరం వైపు భవనాలను కలుపుతుంది. పాత భవనాలను కొత్తగా నిర్మించిన కాన్‌కోర్స్‌తో అనుసంధానించడం వల్ల స్టేషన్ మొత్తం ఒకేలా కనిపిస్తుంది. ఈ కాన్‌కోర్స్‌లో కింద ఆరు ప్లాట్‌ఫాంలు ఉన్నాయి. పైనుంచి ప్రయాణికులు సులభంగా ప్లాట్‌ఫాంలకు చేరుకోవడానికి ఎస్కలేటర్లు, లిఫ్టులు, మెట్లు ఏర్పాటు చేశారు. వృద్ధులు, పిల్లలు, ఎక్కువ లగేజీ ఉన్నవారు కూడా ఇబ్బంది పడకుండా ప్లాట్‌ఫాంలకు చేరుకోవచ్చు. రైలు వచ్చే వరకు ప్రయాణికులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఇక్కడ కల్పించారు. ఇక్కడ విశ్రాంతి తీసుకోవడానికి సీట్లు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు వంటివి అందుబాటులో ఉన్నాయి. ఈ కొత్త ఏర్పాటుతో రైల్వేస్టేషన్‌లో ప్రయాణం మరింత సులభతరం అవుతుంది

## ఐక్యరాజ్యసమితి సమావేశా ల్లో భారత ప్రతినిధిగా పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ

**పెద్దపల్లి అక్టోబర్9( వెలుతురు):**



ఐక్యరాజ్యసమితి సమావేశా ల్లో భారతదేశం తరపున పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ప్రాతినిధ్యం వహించారు. న్యూయార్క్‌లో జరుగుతున్న 80వ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం లో భారత ప్రతినిధి బృందంతో కలిసి పాల్గొన్నారు. ఇందులో సీనియర్ పార్లమెంటరీ నేతల నేతృత్వంలో భారత శాశ్వత మిషన్ వద్ద వివిధ అంతర్జాతీ య సమావేశాలు, ద్వైపాక్షిక చర్చలు, థీమ్ ఆధారిత చర్చల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ వేదికపై భారత ప్రజాస్వామ్య విలువలు, సంభాషణ, సమానత్వం, సహకార భావనలను ప్రతిబింభించేలా తెలియజెప్పారు. ఈ సందర్శనలో ప్రధానమైన అంశాలపై చర్చలు జరిగినట్లు పేర్కొన్నారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, పేదరిక నిర్మూలన, వాతావరణ మార్పు, శుద్ధ శక్తి వనరుల సమాన ప్రాప్తి, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి, ప్రపంచ శాంతి, భద్రత రక్షణ సహకారంపై చర్చినట్లు తెలిపారు. భారతదేశాన్ని ఐక్యరాజ్యసమితిలో ప్రాతినిధ్యం వహించడం తనకు గర్వకారణమన్నారు. మన దేశ శాంతి, సమానత్వం, విద్య, స్థిరమైన అభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు సాగుతుందన్నారు. ఒకే ప్రపంచమంతా వసూదైక కుటుంబంలా ఉండాలనే దృక్పథంతో భారతదేశం ప్రపంచ ఐక్యతకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. దశాబ్ద కాలం తర్వాత భారత పార్లమెంట్ నుండి మల్టీ-పార్టీ ప్రతినిధి బృందం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల్లో పాల్గొనడం చారిత్రాత్మక పరిణామంగా భావించబడుతోందని అన్నారు. ఇది భారత ప్రజాస్వామ్య బలాన్ని, తెలంగాణ ప్రజల గర్వాన్ని, పెద్దపల్లి ప్రతినిధి పాత్రను అంతర్జాతీయ వేదికపై చాటిచెప్పిన ఘనత తనకు దక్కడం గర్వంగా భావిస్తున్న ట్లు ఎంపీ వంశీకృష్ణ మీడియా కు ఇచ్చిన ప్రకటనలో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

**వైద్యారోగ్యశాఖ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు**

**వ్యవసాయశాఖ డైరెక్టర్‌గామనజీర్ జిలానీ సమూన్**

**ఏపీపీఎస్‌సీ సెక్రటరీగా పి.రవి శుభాష్**

**అమరావతి,అక్టోబర్9( వెలుతురు):**




రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 31 మంది అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా గురువారం ఆదేశాలు జారీ చేశారు. వీరిలో వివిధ సంస్థల డైరెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు బదిలీ అయిన వారిలో ఉన్నారు. వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు ,వ్యవసాయశాఖ డైరెక్టర్: మనజీర్ జిలానీ సమూన్, ఏపీపీఎస్‌సీ సెక్రటరీ: పి.రవి శుభాష్, ఏపీఎస్‌పీడీసీఎస్ చైర్మన్ అండ్ ఎండీ: శివశంకర్ లోతేటి, ఏపీ పౌరసరఫరాల కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ:ఎస్.ఢిల్లీరావు, ఇంటర్ విద్య డైరెక్టర్: పి.రంజిత్ బాషా, ఏపీ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ: పి.అరుణ్‌బాబు, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ సెక్రటరీ: జేవీ మురళి, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ జాయింట్ సెక్రటరీగా టీఎస్ చేతన్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్,ఎండీ:బి.నవ్య ఏపి ఎయిర్ పోర్టు డెవలెప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎండి: సివి ప్రవీణ్ ఆదిత్య,ఇన్వర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, ఎక్స్ అఫీషియో డిప్యూటీ సెక్రటరీ జనరల్ అడ్మినిస్ట్రేషన్: కె ఎస్ విశ్వనాథ్,సివిల్ సప్లైస్ అండ్ ఎక్స్ అఫిషియో డిప్యూటీ సెక్రటరీ (వినియోగదారుల వ్యవహారాలు) : ఆర్ గోవిందరావు, ఏపి స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ సెక్రటరీ: ఎస్ చిన్న రాముడు, ఏపి ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్: జి సూర్యసాయి ప్రవీణ్ చంద్, బాపట్ల జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్: భావనా, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ: సి విష్ణు చేతన్,వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ: ఎస్ఎస్ సోబికా,ఏపీ మేరిటైమ్ బోర్డు, సీఈవో, ఏపీ మ్యారిటైం బోర్డు ఇన్‌ఫ్రాస్టెక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్తి అదనపు బాధ్యతలు: అభిషేక్ కుమార్,ర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్: నూరూల్ కోమర్,రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ : రాహూల్ మీనా,కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్టేట్: అపూర్వ భరత్ శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్టిట్ర్ మెజిస్ట్రేట్ : మంత్రి మౌర్య భరద్వాజ్, హౌసింగ్ డిపార్టుమెంట్ డిప్యూటీ సెక్రటరీ : సహదిత్ వెంటక్ త్రివినాగ్,ఏపీ డైయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, ఏపీ అమూల్ ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్: మురళీధర్ కొమ్మిశెట్టి (ఐఆర్ఎస్ అధికారి),ఏపీ లెథర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వీసీ ఎండీ: ప్రసన్న వెంకటేష్.,యువజన సర్వీసులు,ఎండి ఏపి సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంఎ÷-లాయిమెంట్ ప్రమోషన్ కమిషనర్ భరణి (ఐఎఫ్ఎస్ అధికారి), అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మేజిస్ట్రేట్: తిరుమణి శ్రీపూజిత నియమితులయ్యారు.

## బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోలపై ఆంక్షలు

***కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ***

**న్యూఢిల్లీ,అక్టోబర్9( వెలుతురు):**

బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోల వినియోగంపైన ఎలక్షన్ కమిషన్ తాజాగా ఆంక్షలు విధించింది. అభ్యర్థులు తమ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ఏఐ వీడియోలతో ఎలాంటి ప్రచారం చేయకూడదని స్పష్టం చేసింది. స్వేచ్ఛాయుత వాతావరణంలో, న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగేలా ఈ చర్య తీసుకున్నట్టు చెప్పింది. కృత్రిమ మేధ దుర్వినియోగం కాకూడదని పేర్కొంది. ఏఐతో తప్పుదారి పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేయడం వంటి చర్యలకూ దూరంగా ఉండాలని పేర్కొంది. ఇతర సందర్భాల్లో ఏఐ వాడిన సమయంలో ఈ విషయాన్ని ఆయా డిజిటల్ కంటెంట్‌పై కనబడేనలా చూపించాలని కూడా ఎన్నికల సంఘం పేర్కొంది. సోషల్ మీడియాపై దృష్టి పెట్టేందుకు ఇప్పటికే ఈసీ పలు చర్యలు తీసుకుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈసీ తాజా ప్రకటనతో ఏఐ వీడియోలు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లో(ఎమ్‌సీసీ) పరిధిలోకి వచ్చాయి. దీంతో, ఏఐకి సంబంధించిన నిబంధనలకు అన్ని పార్టీలు కచ్చితంగా కట్టుబడి ఉండాలి. ఎమ్‌సీసీ ప్రకారం, ఇతర పార్టీల ప్రోగ్రామ్‌లు, విధానాలపైనే రాజకీయ కామెంట్స్‌ను పరిమితం కావాలి. వ్యక్తిగత జీవితాలు, ప్రజాజీవితంతో నిమిత్తం లేని అంశాలను ప్రచారంలో వినియోగించకూడదు. వాస్తవాలను వక్రీకరించడం, తప్పుడు ఆరోపణలు గుప్పించడం కూడా చేయకూడదు. నవంబర్ 6 - 11 తేదీ మధ్య బిహార్ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించనున్నారు. నవంబర్ 14న తుది ఫలితాలను విడుదల చేస్తారు. ఈసారి ఎన్నికల నిర్వహణలో సుమారు 8.5 లక్షల మంది ప్రభుత్వ సిబ్బంది పాల్గొననున్నారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com